శ్రీ

చింతామణి.

ఇది మాసమునకొకసారి ప్రకటింపఁబడును.

రాజమహేంద్రవరము:
సంపుటము ౨.] నందనసంవత్సర కార్తిక, మార్గశిర మాసములు. [సంచిక ౫-౬.

ఆశీరస్తు.

GOD BLESS.

THE

EMPRESS OF INDIA.

JUBILEE.

ఉ॥ శ్రీమదనంతసద్గుణ విశేష సశేష మహాత్ముడాపరం।
ధాముడు నాదిదేవుడు సదామహదాయువు నాధిపత్యమున్।
ధీమతి చక్రవర్తినికి దివ్యము భవ్యము రాజ్యమున్ మరిన్।
క్షేమము నీమమున్ ఘనము సిద్ధియు బుద్ధియు వృద్ధిజేయుతన్॥

క. శ్రీహర్ మేజస్టీక్వీన్।
మాహాత్మ్యము బొగడదరమె మానవులకిలన్।
సాహస్రముఖుడు గావలె।
నాహోయమసహనమార్గ మామెకెచెల్లున్॥

సీ. ఘనవంశమునబుట్టి జనములబాలించుచును జెనురాణియై తనరునెవరు।
లండన్కునండయై యిండియానేలుచు దండిప్రాదండయై యుండునెవరు।
రాజపూజితమహా రాజసేవిజరాజ జీవితంబగుచు రాజిల్లునెవరు।
యెల్లరయుల్లముల్ చల్లనజెల్లించు నుల్లాసుచే నుల్లసిల్లునెవరు।
నట్టిశ్రీక్వీనువిక్టోరియాకు నైదు।
పదులువత్సరములు రాజ్య భారమహిమ।
గనుటగల్గెను మనలకు ఘనతమీర।

సర్వజయ దిగ్విజయయంచుసన్నుతింప॥

కం. ఎక్కడి లండన్ పట్టణ ।
మెక్కడి మనఇండియామహిమ నేమందున్ ।
జక్కగ నక్కడనుండియు।
నిక్కడ నిక్కానెడునట్లు నేలుచునుండెన్॥

కం. పంచాశద్వత్సరములు ।
నంచితముగ రాజ్యభార మారవహించెన్ ।
మించెన్ యశమెల్లెడలన్ ।
బెంచెన్ దనప్రజలబోల బేర్మినిమనలన్॥

కం. ఇంకను బహుకాలమిలన్ । బొంకములో నెల్లబుడమి బూర్తిగనేలున్।
శంకలు లేవేవంకను । సంకటములుదీర దేశసౌఖ్యముమీరన్॥

తే.గీ. బహుకుటుంబిని ఘనమైన భాగ్యశాలి । మేటియిల్లాలు బిల్లలతోటితల్లి।
కడుపుచల్లగబండిన గన్యరాలు । యిల్లునిండిన సిరులచేనుల్లసిల్లు॥౬॥

ఆ.వె. పిల్లపిల్లతరము నెల్లకాలంబిట్లు। విక్టొరాణివంశ మేభుమీర ।
రాజ్యమేలవలయు రమణనాచంద్రార్క।తారయుతమునగుచు ధరణియందు॥

మ. అహహాచిత్రము చిత్రమా సకలవిద్యాప్రాప్తియున్ దృప్తియున్।
బహుసౌఖ్యాప్తియు నాప్తసంపదయు సద్భావంబు సంసారమున్।
విహితానేక శుభంబులున్ గలిగె క్వీన్ విక్టోరియా యేలికన్।
సెహబాస్వేయవిధంబులన్ బొగడజేసెన్ లోకముల్ మెచ్చగన్॥౮॥

ఆ.వె. ఇట్టిజయముదెల్ప నిండియాయంతట । జ్యూబిలీయనెడు మహోత్సవంబు।
సలుపవలయునంచు సర్వాధికారులు। సకలదిక్కులకును జాటబనుప॥౯॥

తే గీ. పట్టణశ్రేష్ఠమగు జెన్నపట్టణంపు ।
రాజధానికి ముఖ్యమైతాజితమగు।
నట్టి గోదావరీమండలాఖ్యయందు ।
నెందుబేరొందు రాజమహేంద్రపురము॥

కం. ఇందుమహాజనులందరు ।
బొందుగ గుమిగూడికూడి పొడిమిగను ।
నానందముగ నన్నివేడుక ।
లందముచెంపొంద శుభములందగజేయన్॥౧౧॥

రగడ. పురమెల్లను సంపూర్ణోత్సాహము । స్థిరమతియైచేసిరి గనమోహము ।

సరిగట్టిరిపచ్చనితోరణములు । సిరిపట్టుగ జేసిరి కారణములు।
రంభాస్తంభారంభాలంకృత । జృంభణరాజిత చూతశ్రీకృత।
నారికేళపున్నాగపత్రములు । సారపుష్ప సంస్కారచిత్రములు।
నెచ్చటజూచిన నెచ్చగుముగ్గులు । నచ్చగజూచిన నగుతగులగ్గులు।
రతనాల్ రీతిని రాజీదీపములు । నతిజేసినగానరుగశాపములు।
బహువిధంబులగు బాణసంచులును । మహిమగాంచు నామబ్బుమించులను ।
సకలసంపదల సంగతిగాంచెను। సుకుమారులు గన సొబగునహించెను॥౧౨॥

పూర్ణషడ్జమ రాగము.—ఇంగ్లీషుస్టైల్.

ధరన్ జయము రాణికిన్, మరిన్ శుభము బోణికిన్.

పరమపురుషు కరుణజేసి॥ ధరన్ జయము రాణికిన్
పుత్రపౌత్రగోత్రజైత్ర పాత్రగాత్రసుఖములున్
మనమలరగ గలుగుమిగుల జనములిలను గొలువదనను॥ ధరన్ జయము॥
జ్ఞానదానమానగాన సేనయానశుభములున్
ఘనఘనజన మనుపమగుచు ననయము దనకనువునానర॥ ధరన్ జయము॥

గత్తు॥ శ్రీమించినదట శీలముగలదట।
రాచకూతురట రాణినామమట।
చక్రవర్తినట జయమొందినదట।
దయగల్గినదట దానముగలదట।
దీనపోషిణట తేజముగలదట।
మాటదప్పదట బోటులమేటట।
జగమునేలునట జనులబ్రోచునట।
చిరంజీవినట చిరకీర్తినియట।
విక్టోర్యాయట విజయముగలదట।
జయాజయాజయ జయాజయాజయ॥౧౩॥

తే.గీ. నేల నాలుగుచెఱగులు నేలుగాత । జనుల బాలనసేయుచు మనుచుగాత।
ఇండియాదేశమును దయనెంచుగాత । దైవమెప్పుడు రక్షించదలచుగాత॥

కం. మును జక్రవర్తినీ బిరు ।
దును గనుసమయమున ఘనతదొరకొని మరిశే।
సీన యంప్రసాఫ్ యిండ్యా ।
యనుదానిన్ రాణిగురిచియధికము జెపితిన్॥

వ. ఇట్టి యరువదెన్మిదేడులీడుగల యఖిలదొరసానియగు రాణిగారి యుబ్బు రంపునేలుబడికిఁ బాలుపడిన లిబ్బులవెలిక్కయగు మనహిందూదేశంబున కక్కజంబుగ చక్రవర్తినీయను, పేరును పెంపును బొందియుండు నేలికసాని కాసర్వేశ్వరుం డాయురారోగ్య భోగభాగ్య పుత్రపౌత్రాభివృద్ధియు నిష్ట సిద్ధియు నొసంగి రక్షించుగాత॥

సౌరాష్ట్రరాగము.

శ్రీక్వీన్‌విక్టోరియాకు శుభమంగళం.
శ్రీ చక్రవర్తినికి జయమంగళం॥.. శ్రీక్వీ॥
సకలసుజనులెల్ల-సన్నుతిసేయగ । శ్రీక్వీన్‌విక్టోరియాకు॥
రాజ్యమంతటఁ దన-పూజ్యత జెల్లుమండ। శ్రీక్వీ॥
రాణీగుణమణి క-ళ్యాణి సత్పుత్రజనని। శ్రీక్వీ॥
అధికమైన సింహాస-నాధిపత్యముగల। శ్రీక్వీ॥
బంధుజనసమూహ బహుకుటుంబిని । శ్రీక్వీ॥
కారణకార్య స-త్కరుణాతరంగిణికి । శ్రీక్వీ॥

సీ. ప్రిన్సపువేల్సు సేఫిండియాగూడ్విజిట్టనెడు సద్గ్రంథము మునురచించి।
నట్టిశుభంబున నధికమౌ నెంప్రెసఫ్ యిండియాయనుబిరు దింపుమీర ।
మఱువత్సరమున నిమ్మహీ దిగ్విజయ మెన్నగల్గెను శ్రీరాణిగారికప్పుడు।
నతిచిత్రమగు నెంప్రెసఫ్ యిండియాయను గ్రంథమొనర్చితి గౌరవమున।
మోస్టునోబిల్ డ్యూక్కుముందటి గవర్నరుగా రిచ్చటికివచ్చు కాలముననుఁ।
లెక్చెరుచెలుగున లిఖియించితిని మెస్టరౌ కెల్సాల్ దొర రసికుననుమ।
తినిగొని మనమున ఘనమగు సంతోషముప్పతిల్లగ నష్ట్రమెప్పువడసి ।
యున్నవాడను గాన నొనరించితినిదీని నాగ్రంథముల జెవులంద మొంద॥ ౧౯॥
వినియుట్రూత్రూన్ సులేషన్సు నొనరజేయ దగినవారలకార్డరు మిగులనొసగి
పిదపజూచిన ఘనమైన ముదమునొదవు। నాంగిలేయులకెల్లను నతిశయముగ।
నాదిమ ధనుర్ధరునిభక్తి మోదశౌర్యు। డాదినారాయణాభిధానాంచితుడను॥

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.

శ్రీ క్వీన్ విక్టోరియా చక్రవర్తినింగారి కనేకవందనాది
వినయవిధేయుండనగు
☞ చిలంబి - ఆదినారాయణప్ప.

శ్రీ రస్తు.

రే వృ షా గ యో డ వ ర్ణ న ము.

—:0:—

చ॥ తటమును జేరఁగిమ్మనక దానికెడంబయి పెద్దయార్చుకొం
చిటునటు ధూమనావ తెరలెత్తెడు గౌతమినాథ టొప్పెడుం
బటుకుచమానవబ్బిననుమానుచు నబ్బమిఁ బోరుపెట్టుచున్
జటులతఁ దల్లిమీఁగడుపునందగు రక్కసిపిల్లలాగునన్॥

గోదావరీధూమనౌకావిహారము.

చంపకమాలిక.

సలలిత తారణాబ్దమున శ్రావణమాసపు శుద్ధసప్తమిన్
నెలవని యాదివారమునఁ జేవలిసోమయ మంగు వేంకటా
చల నిడమర్తి దుర్గములు, సఖ్యముపేర్మిని జోగిలింగ మీ
నలుగురు, సుబ్బరాయ! పొగనావను బొబ్బరిలంకకందఱుం
గలసి సికాకుపోవుదము గౌతమిపై నిపుడీపురమ్మటం
చెలమిని నన్నుఁబిల్వ, “నిటు లేగదయేఁ అటు లేమివచ్చి తి
ప్పలువడునాఁడుచూడకవిపాచుక గట్టునఁ బడ్డగాంతురా
బళి” యని ప్రావృషేణ్య ఘనవర్ధితజీవన నాసదింగనం
దలఁపునఁ గోరుచుం బదపదంశని నేనును వారితోడఁ బా
కలకడఁ గేవుఁజేటులను గైకొని ముచ్చటలాడుచుండ, గూ
బలదరఁ గీచుకీచుమని పైనపుటీల వినంబడంగ చి
ట్టులికి కలంబు నెక్కుడుఁ దమగ్ర మహోద్భుతయంత్రశక్తి నా
కలవిదొ తెల్ప? నేరి కిసుమంతయు జంకనివారునందు బో
జ్జలుగదలన్వడంకి రవశత్వమునొందెను నావులెడ్లు; హే
షలు సలిపెన్ హయంబులును; జానపదుల్ పటమందు బొమ్మల
ట్లులరిరి; తాఁచుఁబామును రయంబు మెయిం దెగవేఁయు నేలపా
యలు వడి యేన్; బిటిందికడ నంటఁగఁగట్టిన చిన్ని నావ సే
రలలను దల్లితోఁబయనమౌ పసిపిల్ల యుఁబోలె వెన్కఁ దో
త్రిలుచును రాఁదొడంగెను; గడిందివిచిత్రమిదేమొ రూఢిగాఁ
దొలుతఁ దటంబునన్నిలువఁ, దోఁచెఁ జరాచరభేదబుద్ధి వ
స్తులయెడ, నప్పుడన్న నదిసుంతయు సత్యముగాక యేదియో

ప్రలయము పుట్టినట్టులు ధరాజము లిండ్లు మేడలున్నను
మ్యలవలెఁ బర్వలెత్తె; నప్పుడుద్ధత తీవ్రతరంగఘోష వి
నఁబడనీయదయ్యె దరినోళులు సూపుచు నార్చునర్థి పా
ళులయతిదీనవాక్యములు లోపలనుండక నిర్భయంబుగా
వలుఁగడుఁడాపుసైఁ దిరుగు నాగరికాళికి విస్ఫులింగముల్
వలదని బుద్ధిఁ జెప్పి గదులం దొరఁ జెట్టెను, నిట్టి యంత్రపుం
బలమున లోపలం గుభగుభధ్వనులుం బయి నాళరంధ్రని
ర్గళదురుధూమపుం ఘుగఘుగధ్వనులున్, వెనుకన్ ఖురంబునం
బలు జలచక్రవిభ్రమ ఘుమంఘుమవార్ధ్వనులుం జనింపఁగా
వెలువడి ధూమనావ శరవేగమునం జనుచుండు నప్పుడ
ద్దవలిదరినుండి వచ్చుపడవల్ పెనుగాలికి నొత్తిరట్టి చాఁ
పలఁ గరమేటవాలగుచు వంగి సలాములు సేయు భృత్యులుం
బలె నెదురయ్యె; నంతనొక వైపునఁ బైపయి మింటు పింతవ
న్నెల గఱులల్లలార్చుచును నీళులబాడలు దేటిచూచుచున్
మెలఁకువ నిల్చి నిల్చి, నదిమీఁదఁ దటాలున వ్రాలితోనలే
చులకుముకుల్ దనర్చెను వసుంధరబంతులు దూలులాగు; వే
ర్వలననుగుంపులై నఱడవచ్చెదు మ్రాఁకులకాసఁ జెంది బో
రలనుబరుండి తెప్పల, శిరంబులొకించుక యెత్తి కాలుసే
తుల సలిలంబు వెన్కకును ద్రోయుచు నెవ్వడిఁబోవు నీఁతకా
అలఘుజవంబులో నెరకునైచను పెద్ద మొసళ్ళలాగునం
బాలిచిరి; లాఁతిచోటఁ బెనుఁబోవుగఁ గొట్టుకవచ్చు తెట్టెపైఁ
బాలుపుగ నిల్చి, యందుఁ బురుగుల్దిను కాకులబారు, కట్టు వ్రాఁ
కులపయిఁ దెప్పవాంఛ మనసెకుండలతీరుననుండె, నొండుచోఁ
గలకను జెందియున్న యుదకంబున దట్టపు నుర్వు మట్టియూ
డలవలెఁ గాఁగుపాలను దడంబుగఁ గట్టినమీఁగడన్న దిక్
తలఁపఁగఁ జేయుచుండె; నొకదారిని మెచ్చులుగుల్కు పచ్చికల్
దళముగ మొల్చియున్న చిఱుల-కలచుట్టును నీళ్ళయోర యో
గులవలెఁ గూరుచున్న పెలికొంగలు, పచ్చలరాగిడీలకుం
బోలఁ తులు సుట్టుమల్లెపరి మొగ్గసరంబులఁ గేరుచుండె. ని
ట్టులు నదిసొంపు, చూపునకు నెట్టుల్ గదలన్ మదలంగనీ క పై

న్సులఁనుబడ్డవస్తువులనుఁబలె దిర్గిరఁద్రిప్పుచుండఁగా
బలిమిఁబెనుంగులాడి పురివంకకు దానినినేమరల్చుచున్,
గోలనఁ బరిభ్రమించియళి కొండొక ప్రస్ఫుట పుండరీకమం
దెలమినివ్రాలునట్టు లలదృష్టియు మారుతధూతగౌతమీ
సలిలతరంగఘట్టిత లసత్సితదండవిభాయిసౌధమం
దలరుచునిల్చి దానిసొబగామెత గాఁగని యాలనల్లతా
పలకలకట్టడంపు నదిపారమునందెగువన్ ఘనాఘనో
జ్జ్వల బహుపాచ్చతుష్కములవ్రాలి పురాణప్రజడ్జికోర్టునె
మ్మెలకును సంతసించు చటుమీఁదట నార్ట్సుపూరికప్పటా
ప్పాల నిడుఁజాల్పుటుప్పరిగ మూర్ధమునన్ క్షణమాత్రముండి, మున్
జెలువను నాంజనేయుఁడు సువేలమునుండి త్రికూటపర్వత
స్థలమునదూఁకినట్టులు పదంపడి యచ్చటనుండి దృష్టి దా
వలకడకట్టె క్రమ్మఱి, చివాల్నఁ దపాలకచేరిమేడయా
దలకొకయంజవేసి యటదాపుననున్న యనల్పశిల్పసం
కలిత విభాసురోన్నత మృకండుసుతేశ్వర గోపురంబులం
గలుగునసేకచిత్రములఁగాంచుచుఁ, గ్రేవనువాలఖిల్య యో
గులవలె చిన్నమద్దపులుఁగుల్ తఱిక్రిందుగ వ్రేలుచింతచె
ట్టులపయివ్రాలి, వెండియు నిటుల్ నదియోరనె పెద్దసత్రము
వ్వాల నెలతాళ్ళదిబ్బ లటుపైనలధాన్యపుఁబాకలాదిగాఁ
గలిగినవన్నియుం గుఱుతుగాఁ గ్రహియించుచుఁ బోయిపోయి కో
మలతరగారుడోపలసమాజమయావృతియట్లు చుట్టు నా
ర్మొలచిన సీమచింతకులు మొక్కలవెల్గునవెల్గుదాన,నే
బలమున రాజ్మహేంద్రవరపట్టణమిప్పుడు నాఁడునాఁటికిం
గళలను శుక్లపక్షశశికైవడి వర్ధిలుచున్న దింకవ
ర్ధిలఁగలదట్టి కాలెజి నతిప్రమదంబునఁ గాలుమోపుడుం,
గలకలనవ్వుదానిముఖకాంతికిఁ బున్నమచందమామ వె
న్నెలకును గల్వపూలవలెనే కనుదోయివికాసమొంద నె
చ్చెలులనుదట్టిఁచూచితిరె స్నేహితులార! నభంబునందు ని
శ్చలముగఁ బక్షియుగ్మమును జాఁచుక గౌతమియొద్దవ్రాలఁగా
నిలిచినరాజహంసివలెనే పొడకట్టెడు శాస్త్రపాఠశా

లలితరూప మీపురికలంకరణంబది గాదె" యన్న, వా
రలు "సరిగాని నీవది మరాళియటంటివిగాన మాకు న
య్యలఘుతరోపమానము తనంతనగల్గెను మేము దాని పి
ల్లల మెగదా" యటన్న "సఖులార! ద్విజుల్ సుఁడిమీరు దానిపి
ల్లలె యనిపించుకొంటకుఁ దలంచినఁగందు కవీంద్రు" లంచుఁ గా
శలి నిటునర్మగర్భసరసప్రియవాక్యల ముచ్చటించుచున్
"వెలయఁగ భోజరాజముఖవీక్షఁ గవిత్వమువుట్టినట్టు లే
గలిగినవిట్టిమాటలిటుఁ గాలెజఁ జూడఁగఁబట్టి యేసుఁడీ
పలుకువెలందినట్టువకుఁ బట్టగునీరమణీయమందిరం
బలగల యంతకాలమును నిక్లెయొసంగుత" యంచు దీవనల్
వలుకు చతిక్రమించి, యటపై నొకగుట్టను జూపుమేరలో
విలసిలఁ దూర్పువైపున హవేలియొకండదిచూచి పూర్వమా
స్థలమునఁ బాళెముల్ దిగుటఁ దద్గృహముం బడవాలు వాసమున్
సలుపఁగఁ గట్టిరంచు ముసల్మాన్ కొందఱు సెప్పవించు, న
వ్వల ధవళాద్రినెత్తమున స్వామి జనార్దనునాలయంబు న
ర్మిలిఁగని రాజశేఖరచరిత్రమునం గవిలింగ మచ్చపుం
బలుకులఁ జేటతెల్లముగ వ్రాసినయంశములందలంచుచున్,
జలపరిమాణసూచి పదసంఖ్యలతో నదినుండిలాకులో
పలికిని బోవుదారి కిరుఁబ్రక్కలఁ బాతినరెండుకంబముల్
తలదనుకన్ మునుంగవ ఱదన్, బయిఁదోఁచెడువానిగుప్పటం
బులనడఁ జక్కినుండి యలబొబ్బరిలంకకుఁ బోయి కన్పడు
బ్బులఁ బడిగాపులున్న జనముం గొని, యంతట బ్రొద్దుగ్రుంకఁ గా
వెలికిని రిత్తగాఁ బగటివేళఁ గనంబడి రాత్రివేళఁ జు
క్కలగమితోడఁ గ్రిక్కిఱిసి కానఁగవచ్చు నభమ్ము వోలె న
గ్గలముగ స్థూలనాళపు ముఖంబున వెల్వడి యెల్లవారి చూ
డ్కలకును ధూమలాకృతిని గోచరమౌ ఘనబాష్పమప్పుడ
త్యలఘు రుచిస్ఫులింగమయమై ప్రతిబింబముచేత గౌతమీ
జలములఁ జిచ్చుఁ బేర్వఱచుచందము నేర్పఱుపంగ ధూమనౌ
తిలకమువెండిమన్కికరుదెంచెను సంచు నుతించుచున్ గుతూ
హలమున గంట గంటయరకందఱునుం బరమేశు సత్కృపా
కలనము చేత రాత్రికి సుఖంబుగఁ జేరితిమిండ్లుక్రమ్మఱన్ ॥

సమాప్తము.

4 వడ్డాది - సుబ్బారాయుడు.

ప్రభావతీప్రద్యుమ్నము, తృతీయాశ్వాసము. (౧౬౪-పుట శేషము.)

క॥ అని భావనాబలంబున। మనమున ఘటితమగు మగువ మధురాకృతి య।
క్కునఁ జేర్పఁగఁ దగిలి తత్తర। మునఁ గానక వెగడుపడుచుఁ బొదలు విరాళిన్॥

వ॥ ప్రొద్దుగడపుట తద్దయు భరంబగుడు నుద్యానంబునకుం జనియె నప్పుడు॥ ౧౯॥

సీ॥ నిబిడంపుజిగితోడ నిండుపూగుత్తులు బిగువుపాలిండ్ల యొప్పిదము నెరప।
నునుఁగెంపు గ్రక్కు నూతనపల్లవంబులు కరతలంబుల సోయగంబుఁ దెలుప।
నెలమిఁ బర్వెడునట్టి యెలదీఁగియలసొంపు సుకుమార బాహువిస్ఫురణఁ జరపఁ।
గడుఁ బేరెములువాఱు గండుఁదుమ్మెదచాలు కడకంటిచూపుల బెడఁగు నడప।
విరులతెలిడాలు చిఱునవ్వు సిరులఁ జిలుక। మధురసపునిగ్గు లావణ్యమహిమ గులుక।
నతని చూడ్కికిఁ జూడ్కి నుద్యానభాగ। మంతయుఁ బ్రభావతీమయంబగుచుఁ దోఁచె॥

గీ॥ యువతిపై విరాళి యొక్కింత మఱతునో। యనుచు నాస నేగి యచట నతఁడు।
మఱచెఁ దదితరంబు నెఱయఁగ నిది సుమీ। యొకటికోర వేఱొకటి యగుట॥

వ॥ అతండివ్విధంబునం బ్రభావతీవిభ్రమభ్రమవశంబున లతలతఁ దప్పకుండఁ గదియం జనుచు॥ ౨౦॥

సీ॥ తరుణికెంగేలంచుఁ దమిఁ బట్టి కటకటా చిగురాకె యిది యంచుఁ జిన్నవోయి।
వెలఁదిపాలిండ్లంచు వెసనంటి చెల్లఁబో పూగుత్తు లేయంచుఁ బొలుపుదఱిఁగి।
చెలువపయ్యెదయంచుఁ జేసాఁచి యయ్యో పరాగోదయమె యంచు రహిదొఱంగి।
రమణిపెనలియంచు రతికాంతునాడి సీహో తేటిమొత్తమె యంచుఁ దెల్లఁబాఱి।
యకట యనిమిత్తకృపఁ దానయరుగుదెంచి।
హితవు నెరపెడి హంసితో హృదయమిచ్చి।
పలుకని కృతఘ్నునకు నాకుఁ బ్రాప్తమగునె।
యట్టి యువతి పొందనుచుఁ దా నాత్మఁ గుందు॥ ౨౧॥

వ॥ అంతనంతర్గతంబున॥ ౨౨॥

గీ॥ ఉవిద నాకుఁ బ్రాపించు టెటుండెనమ్మ। హంసియుఁ గనొక మఱి చూడ నబ్బునేని।
నాదుకన్నులు కన్నులెన్నంగ నేని। యగ్రగణ్యుండ ధన్యాత్ములందు నెల్ల॥ ౨౩॥

గీ॥ వచ్చునొకో సురారివార్త చెప్పఁగఁ దాను। వచ్చి కడలఁ బోక యిచ్చటికిని।
దెచ్చునొకో ప్రభావతీక్షేమవృత్తాంత। మాత్రమయిన నంచ మగువ నాకు॥ ౨౪॥

చ॥ వినుకలిచేతనే విరహవేదన నామదినింత వర్ధిలెన్।
గనుకలినిట్లు చిత్రఫలకంబునఁ గాంచిన యింతి నెమ్మనం।
బునఁ గడు నింత కెంత పరిపూర్తి వహించునో యెంత నొచ్చునో।
ఘనమని వింటిఁ జిత్తజవుఁ గన్గొను ప్రేమయు నేమి సేయునన్॥ ౨౫॥

గీ॥ అందుమీఁద హంసియరిగి నాతోడఁ దా। మాటలాడుటయును మద్విధంబుఁ।
దెలుప నాసలేమి దలపోసియెట్లొనో। చెలువ యకట యేమిసేయువాఁడ॥ ౨౬॥

మత్తకోకిల॥ అంచ తొయ్యలి దేవతాపతి యానచో ప్రాపనరించి యే।
తెంచుచున్నఁడు దాని చేత మదీయహృద్గతిఁ జెప్పియేఁ।
బంచుచున్నఁడు గావున న్వేసఁబత్రికన్ లిఖియించి యా।
యంచకిప్పుడు పంచెద న్సతికంత దెల్పెడునట్లుగాన్॥ ౨౭॥

వ॥ అని తలంచి యాక్షణంబ శుచిముఖి పేర లేఖవ్రాసి యిది గొంపోవువారెవ్వరని నివ్వటిల్లెడు చింత నంతరంగంబు గలంగ నుద్యానమధ్యంబునకుం గ్రమ్మర నరుగుదెంచి యత్తఱి నుత్తరంబు చనువానినెల్ల నుద్దేశించి తద్దయు దుర్దమంబైన విరహార్తికతన వార్తాహరణ యోగ్యాయోగ్య వివేకంబులేక యిట్లనియె॥ ౨౮॥

సీ॥ కృపసెలఁగింపరే కీరోత్తమములార వజ్రపురికిఁ బోవువారె మీరు।
సదనుగ్రహమునఁ దుమ్మెదలార చెప్పరే వజ్రపురికిఁ బోవువారెమీరు।
కరుణతో వినిపింపఁగదరె కోయిలలార వజ్రపురికిఁ బోవువారెమీరు।
తెలుపరేదయఁజూచి మలయవాయువులార వజ్రపురికిఁ బోవువారెమీరు।
చలువలొసఁగెడు మేఘరాజంబులార। యమలపక్షతనొప్పు రాయంచలార।
నిలిచి నామాటలకు మాఱుపలుకరయ్య। వజ్రపురికిని బోయెడువారెమీరు॥ ౨౯॥

క॥ అని పలుకుచున్న సమయం। బుననొక శుక మభ్రిమార్గమున నేగుచు నా।
తని దీనాలాపంబులు। విని కారుణ్యమున నిలిచి విస్ఫుటఫణితిన్॥ ౩౦॥

గీ॥ ఏను వజ్రపురికి నేగెడుదాన నా। వలనఁ గార్యమేమి కలదునీకుఁ।
దెలుపుమొకటిరెండుపలుకులముగియఁగా। నను చుఁబలుకుటయును యానవ్వుండు॥

సీ॥ ఓపక్షివరవిను మాపురి శుచిముఖి యనుపేరి యొకరాజహంసియుండు।
నదియున్నచోటు నీవరసి యీపత్రిక యందింపవలయు మత్ప్రార్థనమున।
ననవిని యాచిల్క యట్లచేసెద సహాయంబు పోయెద మాటలాడనకు।
లేదవకాశంబు లేశమాత్రంబును నాముపక్షంబుల నడుమ లేఖ॥
యొఱుల కెఱుకపడక యుండునట్లుగఁగట్టు। మతిరయంబుతోడ ననుచునతని।
దండకరిగినిలిచెఁ దడయకాతఁడు నట్లు। చేసె నదియుఁజనియె శీఘ్రగతిని॥ ౩౨॥

వ॥ అంతకుమున్న శుచిముఖియును నుచితప్రకారంబున నట్లు తనబలఁగంబునుం దానును దానవాంతఃపుర కామినీసమీప సంచారపరిచయంబు సంపాదించుకొనుచుం గ్రమంబునం బ్రభావతితోడి చెలిమిగలిగించుకొనుటకుం దఱి వేచియుండుఁ గావున నది గనిపెట్టుకొనియుండ నొక్కనాఁ డక్కలకంఠ తోంటి సరసీ పరిసరం

ఘనందమందకందర్ప తాపశమనార్థంబుగ రాగవల్లరియను నెచ్చెలియుం దానును
వచ్చి వనవిహారంబు సలిపె నప్పుడు॥ ౩౩॥

సీ॥ అతివ మందస్మిత ద్యుతిప్రసాదంబున విరులపొందిక యభివృద్ధిగాంచె।
సతికటాక్షశ్రీల సాహాయ్యకమునఁ దుమ్మెదపిండు చెలువమభ్యుదయమొందె।
జలజాక్షికరతల చ్ఛవియనుగ్రహమునఁ జివురుఁగెంజాయ పుష్టినివహించెఁ।
దరుణి నిశ్వాసగంధము ప్రోట మలయవాయువుల నెత్తావి వైభవము నొందె।
నవిలతాంగికిఁ దోడ్తోన యూఁతిఁజెనఁచెఁ। బాటిలదె రజోమాలిన్య పల్లవత్వ।
చాపలంబుల కాధార మైపరగదు। వారికిని మేలొనర్చిన వారికెగ్గు॥ ౩౪॥

సీ॥ విరహిరక్తముతోడి మరునిబల్లెములన నెల్లెడ నిలసిల్లు పల్లవములుఁ।
బాంథమేదస్స్నేహ భరితకామాస్త్రాళి నానొప్పు సరసప్రసూనములును।
భావజుమిడివింటఁ బాయునీలపుగుండ్ల భంగిఁ జరించు పుష్పంధయములుఁ।
చేతోజ బలసముద్ధూతధూళియనంగ రాజిల్లు సుమనఃపరాగములును।
నసమసాయక జయబిరుదావళిని। పాఠవరవందిజన ఘనార్భటియనంగఁ।
గడువిజృంభించు శుకపికకలకలములు। నెలఁతకును గుండెదిగులు జనింపఁజేసె॥

వ॥ ఇవ్విధంబున నయ్యింతి తంతన్యమాన కంతు సంతాపయగుచు రాగవల్లరిం జూచి
యిట్లనియె॥ ౩౬॥

మ॥ అకటా యిట్టిది ప్రొద్దుపుచ్చుట కుపాయంబే విరోధంబకా।
కకడుం జాలు వనాంతఖేలనము నింకం గన్నార మత్ప్రాణనా।
యకు రూపంబును జూచుచుండుటయె మేలామీఁద భావ్యర్థమం।
చిక యొక్కట్రై యెఱుంగుఁ దత్ఫలకమున్ బింబోష్ఠి తేవే వెసన్॥ ౩౭॥

వ॥ అని తెప్పించి యప్పలకయందు నాత్మసంకల్ప వాసనావిశేషవశంబున ననేకవిధ
శృంగార భావచేష్టావిశిష్టతం గనుపట్టునట్టి లిఖితరూప యదుకులప్రదీపు నెదుట
నుండియుం గ్రేడించియు నిర్నిమేషయయ్యు నిమీలితాక్షియయ్యుం గొంతతడ
వనేకభావంబు లావహిల్లం జూచిచూచి॥ ౩౮॥

చ॥ అనయముఁ దృప్తిగావలయు నంచు నజస్రము నెంతచూచినన్।
గనుఁగవ కంతకంతకును గాటముగా నొకవింతవింత యిం।
పునెరపుచున్ననుం దరలిపోవఁగ నీదిఁక నోర్వఁజాలనే।
ననుచు రసోద్ధతింగదియ నక్కునఁజేర్చె నిజేశురూపమున్॥ ౩౯॥

గీ॥ చేర్చి యొక్కింతతడవు నిశ్చేష్టయగుచుఁ।
జొక్కి కనుఁగవ యరమోడ్చి శోభనాంగి।

యంతఁ జిత్రరూపత నదియందుఁబోఁపఁ।
గ్రమ్మరఁగఁబుచ్చి తనుఁగొంచుఁ గాంతులవర॥ ౪౦॥

ఉ॥ ఇట్టిమనోహరాంగుఁ డొకఁ డెందయినం గలఁడేని గల్గియుం।
గట్టిగ నాకతండు బిగికౌఁగిటఁ జేర్పఁగ నబ్బునేని నే।
నిట్టటు గొంచినన్వెడక యిష్టవిహారములెల్లఁ గాంచఁజే।
పట్టి యొనర్చునేని రసభావము లెట్టివి యొక్కొ యత్తఱిన్॥ ౪౧॥

క॥ అని యువ్విళ్ళూరుచు మది। ననయముఁ దలపోయు నుస్సురనుఁ గాంతాళిం।
బునఁ బొరలు నిట్లు విరహం।బున కోర్వక యవ్వధూటి పోటిం బలికెన్॥ ౪౨॥

క॥ ఉమసేవ యొనసలిపెడు। సమయంబునఁ గర్తృ కర్మ సాధనవైగు।
ణ్యము లేమిగలిగెనో యి। ట్లమితవ్యథఁ జెచ్చిపెట్టె నాయమనాకున్॥ ౪౩॥

క॥ ఇటుగాక లోకముల నిం।తటి చెలువుఁడుగలఁడె గలిగినను సుబ్బదె యి।
చ్చటనచ్చటఁ గలఁడని య।క్కట నన్నిట్లేచుటంబ కరుణ తెఱంగే॥ ౪౪॥

సీ॥ అనిపల్కు పలుకులా యవసరంబునఁ దత్సమీపంబునం దనురూపగతిఁ।
శుచిముఖి సంచరించుచు విని యుత్తన్వి చిత్తంబు వడసిరేఁ జెలిమికలిమి।
హత్తించుకొనుటకు ననుగుణంబగు వేళ యిదియయటంచు నూహించిమదిని।
దగునుపాయంబు వితర్కించి యపుడు యదృచ్ఛనపోలె నాతెఱవయెదుట।
నడ్డముగ నల్లనల్లన యరుగుచు సఖి।మర్మదృష్టిని బలుమఱు మరలిమరలి।
చిత్రఫలకంబువంక వీక్షించెఁగొంత। సరిగడచుదాఁక నాకవింతసరణిమీఱ॥ ౪౫॥

క॥ అప్పుడమ్మరాళిచందం। బుపలక్షింపుచుఁ గపోలయుగ్మము దరహా।
సపుఁ గాంతిఁదనరఁగా నా।చపలేక్షణ తనదు ప్రాణసఖి కిట్లనియెన్॥ ౪౬॥

క॥ కఱకులపులుగిది తానే। మెఱుఁగునొకో తిరిగితిరిగి యీఫలకముపైఁ।
బరపెడుఁ జూడ్కులనానా। మెఱుఁగుంబోడికి మరాళి మృదుమధురోక్తిన్॥ ౪౭॥

వ॥ ఇట్లనియె నోపడఁతీ నీపలికినట్లు మాయట్టి తిర్యగ్జంతువు లేమియు నెఱుంగమి యథార్థంబ యైనను నేను నీచేతి చిత్రఫలకం బబ్రపడి చూచుటకుం గారణంబు వినుము మున్నొక్కచోట నొక్కపురుషుఁ జూచి తత్సమానరూపుని మఱి యెందునుం గానక యిప్పు డిందు నతని కై వడిఁదోచిన నిది తదీయరూపం బెఱింగి వ్రాసిన తెఱంగో యటుగాక యట్టివాఁడె వేఱొక్కఁ డెక్కడనైనం గలిగెనో యని యించుక విమర్శించి వీక్షించితనన విని ప్రభావతి యద్భుతప్రమోద సందేహంబులు డెందంబునం గ్రందుకొనుచుఁ గందళింప నప్పులుఁగుం దప్పక చూచి యిట్లనియె॥ ౪౮॥

శా॥ ఏమేమీ యిఁక నొక్కమాటు చెపుమా యూవున్నరూపిట్లయో।
యేమైనం గలదో విభేదమిటు రమ్మీక్షింపు మింకన్ వచ।
స్సామర్థ్యంబగయన్ మహాత్మ్యవని యస్మద్బుద్ధికిం దోఁచె దా।
హామాభావము గానలేవె మదిలో హంసీభయంబేటికిన్॥ ౪౯॥

వ॥ అనిన నది మదిరాక్షి నీక్షించి యిట్లనియె॥ ౫౦

క॥ నీవనినయట్ల యేను భ।యావహములనుగాని వారినాకృతిన కనం।
గావలఁతినైనఁ బిలువక। యేకెత్తినె చేర నిరువు రేకతమాడన్॥ ౫౧॥

వ॥ అనిన చెఱఁగంది యాయిందుముఖి సఖియునుం దానును నాండోరుల మొగంబులు చూచి నగుచుఁ జెవులకుం జవులు మివుల నలవరించు గులుకుజెలుంగుగల కలికి పలుకులకె వలచి మొలచు కుతుకంబున నతివశంవద హృదయలై తమ కిద్దఱకుం దాని పెద్దబుద్ధుల సుద్దులు ముద్దురప్పించుచుం దద్దయు నుద్దీపితరాగంబు లగుచుండ రాగవల్లరి యా గరువతనంబులాగు లేగరితలందును మున్న కన్నవిన్నయది యె దీనికఱదు లెంతయరుదులు చూచితే యంచు నాయంచపై నాదరాహ్లాద మేదుర నిరీక్షణంబుల నీక్షించి యోపక్షికులభూషణంబ నీభాషణంబు నిక్కంబ మిక్కిలి నక్కఱపడి వేడక ప్రౌఢలగు గరువలిరువు రేకాంతమాడుచోటికి కేటికిఁ బోయెదరిదియట్లు గాదుగదా యే మొక్క సందియంబు నివర్తించుకొనం గోరి యిత్తటి నత్యంత ప్రార్థనంబు గావించుచున్నవారము గావున నీకన్న యప్పురుషుని యొప్పు నిప్పలుకపై వ్రాసిన రూపంబుచొప్పు నొక్కటియగునో కాదో యాదండకువచ్చి నిచ్చలంబుగాఁ జూచి నిశ్చయించి చెప్పు మిప్పుడుచు నేను నిట్టివాఁ డెందును లేఁడు కలఁడను వివాదంబునం బన్నిదంబు చఱచినవారము॥ ౫౨॥

క॥ అనుటయుఁ బందెముకొఱకై। నను వేఁటొకపనికినైన నాకది తెలియం।
బనిగలదె మీకు నాచే। వినవలసినయర్థమరసి వినిపింతుఁదగన్॥ ౫౩॥

గీ॥ అనుచు శుచిముఖి తనమాట కాపడంతు। లీక్షితాన్యోన్యవదనలై యెంతదూర।
మరుగుచున్నది దీనివాక్యాశయమని। మిపులవెఱఁగందఁ గొంత చేరువకుఁబోయి॥

క॥ సనిమర్శదృష్టి నాటికి। కవిధాన మొకింతనడపి కడుఁబదిలముగా।
వివరింప నతనిరూపము। యవునౌనిది యిందు సందియము లేదనియెన్॥ ౫౪॥

చ॥ అనుటయు రాగవల్లరి మహత్తరమోద విశేషసంభ్రమం।
బునఁ బఱతెంచి యప్పలుఁగుముద్దియఁ దద్దయు ముద్దుగారవం।
బున జిగురొత్తనెత్తుకొనిపోయి ప్రభావతి దండఁబెట్టి యొ।
య్యనఁ గొనగోళ్ళఁ దత్తనురుహంబులు దువ్వుచుఁ గూర్మి నిట్లనున్॥ ౫౫॥

ఉ॥ అంచవుగావునీవు నను నారసిప్రోవఁగ నూర్తిమత్త్వముం।
గాంచిన భాగ్యదేవతవుగాని మదుక్తితెఱంగు నేఁడు గ।
ల్పించితివేఁజగంబునను లేఁడిటువంటి మనోహరాంగకుం।
డంచుఁ గలంచు నిజ్జఁరుహానన మానక నామచిత్తముౘ॥ ౫౭।

వ॥ అనిన విని ప్రభావతి నిజవయస్యంజూచి॥ ౫౮॥

గీ॥ రాగవల్లరి నీవేల వేగిరించె। దింతమాత్రంబ చాలునే యీప్సితార్థ।
సిద్ధి కతనిలక్షణము లీచిత్రమూర్తి। యందు నేమైనఁ గలవేమొ యడుగవలయు॥

వ॥ అనినవిని యాహంసి యా చిత్రరూపంబు నిరూపించి ప్రభావతి నుద్దేశించి యిట్లనియె॥ ౬౦॥

ఉ॥ ఆరయ నింక నే మడిగెదల్లవె యాతఁడు శంబరుం ద్రిలో।
కారిని ద్రుంచునప్పటి ప్రహారకిణంబు లురంబునందు నా।
హారతికంకణాంకములు నల్లవిగో మెడయందు వీరశ్రీ।
గార కళాధ్యునిట్లతని గట్టిగ నెవ్వరెఱింగిరా సిరో॥ ౬౧॥

వ॥ ఈ లక్షణకథనంబు చేత నతని నామజాత్యాదు లత్యంత ప్రసిద్ధంబులు మీరు మీయంతనె యెఱింగెదరుగావలయు నంతఃపురవాసినులు గావున నెఱుంగరోయని యెఱింగించెదనంటి నేని॥ ౬౨॥

చ॥ ఎనయఁగ నెవ్వరెంతమనసిచ్చి వచించిరి తానువారితోఁ।
జనుపడ నంతమాత్ర ప్రతిభాషణమాడుట యుక్తమంద్రు మీ।
కొనరఁగఁ బన్నిదంపు గెలుపోటలు దీర్పఁగ నిప్పుడేను జె।
ప్పినదియ చాలు నింకఁదలపెట్టుట చెల్లదయొక్కడేమియుౘ॥ ౬౩॥

గీ॥ నీవకడ ప్రభావతియననిన్నుమున్ను। తరుణి నేవింటి రాగవల్లరియొకోటి।
పేరు నీఃపురజనవింటి మీరిరువురు। నీరె యుకవఁ అచెదరు సూ యోయివన్ను॥ ౬౪॥

ఉత్సాహ॥ అనుచు గగనభాగమునకు నఁచ యెగయఁజూచినౘ।
దనుజకన్యకా లలామ తనదు రెండు చేతుల।
న్వినయ మొప్పఁ బొదఁగఁబట్టి వేన వేలభంగులౘ।
దనరఁ బ్రియము చెప్పుచును ముదంబెలర్ప నిట్లనుౘ॥ ౬౫॥

సీ॥ సద్దఁపుఁబంతుపెన్నెలగాయు తెక్కుల యొప్పచూడఁగ నొక్కయుత్సవంబు।
మెఱుఁగుఁదీఁగెల బాగు మించుపక్షాంత హాటక రేఖలరయ నొంటకప్రియంబుఁ।
గమనీయమగు మహాగమన గాంభీర్యాది విలసనంబీక్షింప వేఱుటింపు।
మాధుర్యధుర్య కోమలవచనామృతం బనుభవింపఁగఁ గౌతుకాంతరంబుఁ।

గాంగఁజేయుచు ...లొత్సుగొలుపునీవు। సంగతియొకింతగని యెట్లుజాఅవిహితు।
...క ...గవల్లి ...దెలుపు...జము। ననఁగ నీతోనొనర్తు నెయ్యంపుఁజెలిమి॥ ౬౬॥
గీ॥ ప్రణయమెుప్ప మిగుల బ్రార్థించుచున్నట్టి। నన్నను గ్రహించి నాదుచెలిమి।
కొడఁబడంగవలయు నోహంసభామినీ। యనుచు వేడుకొనఁగ నంచపలికె॥ ౬౭॥
ఉ॥ ఇప్పుడు నీవుచెల్మికిని హేతువుగాఁగ గణించినట్టి నా।
యొప్పనుగిప్పుఁ డానెచటనుండురహస్య విచారశిఘ్నమా।
చెప్పుడు నీకుఁదోఁచె నపుడింతయుఁగోసెదు దీనిచేత మీ।
యిప్పటిమంతనంపుఁ బనియేమఅకంపుఁడు పోయివచ్చెదన్॥ ౬౮॥
వ॥ అనినవిని రాగవల్లరి హంసీమతల్లికంజూచి యిట్లనియె॥ ౬౯॥
క॥ పోయెదఁబోయెదనం చిట్లోయంచలతల్లి యేల యుద్ఘాడింపన్।
మాయేకాంతపుఁబనికిని। నీ యునికివిరోధిగాదు నిర్వాహకముల్॥ ౭౦॥
వ॥ ఇదేమినిమిత్తంబుగా సఖ్యంబుగావలయునని ప్రార్థించెదముగాని కేవలంబైన తావక రామణీయకంబుననకాదు నీవు పలుకుం దెరువులుపరికింప నదినీవును దెలియుట విస్పష్టంబయ్యెనను శుద్ధాంతస్థితిదోషంబునంజేసి యేమయి యీమాట మాటుపెట్టక గొబ్బునం జెప్పనేరకున్నవారము చెప్పి వేడికొనక యేపనికిని నీవు చొరమి మొదలన పదిలంబుగాఁదెలిపినదానవు గావున॥ ౭౧॥
ఉ॥ వట్టిమఱుంగుఁజెట్టి సుదువంబని లేదది యెల్లభేరి జో।
కొట్టుటకాక నిగ్గెలువఁగూడునె మాటల నీవుగంటి న।
న్నట్టి శుభాంగుఁడీరమణి యాసలకాస్పదమిప్పుడాతని।
న్గట్టిగ నన్వయాది కథనంబుగఁదెల్పి యనుగ్రహింపవే॥ ౭౨॥
గీ॥ ఇప్పుడిదిచెప్ప కెడసేయుటేలతాంగి। ప్రాణ సంకటపడుచు టోపడరమణి।
కావునను గావవలయు శీఘ్రింబచెప్పి। వెనుక నెఱిఁగింతు నీకుమావృత్తమెల్ల॥
వ॥ అనిన శుచిముఖి వచనవక్రత చాలించి యిట్లనియె॥ ౭౪॥
ఉ॥ అంతిపురంబుకన్యలఁట యాత్మతెఱంగభిధాప్రయుక్తి నా।
క్కాంతయు నేర్పరింపరఁట యిట్లన నిట్లని నాకునాకెయ।
ర్థాంతరముల్లఁడించుకొని యంజకయెట్లుయువస్తుతుల్ప్రిపం।
చింతునటంచునుంటి నిఁకఁజెప్పెద మీరలుగుట్టు దెల్పుటన్॥ ౭౫॥
వ॥ అనిపలికి ప్రభావతింజూచి నీకు మనోహారియైన యీపురుషరత్నంబు తెఱంగు వినుమని యిట్లనియె॥ ౭౬॥
క॥ భారతవర్షమునందున్। ద్వారకయను పురముగలదు తద్వర్ణనవా।
శీరమణునకైనను దుష్పారము పారము సమస్తసౌభాగ్యములన్॥ ౭౭॥

సీ॥ ఏనుదాని మహిమనానేర్చినంత వర్ణింతుఁ గొంతయని తలంతునేని।
నీవు ప్రకృత యువకథావిలంబమునకు। నోర్వవేమొ యదియటుండనిమ్ము॥ ౭౮॥

క॥ నావిని నీకిది చెప్పం। గావలయునె యెందుమిగులఁ గతరాజవు నీ।
వోవరటారత్నమయని। యూవనితలునవ్వ నవ్విహాగి యిట్లనియెన్॥ ౭౯॥

ఉ॥ ఆ నగరంబునన్ యదుకులాభరణంబగు మర్త్యజన్మము।
న్బ్బానిన సర్వభద్రపరిపూర్ణుఁడు కేశవుఁడుండు నాథుఁడై।
యానలినాక్షు షోడశసహస్రవధూప్రియు మిక్కిలిన్గుణ।
శ్రీనలరించి యష్టమహిషీజనులెంతయు మింతురున్నతిన్॥ ౮౦॥

సీ॥ అందు నగ్రగణ్యయైయొప్పు రుక్మిణీ। నామధేయయొకతె యామగువకుఁ।
బట్టియొకఁడుగలఁడు ప్రద్యుమ్ననాముఁడా। యనఘురూపమిది సుధాంశువదన॥

ఉ॥ శౌర్యమయుండతండు భుజసత్వనిధానము కాంతిరాశి గాం।
భీర్యపుఁబోక సత్కళలకెన్నని రూపముదాల్చినట్టి యౌ।
దార్యము పెక్కులేటికి నుదాత్తగుణోదయ మాయపూర్వ సౌం।
దర్యత కెంతయెంత యుచితంబగునంతయుఁ గల్గి శోభిలున్॥ ౮౨॥

వ॥ అనిచెప్పిన॥ ౮౩॥

శా॥ సంతోషంబపుడాత్మఁ బిక్కటిలుచున్ సర్వంకషంబై శరీ।
రాంతర్భాగముఁబట్టఁజాలక నిలింపారాతిరాట్కన్యక।
త్యంతంబు న్వికసిల్లఁజేసె ముఖపద్మంబున్ స్త్రీపాళితుఁద।
త్కాంతారత్న మొనర్చునట్టి యవహిత్థాయత్నమున్మీలుచున్॥ ౮౪॥

మ॥ ప్రమదంబొప్పఁగ రాగవల్లరియు నాపద్మాననఁజూచి చి।
త్రము నీకిచ్చినదేవి వాక్యమునకున్ దార్కాణగా నామ జ।
న్మములున్వింటిగదమ్మ తద్వసతియున్ సంస్థితియయ్యెంగదా।
కమనీయంబగు నీమరాళికృపనింక న్మాను మాందోళమున్॥ ౮౫॥

వ॥ ఇమ్మరాళబాలిక యాలాపచాతుర్యంబుచూడఁ గడమకార్యంబును సాధించి పెట్టునట్టి దట్టతనంబు గానిపించుచున్నది మొదలనుండియు సకలకళల నడిసన్నఁ జదురుల పొందిఁ బెరిగినది గాఁబోలు కాలిపెండెరంబు నొక్కటి గలిగియున్నదియని తదక్షరంబులీక్షించి చదువుకొని యాబిరుదంబునకు నరుదుపడి యాహంసివలనం దజ్జన్మనామ విద్యాభ్యాసాదులు విని మనంబునం గడుముదంబందుచుం బ్రభావతింజూచి యోచెలువ మనకొదవలన్నియుం దీర్చుటకు శరణంబింక నిదియకాని వేఱొండు గానమనిపలికి యాపులుఁగుఁ జెలువకుం దన చెలికత్తె

యకలతెఱంగు సకలంబునుం జెప్పి తదాదిగా నప్పటితుదకు ముదిత కొదవిన మదనావస్థ లెల్ల సవిస్తరంబుగా వినిపించి యింతకుం దెల్లంబుగ నీ పల్లవాధర యాకారంబు పరికించి చూడుమని యిట్లనియె॥ ౫౬॥

సీ॥ నెలఁత ముక్కఱయందు నీలంబుగాదుసూ తెలిదళుకొత్తు ముత్తియముగాని।
యువిద సందిళ్ల బాహుపురులుగావుసూ మిళిచూడనిడిన యూర్మికలుగాని।
సుదతిపాలిండ్లఁ గస్తురినల్కుగాదుసూ కనుదోయి కాటుకకప్పుగాని।
రమణికర్ణికల వజ్రప్రదీప్తిగాదుసూ ప్రాఁగెంపుఁజునుకల రంగుగాని।
యూర్పువేడిమిఁ గృశతబాష్పోదయమున। గండపాండిమఁ దత్తత్ప్రకారములను।
గానఁబడిమెడ నోవిహంగమపురంధ్రి। యింకనీ చేతనున్న దీయింతిబ్రదుకు॥ ౫౭॥

చ॥ అరయఁగఁ దల్లి కక్కచెలియంద్రకుఁ దక్కను గల్గినట్టి చు।
ట్టరికము వారికి న్నెరయడాఁచు రహస్యము లీనిజాంతర।
స్మరవికృతి ప్రవర్తనల మాటలు వీనివినంగ నాప్తలై।
పరఁగెడు నచ్చెలుల్ చెలికిఁ బ్రాణములిచ్చిన నప్పుడీలునే॥ ౫౮॥

సీ॥ కావున నోహంసి నీవెఱుంగవి సఖీధర్మంబులేదు విద్వజ్జనంబు।
సఖ్యంబునెంచును సాప్తపదీనంబుగాఁగ నల్లోట వేగంబయరిగి।
యదుకుమారకునకు హృదయంగమముగ నీయతివ సౌందర్యాదు లభినతించి।
యేతన్మనోరథం బీడేర్పవలయు నీవనిపల్కుటయును నాహంసరమణి।
యతనివద్ద నీయంగన యంగకముల। చక్కఁదనమెల్ల నాక్క ప్రసంగవశత।
నేను మున్నవర్ణించినదానఁ దత్ప్రసంగ మెయ్యదియంచేని సకియవినుము॥ ౫౯॥

ఉ॥ ఏనిటు మున్ను నివ్వనరుహేక్షణఁ గన్గొనిచన్నదాననై।
యానరవర్యుఁగాంచి యరుదైన తదాకృతి శోభ కెన్న జో।
డైనది యీవిలాసవతి యాకృతి చెల్వనకావునం దలం।
పైన వచింపఁగావలసె నాతనివద్దఁ బ్రసక్తి వెంబడిన్॥ ౬౦॥

క॥ వచియించిన నాఁగాదను। వచనంబప్డేమియు నుడువక యుండె నతం।
డచలస్థితి నాకును నది। యచాలు నప్పటికి నేతదర్థమెఱుఁగమిన్॥ ౬౧॥

క॥ అనవిని మనసుచివుక్కురు। మనఁగఁ బ్రభావతి వివర్ణమగు వదనముతోఁ।
గనుపట్టుడు నింతనె ముగి। సెనెకార్యం బేల యింతచింతిల ననుచున్॥ ౬౨॥

వ॥ అద్దనుజరాజకన్యక నూరార్చి హంసి యిట్లనియె॥ ౬౩॥

మ॥ అతివా నిన్నిఁకపించువేళఁ బ్రతివాక్యం బేమియు న్లేమిఁ ద।
ద్రతికాంతుఁ డెసఁదెత్తుఁ బంపుమని పంతంబాడుకోరాదుగా।

నితఁగం దెచ్చెద నిశ్చలంబయిన పూనికన్సిద్ధగంధర్వ దై।
వత దైత్యాదికులంబులం దొకని నెవ్వానిన్మదిం గోరినన్॥ ౯౪॥
గీ॥ తాను జెప్పినవానిని మాని యితర।పురుషు నేఁ గోర నుమ చిత్తమునకు రాదొ।
యనవలదు భక్తపరతంత్ర కాభవాని। కరయ భవదిష్టమెయ్యది యదియ ప్రియము॥
వ॥ కావున సందిగ్ధఫలంబయిన ప్రద్యుమ్నవాంఛ విడిచి దేవదైత్య సిద్ధవిద్యాధర
గంధర్వాదులందు నెవ్వాఁడు గావలయునన్న నతని నతను పావకప్రజ్వలనధా
య్యా మంత్రాయమానంబయిన తావకీన సౌందర్య సంపత్సహస్ర తమభాగ
కథనమాత్రంబున నపాస్తధైర్యుం జేసి తెచ్చి నీకుఁ గింకరుం గావించెద సేవించుక
రయు నీరామణీయకమహిమ యెఱుంగవు గాక యిదివినిన మదనవశంవద హృద
యుండు గానివాఁడునుం గలండె యదుకుమారుం డొక్కరుండ యనుపమేయ
రూపలావణ్య గర్వంబునం గన్నుగానకున్నవాఁడు గావలయు నతం డట్లయుండ
నిమ్ముతత్సమాను లనరాదుగాని నానాభువన సంచారిణినైన నాకు నక్కడక్కడ
మిక్కిలిం జక్కని కొమరుఁ బ్రాయంపుఁ గొమరు లెందఱెందఱైనం గనంబడుదురు
వారలందఱ లిఖించి తేవలసివచ్చినం దెచ్చెద నిచ్చకు మెచ్చువచ్చినవాని వరి
యింపుమనిన నమ్మాటలు పెడచెవులం బెట్టి యొక్కింతతడవు చింతించి కటకటం
బడుచుఁ బ్రభావతి యిట్లనియె॥ ౯౫॥
మ॥ చిరకాలంబునఁబట్టి యేను మదిఁ గాంక్షింప న్ప్రియోదంత మి।
ట్లరుదార న్వినిపించి ప్రాణసఖివై హంసీ తుదన్ యుక్తమే।
విరసంబైన వచఃప్రపంచనముచే వేపంగ నిందాఁక ని।
న్సరసత్వంబునఁ బ్రౌఢవంచు మదిలోఁ జాలంగ నే నమ్మితిన్॥ ౯౬॥
గీ॥ వజ్రనాభుండు మును స్వయంవరపువిధికి। నను నియోగించి దేవగంధర్వసిద్ధ।
యక్ష విద్యాధరాదుల నసురవరుల। విశదముగ వ్రాసిచూపించె వేఱువేఱ॥ ౯౭॥
క॥ వారలలో నెవ్వానిం। గోరదు నందాఁక లేదు కొలుపద యుల్లం।
బారసి చూడఁగ నైనను। బ్రారబ్ధం బెట్టులున్న యది యెఱుఁగన్॥ ౯౮॥
చ॥ జనకుఁడు నవ్విధి సకలసద్గుణపూర్ణుని వ్రాసిచూప నా।
కనుపఁడు వ్రాయనంతటి సమర్థులు లేమినొ తా నెఱుంగఁడో।
మనుజుఁ డటంచుఁ గైకొనఁడొ మత్కులవైరి తనూజుఁ డంచు మా।
నెనొ యెఱుఁగన్ సురారికులనిర్మథనుండని వింటిఁ గేశవున్॥ ౧౦౦॥
చ॥ అది తలపోసి కుందఁదగునా యదునందను నందునున్న నా।
మది తెలఁగున్ జగజ్జనని మాటలుఁ జెప్పఁగ వించు శంకచే।

నెఱుఁ పురుషాంతరానుమతి చేకుఱునోయని నీకునింక నా।
హృదయములోఁతు గానఁబడదే నెఱిఁగింతుఁ బ్రతిజ్ఞయొండెఁ గన్॥ ౧౦౧॥

క॥ విను ప్రద్యుమ్నునిదక్కన్। మనమున నే నొరువరించుమాట విడువు మా।
ఘనుఁడొల్లకున్నఁ జెందుదు। మనసిజశిఖిఁ దనువు ద్రెళ్ళి మఱుసటి మేనన్॥ ౧౦౨॥

ఉ॥ ఈతుదపక్షమే మదికి నిప్పుడు నిశ్చితమెట్లటన్నను।
న్నాతఁడు వించు నాకథల కట్టిటు పల్కమిగాక తద్గళ।
ద్యోతిత కంకణాంకయగు తొయ్యలి నాకకతెఁ గల్గఁ జెప్పి తీ।
వే తపమాచరించెనొకొ యిందుల కారతి ప్రాగ్భవంబునన్॥ ౧౦౩॥

వ॥ అని తదీయంబగు సతీ వాల్లభ్యంబునకు ముచ్చటపడుచు నొక్కింత తలపోసి॥

సీ॥ ఆరతికిఁ గరంబులైతిరే నవ్విభుఁ గౌఁగిలింపఁగ నబ్బుఁ గరములార।
యా యింతికిఁ గుచంబులైతిరే నతని వక్షోనిపీడనము బ్బుఁ గుచములార।
యా లతాంగికిఁ జెక్కులైతిరే నారమ్యశీలు చుంబనబబ్బుఁ జెక్కులార।
యా నెలంతకు వీనులైతిరే నాకళావిదు మంతనములబ్బు వీనులార।
యట్లుగానోచకేల నాకైతిరకట। యని నిజావయవంబుల కాత్మ వగచు।
బాల్యమునఁ దన్ను రమణసౌభాగ్యకలిత। యనిన సాముద్రికులమాట లరసితిట్టు॥

వ॥ ఇవ్విధంబునం బెద్దయుం బ్రొద్దు విరహవేదనా దోదూయమాన మానసయగుచు నుండి యంతట శుచిముఖిం జూచి యిట్లనియె॥ ౧౦౫॥

సీ॥ ఓహంసినిన్ను నే నొక్కటితుదమాట యడిగెద నీహృదయంబునందుఁ।
గలయట్లు చెప్పుమీ కల్లలాడిన నీకు నాతోడు సుమ్ము ప్రాణసఖివీవు।
తడయక ప్రద్యుమ్ను కడకింక నొకమాఱు పోయి దుస్తరమైన నాయవస్థ।
చెప్పి చేరికఁ గొంత చేయవచ్చునొ రానొ యీదురాశాపాశ మెందుఁ దెగని।
బంధమై ప్రాణముల వెలువడఁగనీక। యాగి పెంచెడు మదనాగ్ని నహరహంబు।
నీవు చనియవ్వగాములు నిశ్చయించి। యాశఁ దెగఁగోయు మదియ మత్ప్రాణరక్ష॥

వ॥ అనుటయు నాతరుణికింగల హరి తనయవరణానురాగం బెవ్వారికి నవారణీయం బనియును నింక నియ్యాసచెడకుండ నిర్వహింపక తడసినం గడు నెడరు వాటిల్లఁ గార్యంబు దప్పుననియు నిశ్చయించి యంచ యిట్లనియె॥ ౧౦౬॥

చ॥ మదితమిఁ జూడఁ గొన్ని వెడమాటలు పల్కితి నీవు నమ్ము మే।
నిదె భవదీశుఁ దెత్తు నపుడేమి పరాకున మాఱు పల్కఁడో।
సుదతి యొఱుంగఁగాని యిఁకఁ జూడుము తావక రూపవైభవా।
భ్యుదయము విన్కలిన్ ప్రియము పూనియతండు విరాళిఁ గుందెడున్॥ ౧౦౭॥

వ॥ దీనికి నిమిత్తం బగు దైవనియమంబు గలదది విను మెఱింగించెద॥ ౧౦౯॥

గీ॥ బ్రహ్మకును సరస్వతికిని బ్రణయకలహ। మయ్యె మును నొక్కనాఁ డప్పు డబ్జభవుఁడు।
దద్విరహపీడ సైరింపఁ దరముగాక। వాణిఁ దేర్పఁ దదాప్త లెవ్వారొ యనుచు॥

క॥ ఆరసి నను బిలిపించెను। శారదకడ నప్పుడేను సరసక్రీడా।
చార సచివత్వమున సం। చారముఁ గావించుచునికిఁ జంద్రనిభాస్యా॥ ౧౧౧॥

వ॥ అట్లు పిలిపించి నన్నుం దనపాలంటి పొలయలుకం దీర్చుటకుఁ బనుపుచుండి యద్దేవి నుద్దేశించి॥ ౧౧౨॥

సీ॥ నీ సుప్రసాదసన్నిధి మహత్త్వమ సుమీ నిగమరాశిముఖస్థ మగుట నాకు।
నీ విలాస సుచర్చికా విశేషమ సుమీ సంగీతసాహిత్య సౌరభంబు।
నీ కటాక్షశ్రీ విపాకభేదమ సుమీ వేణువీణాదుల రాణ యెల్ల।
నీ వనుగ్రహలీలఁ గావించుట సుమీ యఖిలలోకవ్యవహారసిద్ధి।
కావున నాకెంత యోవాణి నీవలిగిన। నాకవినోదంబు నొదవదే నోర్చుటెట్లు।
విరహమే కాంత దాస్య కింకరునియందుఁ। గరుణ లేకెంత తడవలుగంగఁ దగునె॥

క॥ అనవేఁ దమఁ గడుఁ దూఱితి। నని మత్ప్రియకడకు నేగి హంసి పలుకుమీ।
యనుచు నపు డంతకంతకుఁ। దనరు మనోజార్తిఁ గరముఁ దప్తుఁ డగుచున్॥ ౧౧౩॥

గీ॥ ఏలరా మన్మథుఁడ నన్ను నింత యేచు। టేమి మేలు రానున్నవి యిట్టిపాట్లు।
నీకు నికఁ బ్రభావతి యను నెలఁతపై వి। రాళి కారణముగ వేగిరంబు వలదు॥ ౧౧౪॥

క॥ నావిని యేను రతిప్రియ। భావము నట్లపహరించు పాటిదియైన।
నీవనిన వనితయెక్కుడె। లావణ్యాదులను రతివిలాసిని కనుడున్॥ ౧౧౫॥

క॥ రతిరూపమెక్కుడ ప్రభా। వతి రూపెక్కుడ విమర్శవంతులు దెలియన్।
రతిసొబగుకంటెను బ్రభా। వతి పస మున్మిడి నలుమడి వాసిమరాళీ॥ ౧౧౬॥

వ॥ ఆ ప్రభావతిరూపంబును మదీయ సృష్టియందతిదుర్లభంబది పార్వతీవరప్రసాదజనితయై పొలుపొందునని పలికి నిజాంగనారోషంబుఁ దీర్చుటకు సత్వరంబుగాఁ బనిచిన నేనతని కాలవిలంబనాసహిష్ణుత్వంబు దెలిసినదాననై యప్పుడేమియు నడుగక వెఱచి యరిగితి మఱియుఁ గ్రమక్రమంబున నట్టి ప్రభావతివి నీవయని నిశ్చయించితిం గావున నీవల్లభుండు భవదాయల్లకభరంబునం బరితప్తుం డగుచు నిన్ను వరియించుటకు నీకంటెను వేగిరించునని తోఁచుచున్నయది రతివిలాసంబును దదంతరాయంబు సేయంజాలదు నీవు సకలసంశయంబులు నుడిగి సుఖంబుండుమనిన విని యద్ధనుజేంద్రనందన తన డెందంబున సందియంబు నొందుచు రాగవల్లరి మొగంబు చూచుటయు నది తదభిప్రాయం బెఱిఁగి హంసి కిట్లనియె॥

గీ॥ ఏమిటికి హితవుగఁ జెప్పి యెందునదికి। తచ్చెరువు నీదుమాట లోయంచగరిత।
కాముఁడు ప్రభావతీకాంతుఁ గలఁగనేని। మన చెలియకిష్టుఁడు విరాళిఁ గొనుట యెట్లు॥
మ॥ అనినన్నవ్వి మరాళియిట్లనియెఁ జెల్వా కాముఁడన్వాని మీ।
రును విన్నారుగదమ్మ యా సకలసద్రూపాప మానత్వ శో।
భనకీర్తిప్రథితుండు తొల్లిటి సురూపశ్రీఁ గడున్మించు చె।
న్నానరం బుట్టినవాఁడు రుక్మిణికిఁ బ్రద్యుమ్నుండనం బుత్రుఁడై॥ ౧౨౦॥
క॥ అని నిజశంకల కన్నిటి।కిని బరిహారములు చెప్పి గెంటకయుండన్।
దనయాసనిలుప దితిసుత।తనయ రమణుఁగలయ మిగులఁ దమకించుమదిన్॥
వ॥ హంసింజూచి॥ ౧౨౧॥
సీ॥ నీ చెప్పినట్లయిన్నియునైన మొదలఁ దత్పురమెంతదవ్వో నీపోవు టెప్పుడు।
పోయి వేళయెఱిఁగి పొసఁగ నవ్విభున కీదృశమైన నాకోర్కిఁ దెలుపు టెప్పుడు।
తెలిపిన నే విఘ్నములకు లోపడక నాపై నతఁడనుకంపఁ బూను టెప్పుడు।
పూని తానిచటికి రానొక్క నెపమున గురునాజ్ఞ దొరకించుకొనుట యెప్పుడు।
వట్టి పెనుమచ్చరపురాశి వజ్రనాభుఁ। డస్మదిచ్ఛకు ననుకూలుఁడగుట యెప్పుడు॥
విరహవారిధి నేఁ గడవెళ్లు టెప్పుడు। వలవని మరాళలను గుమారిలుటె కాక॥
క॥ అని తాల్మి వదలవిడుచుచు। ఘనముగఁ బ్రజ్వరిలు దర్పక జ్వాలనము చే।
ననయము శోషిలి చెలి లో।చనముల వెడలించె మోవిసరసత యెల్లన్॥ ౧౨౪॥
క॥ అట్టియెడఁ గట్టెదుర నొక।చెట్టున నురిఁదగులువడిన చిలుకవెఱపుతో।
నిట్టట్టు ఱెక్కలు తటతటఁ। గొట్టుకొనుచు నెగయఁ జెనఁగఁ గోమలి కనియెన్॥
క॥ కని ఘనసంభ్రమమున ది।గ్గున లేచి దయాకులం బగు మనోవృత్తిన్।
దనతోఁ జెలియున్ హంసియుఁ। జనుదేరఁగ దానిఁ జేరఁజనియె రయమునన్॥
క॥ చని చిలుక గదలకుండఁగ। ననువునఁ దాఁ బొదుగఁబట్టి యంఘ్రియురి వద।
ల్చిన నది రయమున నభ్యా।మిని కేల్విడిపించుకొనుచు మింటికి నెగసెన్॥ ౧౨౭॥
వ॥ అప్పుడు॥ ౧౨౮॥
మ॥ శుకపక్షంబుల లోననుండి తదతిక్షోభంబునం జాఱె ప।
త్రికపద్మన్ వెఱఁగంది యిట్టులను దైతేయాధిపాంతఃపురం।
బకటా చోద్యము చూచితే యిదికడున్ హంసీ విచార్యంబు కాం।
కక యుండెవ్వరి కెవ్వరం పిరొకో చిల్కం బట్టి తే నోపుదే॥ ౧౨౯॥
గీ॥ అని ప్రభావతి పల్కిన హంసియపుడ। కూడఁజని పట్టి తెత్తుఁ జిక్కుపడకెంత।
దవ్వుపాఱెడు ననుచుఁ బంతమునఁ బఱచె। శీఘ్రగతి నింతనంత నాచిలుకఁ దగిలి॥

ఉ॥ అంతఁ బ్రభావతీసతి వయస్యఁ గనుంగొని యింతిచూచితే।
యెంతటిచోద్యముల్ మొదల నిక్కడ నిట్లురు లెవ్వరొడ్డిరో।
వింతయటన్న నీచెవికి వేఁడిగఁ బల్కు పికాళిఁ బట్టి శి।
క్షింతు నటంచు నేఁ గడఁగి చేసినతప్పిది యొప్పనోర్వఁగన్॥ ౧౩౧॥

క॥ చిత్రము మిక్కిలి నిప్పుడి। పత్రికచందంబ యో ప్రభాతాబ్జ లస।
న్నేత్ర యది చూతమనుచున్। బత్రిక పుచ్చుకొని విచ్చి భాసురఫణితిన్॥ ౧౩౨॥

సీ॥ శ్రీమత్సరస్వతీ రామాకృపా సంప్రయుక్తోప మాతిశయోక్తికామ।
ధేనుసద్బిరుదాంక దివ్యమంజీర సంశోభితపాదకు శుచిముఖికిని।
బ్రద్యుమ్నుఁ డూర్జితప్రణయపూర్వకముగ సనిపినయట్టి రహస్యలేఖ।
ప్రప్రభాభావతిఁ బలుదెఱంగులనీవు వచియింపనని చదువుచు నెయ్యంబ్బ।
సంతసము నాపఁ జాలక చంకఁ బైచు। కొనుచు నాకదాటుగొని నిన్నఁ గూర్చి కాంతుఁ।
డనిపినట్టి పత్రిక యేకదమ్మ భాగ్యవతివి నీవని చెలి ప్రభావతిని బల్కె॥ ౧౩౩॥

చ॥ పలికిననట్ల యున్నదియె పత్రికలో నడకించెదో ననున్।
జెలి యటు చూపుమాయనుచుఁ జేరఁగఁ బోవుచుఁ జేయిసాఁచె నా।
యలినిభవేణి తత్సఖియు నట్టిటుపాఱుచు దేవునానరేఁ।
గలయది యంతయుం జదువఁగా విను చూచెదుకాని నావుడున్॥ ౧౩౪॥

ఉ॥ ఆవిధిఁ దప్పకున్నఁ దెలియా నను జేకొను టెట్లు ప్రప్రభా।
భావతి నాఁగ నెవ్వతియొ పత్రిక యింకను లెస్సచూడు నా।
కీవలదన్న నెట్లెఱుఁగవే భవదాఖ్యయె కాదె యిట్లుగా।
నో వనజాక్షి వర్ణపునరుక్తిగ వ్రాసినవాఁడు భ్రాంతిచేన్॥ ౧౪౫॥

వ॥ అనుటయు॥ ౧౩౬॥

క॥ ఎట్టటు కానిమ్మది యిఁక। నట్టిటు పాఱకమృగాక్షి యవలఁ జదువుమీ।
నిట్టియుండెద నావుడు। గట్టిగ నట్లనె వినుము కడమ చదివెదన్॥ ౧౩౬॥

వ॥ అని ప్రథమ వృత్తాంతంబు నందుకొని యిట్లని చదువందొడంగె॥ ౧౩౭॥

సీ॥ ప్రప్రభాభావతిఁ బలుదెఱంగులనీవు వచియింపనపుడు నిర్వచనవృత్తి।
నేనున్కి కల్ల గుట్టింతియె కాని యాయింతి యంగము లెవ్వియెట్లు చెప్పి।
తవి యెల్ల నట్ల నాయాత్మఁ దద్దయుఁబడి యచ్చు నన్నాణివ ట్లమరనంటి।
మలిచిన గతిని మిక్కిలి దృఢత్వముఁ జెంది స్వగుణ సంపద్గౌరవమున నేము।
యూఁదిబడలించుచున్నవి యోమరాళి। యధరసుధఁ దేర్చుమని వేడుమా మృగాక్షి।
వనిచదువున తగొబ్బునఁ జనిసురారి। పుత్రి సఖిచేతిపత్రికఁ బుచ్చుకొనియె॥ ౧౩౮॥

ఉత్సాహ॥ పుచ్చుకొనుడు పెనఁగఁబోక పోటిచెయ్యివదలిపో।
నిచ్చివాకుఁ జదువఁదగద యింతనుండి మిక్కిలిన్।
బచ్చిగాఁగ వలపుతేటపఱచి వ్రాసినాఁడొ నీ।
యిచ్చఁ జదువుకొనుము పెనుకనిపుడు దాఁచినావుడున్॥౧౩౯॥

వ॥ ప్రభావతిభావంబునం గోపలజ్జాలోలయగుచు లేఖ నలిపివేయంబోయిన రాగవల్లరి పెక్కానలిడుచుం బడుచుఁడనంబును మనంబున నింతఘనంబుగాఁ బూనియున్నదానవే దానవేశ్వర తనూజా నీయోజ వేలుమేలు చాలుంబదివేలువచ్చె నాచేతికిఁ దెమ్ము తేపేనిం బదిలంబుగాఁ బొదివిదాఁచుము మొదలనీ యాకునకు నీకుంబనియేమి యామహామహుండు శుచిముఖిపేరం బుత్తెంచి నాఁడింటియ యాశకుంతకాంత చూచుకొనకుండ మనలో మనమె యడంచిన నదియెట్లుండు మనము దానితోడం జేసిన ప్రాణసఖ్యం బెట్టిదయగు గట్టిగనింతవట్టు నీవభావించికొను మదియునుంగాక నీపోకడమాలినతనం బేమిచెప్ప వల్లభుండు వాల్లభ్యంబు నెఱపి యనిపిన పత్రిక భాగ్యవతులు కులదేవతంబలెఁ బూజించి దాఁచుకొనుట యొప్పుఁగాక యిట్టట్టు సేయుటకంటె నమంగళంబు గలదేయని యదరవైచియు బుజ్జగించియు బోధించియు వారించె నంచయు నించుకదవ్వులన చిలుకం గూడముట్టి పదంబులం బొదిగిపట్టిన నదియిట్టునట్టుం బెనంగుచుం గీచుకీచుమని యఱచుచుం జరణంబులు గఱచుచు రాక చీకాకుపఱిచిన రేసియోసి గడుసుం బులుంగ యొలింగించి చావక వేవేగ నాంపెటరమ్ము ఱెక్కలలో దాచుకొని యెక్కడెక్కడిలేఖ లెక్కడికి నడపుచున్నదానవు రక్కసులతేని యాఁడుబిడ్డ నిన్నుం బట్టితెచ్చునందాఁక నదె కదలకున్నదియనిన నదియిట్లనియె॥౧౪౦॥

క॥ చంపినఁజంపుము నన్నటు। గొంపోకుండినను జాలు కొసరకదయతన్।
జంపిన నన్నాకటిన మఱి। కొంపోయిన నెందఱెట్లగుదురో యెఱుఁగన్॥ ౧౪౧॥

వ॥ అనుటయు॥ ౧౪౨॥

క॥ నినువిడిచినఁ గొంపోయినఁ। బసికొదవలు లేమిసరియె పత్రిక చేఁజి।
క్కినయది సెవిఁక నీడిగి।లిన నొచ్చుట మీదిమిక్కిలి వివేకింపన్॥ ౧౪౩॥

గీ॥ వచ్చితేనియు విను ప్రభావతి మనమున। కెట్టిగతినైన దయపుట్ట నేను జెప్పి।
నిన్ను విడిపింతుననుచుఁ దన్విడకఁ బలిమిఁ।గొని చనంగ మరాళికిట్లనియెఁ జిలుక॥

ఉ॥ ఏలచలంబు నీవడిగెదేని వచించెద నాదు గోప్యముం।
జేలపె యార్చి తేళ్ళఁ దలఁబెట్టు రహస్యము దప్పునన్నచో।
దాలిమిఁ గప్పిపుచ్చినను దద్గుణ మొక్కొకచో ఫలించునా।

వేళబపంచుసేయ నొకవీసముఁగల్గదు హింసతప్పదున్॥ ౧౪౫॥

సీ॥ కావున నొక వివిక్తస్థలంబున నిల్పి వినుము నాతప్పెల్ల వినిన వెనుక।
నీకుఁ దోఁచినయట్లు గైకొని సేయుము గాని నావుడు హంసకాంతదనకు।
నప్పటికదియ కార్యముగ వివేకించి చుట్టుపట్టున నెందుఁ జెట్టువేమ।
లేకయొప్పెడు నొక్క లీలామహీధర శిఖరంబుపైఁ జేర్చి చిలుకఁదనదు।
పక్షముల బల్మిఁబట్టి యాపత్రికాప్ర।కారమేమియు నీవింకఁ గడమపెట్ట।
కంతయును నాకు నెఱిఁగింపుమనుచుఁబలికె।నంచతొయ్యలికదియునిట్లనుచుఁ జెప్పె॥

క॥ ద్వారకయను పురమునకొక। కారణమున నేగి నేను గ్రమ్మరి రాఁగాఁ।
జారుతరమూర్తియొకఁ డొక।యారామములో నతివ్యథాకులుఁడగుచున్॥ ౧౪౬॥

సీ॥ కృపనెఱిఁగింపరే కీరోత్తమములార వజ్రపురికిఁ బోవువారెమీరు।
సదనుగ్రహమునఁ దుమ్మెదలార చెప్పరే వజ్రపురికిఁ బోవువారెమీరు।
కరుణతో వినిపింపఁగదరె కోయిలలార వజ్రపురికిఁ బోవువారెమీరు।
తెలుపరే దయఁజూచి మలయవాయువులార వజ్రపురికిఁ బోవువారెమీరు।
చలువలొసఁగెడు మేఘరాజంబులార। యమలపక్షతనొప్పు రాయంచలార।
నిలిచి నామాటలకు మాఱుపలుకరయ్య।వజ్రపురికిని బోయెడువారెమీరు॥ ౧౪౭॥

వ॥ అని కన్నకన్నవారినెల్లఁ బ్రార్థించుచుండ విని దయపుట్టి యేలపలవరించెదు వజ్రపురంబునకు నేఁ బోయెడుదాన నావలన నయ్యెడు కార్యంబుఁ జెప్పుమనిన నత్యాదరుండై॥ ౧౪౮॥

శా॥ శ్రౌతస్మార్త పథానువర్తన పరిష్కారాత్మ వర్ణాశ్రమ।
స్థితాచారపవిత్రమూర్తి శమగాంభీర్యక్షమా సత్యని।
ష్ఠాతుష్ట్యాది గుణోరుకీర్తి సముదంచన్నీతి విద్యామహో।
చాతుర్యాపరకావ్యుఁ డార్యజనతాసంభావ్యుఁ డత్యంతమున్॥ ౧౫౦॥

క॥ చారిమకారిమహత్తర। గౌరిమహారి మహనీయ గాథయశుఁడు గం।
భీర మదారినిషూదుఁడు। భూరి మదారిమహిమ వ్యపోహకుఁడెప్రడున్॥ ౧౫౧॥

స్రగ్విణి॥ ఇందుపుత్రక్రతాయీ తనూజార్థరా।జ్ఞాదనస్వాంతభూనైప ఢిళ్ళీసుతా।
మందసౌందర్య సంస్మారకాకార సం।స్పందితశ్రీధృతి ప్రాభవుండెంతయున్॥

గద్యము॥ ఇది నిఖిల సూరిలోకాంగీకార తరంగిత కవిత్వవైభవ పింగళి యమరనార్య తనూభవ సౌజన్యజేయ సూరయనామధేయ ప్రణీతంబయిన ప్రభావతీప్రద్యుమ్నంబను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము॥

ఆంధ్రకవులచరిత్రము, మధ్యకవులు. (౧౭౨-పుట శేషము.)

ఈకవియే మొట్టమొదటఁ దెలుఁగు గ్రంథములలో తురకమాటలు లోనగు నన్యభాషా పదములను స్వేచ్ఛముగాఁ బ్రయోగింపనారంభించినాఁడు. ఆంధ్రకవితా పితామహుని యీక్రింది చాటుపద్యములోఁ దురుష్కభాషా వాక్యమే వేయఁబడినది—

మ॥ సమరక్షోణిని గృష్ణరాయల భుజాశాతాసిచేఁబడ్డ దు।
ర్దమ దోర్దండ పుళిందకోటి యవనవ్రాతంబు సప్తాశ్వ మా।
ర్గమునం గాంచి శబాసహూ హరిహరంగాఖూబు ఖోడాకి తే।
తుమకీబాయిల బాయి దేమలికియందు ర్త్యంటికిం బోవుచున్॥

ఈతనిని జూచి యాకాలమునందలి యితరకవులును దమ చాటుపద్యములలోను గ్రంథములలోను యవనభాషా వాక్యములను జొప్పించిరి. అట్టివారిలో నొక్కఁడగు నందితిమ్మన్న యొక చాటుపద్యములో—

శా॥ రాయగ్రామణి కృష్ణరాయ భవదుగ్ర క్రూరఖడ్గాహిచేఁ।
గాయంబూడ్చి కళింగదేశ నృపతుల్ కానిర్ఝరీపోవణీ।
హాయాభీకు ముటూకు లోటుకు హుటూ మాయాసటా జాహరే।
మాయాగ్గేయ మడేయటంబ్రహు దివిరంభాజారుసన్ యత్నునిన్॥

అని చెప్పియున్నాఁడు. ఈలాగుననే పెద్దనార్యుఁడు గ్రంథములలో నన్యభాషా పదములను బ్రయోగించినందుకు మనుచరిత్రములోని యీక్రిందిపద్యమును దృష్టాంతముగాఁ జూపవచ్చును—

సీ॥ పచ్చని హాళుగుమంజి పనివాగెపక్కెర పారసిపల్లంబు పట్టుమయము।
రాణవాప్పారు పైఠాణంబుసింగిణి తళుకుగలకోరీల తరకసంబు।
మిహి పసిండిపరుంజు మొహదాకెలంకుల తావుగుజ్జరివన్నె కేవడంబు।
డాకెలంకునసిరాజీకరాచుర కత్తికులుకఁగటఁ గ్రొవ్వాడి గొలకలపొది।
పీలికుంచె తలాటంబు పేరొజంబు।
మణుల మొగముట్టుఁబన్ని సాహిణియొకండు।
కర్తయెనుటికిఁ గొనివచ్చె గంధవాహ।
బాంధవంబగు నమ్మహాసైంధవంబు॥—మనుచరిత్రము. ఆ. ౪.

ఈయనను జూచి యాకాలపువాఁడయిన ధూర్జటిమహాకవియుఁ దన కాళహస్తి మాహాత్మ్యమునం దీక్రిందిరీతి పద్యముల నన్యభాషాపదములు చేర్చి కూర్చినాఁడు—

సీ॥ బిజమాడు దేవర నిజకృపామహిమఁ జెన్నారు నాయిల్లు బిడారుసికు।
నాకు నీపాదార్చనము సేయ నడలింగమూర్తి చేకుతెవచ్చి మూర్తిపూడి।

యొడయచి త్తేశ నాయునికి నీమజ్జనమాడు శివార్చనమాడు జేకు।
విచ్చేయుఁడివి బూదిపీఠియంబందుకో జంగమస్వామి నాసదనమునకు।
నోగిరంబులు మంచి మేలోగిరమున।
నావటించెదఁ బదుఁడు మీరారగింపఁ।
బ్రతిదినంబును జంగమార్చనము లేక।
దనువువడనొల్ల రూపకందర్పయనఁగ॥—కాళహస్తి మాహాత్మ్యము.

ఈయన మనుచరిత్రమునుగూర్చి వ్రాయుచు నొకరు "కొన్నియెడల నైషధ మార్కండేయ పురాణములయందలి వాక్యములకును నిందలివాక్యములకును సంతయేనియు భేదమగపడక" యున్నదని యించుక దోషారోపణము చేసియున్నారు. మార్కండేయ పురాణమునందు విపులముగాఁ జెప్పఁబడిన స్వారోచిషమనుసంభవ కథనే గ్రహించి మారన తెనిఁగించిన యాపురాణమును జదివియే పెద్దన మనుచరిత్రమును రచియించినందున నందలి కొన్నివాక్యము లిందుఁబడియున్నవి. అంతేకాక యాకవి శ్రీనాథుని కవిత్వమునం దత్యాదరము కలవాఁడయియున్న ట్లీతని గ్రంథపఠనమువలన స్పష్టముగాఁ గానవచ్చుచున్నది. మొట్టమొదట తెనుఁగు కవిత్వమునందు సాంస్కృతిక దీర్ఘసమాసములను విస్తారముగా నుపయోగించినవాఁడు శ్రీనాథుఁడు. అతని కవనరచనయం దత్యాదరముకలవాఁడయి పెద్దన యాతనిగ్రంథములను బలుమాఱు చదివి యొక్క చతుర్థాశ్వాసమునుదక్కఁ దక్కిన పుస్తకమునంతను అతని వలెనే సంస్కృత పదభూయిష్ఠముగా రచియించియుండుటచేత శ్రీనాథుఁ డుపయోగించిన వాక్యములును గొన్ని మనుచరిత్రమునందుఁ బడినవి. అంతమాత్రముచేత నీతనియందు గ్రంథచౌర్యము నారోపించుట న్యాయముకాదు. ఈతఁ డొక్కఁడు మాత్రమేకాక యిటీవలి కవులనేకులు కొన్నిచోట్ల పూర్వకవుల వాక్యములను దమ కబ్బములయందుఁ జొప్పించి యున్నారు. మఱియు నల్లసాని పెద్దనార్యుఁడు శ్రీనాథుని నైషధమునుండి కొన్నివాక్యములను గ్రహించుటయేకాక యాతని పద్యములను జదివి యారీతిపద్యములనే పెక్కింటిని మనుచరిత్రమునందుఁ గూర్చి యున్నాఁడు. అందుకు నిదర్శనముగా నొకటి రెండుపద్యముల నిందుఁజూపుచున్నాను:—

సీ॥ నలినసంభవు వాహనము వారువంబులు కులము సాములు మాకుఁ గువలయాక్షి।
చదలేటి బంగారు జలరుహంబులతూండ్లు భోజనంబులుమాకుఁ బువ్వుబోఁడి।
సత్యలోకముదాఁక సకలలోకంబులు నాటపట్టులు మాకు నబ్జవదన।
మధురాక్షరములైన మామాటలవినంగనమృతాంధసులు యోగ్యులనుపమాంగి।
భారతీదేవి ముంజేతిపలుకు చిలుక।
సమదగజయాన సద్బ్రహ్మచారిమాకు।

వేదశాస్త్ర పురాణాది విద్యలెల్లఁ।
దరుణిసీయాన ఘంటాపథంబు మాకు॥—శృంగారనైషధము. ఆ. ౨.

సీ॥ చిన్నివెన్నెలకందు వెన్నుఁదన్ని సుధాబ్ధిఁ బొడమిన చెలువ తోఁబుట్టుమాకు।
రహిపుట్టఁ జంత్రగాత్రముల ఱాల్గరఁగించు విమల గాంధర్వంబు విద్యమాకు।
నవవిల్తుశాస్త్రంబు మినుకులావర్తించు పని వెన్నతోఁ బెట్టినది మాకు।
హయమేధ రాజసూయములనఁ బేర్పడ్డ సవనతంత్రంబు లుంకువలు మాకుఁ।
గనకనగసీమఁ గల్పవృక్షముల నీడఁ।
బచ్చరాగట్టుగమి రచ్చపట్టుమాకుఁ।
పద్మసంభవ వైకుంఠ భర్గసభలు।
సాము గరిడీలు మాకు గోత్రామరేంద్ర॥—మనుచరిత్రము. ఆ. ౨.

ఉ॥ వానిఁ బ్రశంసచేయఁ దగు వాఁడు కృతార్థతముండు వానిచే।
నీసఖిలంబు పావన మహీనకృపావిభవం బెలర్పనే।
వ్వాని గృహాంగణంబునకు వచ్చిన త్రోవ రజంబులందు నీ।
మానిత పాదయుగ్మక మమర్పుఁ బ్రఫుల్లసరోజధామముల్॥—నైషధ. ఆ. ౩.

ఉ॥ వానిది భాగ్యవైభవము వానిది పుణ్యవిశేష మెమ్మెయిన్।
వాని దవంధ్యజీవనము వానిదె జన్మము వేరుసేయ కె।
వ్వానిగృహాంతరంబున భవాదృశ యోగిజనంబు పావన।
స్నానవిధాన్నపానముల సంతసమొందుచుఁ బోవునిచ్చలున్॥—మను. ఆ. ౧.

ఇట్టివాని నింకను జెక్కులు చూపవచ్చును. పెద్దనచెప్పిన పద్యములను గొన్నిటిని తెనాలి రామలింగకవి యాక్షేపించినట్లు కొన్నికథలు గలవుగాని యవి విశ్వాసార్హములు గావు. అయినను దీనిం జదువువారికి వినోదకరముగా నుండవచ్చునని యెంచి యందొక పద్యమును దానిమీఁది యాక్షేపణమును నిందుదాహరించుచున్నాను.—

క॥ కలనాఁటిధనము లక్కుర। గలనాఁటికి దాఁచఁ గమలగర్భునివశమా।
నెలనడిమినాఁటి వెన్నెల। యలవడునే గాదెఁబోయ నమవసనిసికిన్॥

అనుపద్యమును పెద్దన రచింపఁగా నందలి "యమవసనిసి"యన్న ప్రయోగము నపప్రయోగమునుగా భావించి రామకృష్ణకవి యపభ్రంశపదములతోఁ గూడిన యీ క్రిందిపద్యముచేత నాతని నాక్షేపించియున్నాఁడని చెప్పుచున్నారు.—

క॥ ఎమితిని సెపితివి కపితము। బ్రమపడి వెఱిపుచ్చకాయ వడిదినిసెపితో।
యుమెతక్కయదిని సెపితో। యమవసనిసి యన్నమాట యలసని పెదనా॥

"అమవసనిసి" యన్నమాట తప్పుకాకపోవుటచేతను, రామకృష్ణకవి యల్లసాని పెద్దన కాలములో నున్నవాఁడు కాకపోవుటచేతను, ఈకథ కేవల కల్పితమే కాని యిందు సత్య మెంతమాత్రమును లేదు. కృష్ణదేవరాయల యాస్థానమునకు వచ్చిన విద్వత్కవీశ్వరులను పరీక్షించుటకయి యాంధ్రకవితా పితామహుఁడే నియమింపఁబడుచువచ్చెననియు, అతఁ డావచ్చినకవీశ్వరులకు నానావిధములయిన సమస్యల నిచ్చి వారుపూరించిన పద్యపూరణములను బట్టి వారి సామర్థ్యాసామర్థ్యములను నిర్ణయించుచు వచ్చెననియు, జనశ్రుతిగలదు. ఒకనాఁడు రాధామాధవుఁడను కవి తదాస్థానమునకు వచ్చినప్పుడు పరీక్షార్థముగా పెద్దన్న 'నగరు' 'తగరు' 'తొగరు' 'వగరు' అను పదములు ప్రాసస్థానములం దుంచి రామాయణపరముగాఁ బద్యమును గూర్పుమనఁగా నాకవి యిట్లుచెప్పెనఁట—

చ॥ నగరు పగాయెనింక విపినంబులకేగుఁడు రాజ్యకాంక్షకుం
దగరు కుమారులార యని తల్లి వగల్మిగులంగఁ దోఁపఁగాఁ
దొగరున రక్షఁగట్టి మదిఁదోఁచక గద్గదఖిన్నకంఠయై
వగరుచుచున్నఁ జూచి రఘువంశవరేణ్యుఁడు తల్లికిట్లనున్॥

అనిచెప్పఁగా సంతోషించి యాప్రాసములతోనే భారత భాగవత పరములుగాఁ గూడఁ బద్యములను రచింపుమని యడుగఁగా నాకవీశ్వరుఁడు వరుసగా నీక్రింది రెండు పద్యములను జెప్పి తనప్రావీణ్యమును జూపెనఁట—

చ॥ తొగరుచి కన్నదోయిఁ గడుఁదోఁచఁగఁ గర్ణుఁడు భీమసేనుపైఁ
దగరు ధరాధరంబుపయిఁ దాఁకినభంగిని దాఁకె నొచ్చి తా
వగరుచుచున్ పెసం బరుగువారిన నచ్చటి రాజలోకముల్
నగరు సుయోధనాజ్ఞ మదినాటుటఁ జేసి ధరాతలేశ్వరా॥

చ॥ వగరుపుమాత్రమే వరుఁడు వశ్యుఁడు కాఁడు సఖీసఖత్వ మే
న్న గరుడవాహనుండు మము నాఁడటు డించుటయెల్ల నుద్ధవా
తగరని కాక మోహపులతాతనువైన విడంగఁ జూతురే
తొగరుచి యోషధీశునకుఁ దోఁపఁగఁ జేయునె వీడనాడఁగన్॥

అల్లసాని పెద్దన్నది మృదుశైలి; కవిత్వము సలక్షణముగాను మధురముగాను నుండును. ఈవిషయమునే కృష్ణరాయలు "కృతిరచింపుము మాకు శిరీషకుసుమ పేశలసుధామయోక్తులఁ బెద్దనార్య" యన్న వాక్యము బోధించుచున్నది. మనుచరిత్రము శృంగారరస ప్రధానమయినదిగా నున్నది. ఆగ్రంథము సాధారణముగా సంస్కృతపదభూయిష్ఠముగా నున్నను, కొన్నిచోట్ల మనోహరముగా సంస్కృతాంధ్ర పద

ములు రెండును సమానముగాఁ గలసినదిగాను నాలవయాశ్వాసము కేవలాంధ్ర పద భూయిష్ఠమయినదిగాను నున్నది. ఈతనికవిత్వమునందలి పదవాక్య జటిలత్వ మునుబట్టి "యల్లసానివాని యల్లికబిగియును" అను ప్రసిద్ధివచ్చినది. ఈయనకవితా రీతిని దెలుపుటకయి మనుచరిత్రమునుండి కొన్నిపద్యముల నిం దుదాహరించుచు న్నాను—

౧.—చ॥ అటఁజని కాంచె భూమిసురుఁ డంబరచుంబి శిరస్సరిజ్ఝరీ।
పటల ముహుర్ముహుర్లుఠదభంగతరంగ మృదంగ నిస్వన।
స్ఫుటనటనానురూప పరిఫుల్లకలాప కలాపిజాలమున్।
గటకచరత్కరేణు కరకంపితసాలము శీతశైలమున్॥—ఆ. ౨.

౨.—మ॥ అకలంకౌషధ సత్త్వముం దెలియ మాయా ద్వారకా వంతి కా।
శి కురుక్షేత్ర గయా ప్రయాగముల నే సేవింప కుద్దండ గం।
డక వేదండ వరాహ వాహరిపు ఖడ్గవ్యాఘ్రమి మ్మంచుఁగొం।
డకు రాఁజెల్లునె బుద్ధిజాడ్యజనితోన్మాదల్గదా శ్రోత్రియుల్॥—ఆ ౨.

౩.—ఉ॥ ఎక్కడియూరు కాల్నిలువ కింటికిఁ బోయెదనంచుఁ బల్కెదీ।
వక్కట మీ కుటీరనిలయంబులకు న్సరిరాకపోయెనే।
యిక్కడి రత్నకందరము లిక్కడి నందనచందనోత్కరం।
బిక్కడి గాంగసైకతము లిక్కడి యాలవలీనికుంజముల్॥—ఆ. ౨.

౪.—ఉ॥ చేసితిజన్మముల్ తపముఁ జేసితినంటి దయావిహీనతం।
జేసినపుణ్యము ల్ఫలముఁ జెందునె పుణ్యము లెన్నియేనియుం।
జేసినవాని సద్గతియె చేకుఱు భూతదయార్ద్రబుద్ధి నో।
భూసురవర్య యింత తలపోయవు నీచదువేల చెప్పుమా॥—ఆ. ౨.

౫.—ఉ॥ ఎంతతపంబుచేసి జనియించినవారొకొ మర్త్యభూమినుల్।
కాంతుఁ దవజ్ఞఁ జేసినను గాయముఁ బాయుదురే నమర్త్యనై।
చింతలవంతలం జవికి సిగ్గరితి న్మృతిలేనినాదు చె।
ల్వింతయు శూన్యగేహమున కెత్తిన దీపికయయ్యె నక్కటా॥—ఆ. ౩.

౬.—ఉ॥ ఓయి దయావిహీనమతి యూరక యాపసిబిడ్డఁ గొట్టఁగాఁ।
జేయెటులాడె నీకు నిది చేసినదేమి వృథా శపింతురే।
బోయవె యాఁడుతోడునను బుట్టవె శాపనిమిత్తమే తపం।
బీయెడ నున్న శాంతిపరు లేమనువారిఁక నీచరిత్రకున్॥—ఆ. ౪.

౭.—శా॥ తండ్రీ నాకు ననుగ్రహింపఁగదె వైద్యంబంచుఁ బ్రార్థించినన్।
గండ్రల్గా నటులాడి ధిక్కృతులఁ బోకాల్మంటి వోహూమదిం।

దీంద్రుల్లగ్గినవారి కేకరణి నేని న్విద్యరాకుండునే।
గుంఁడ్రాడాఁచినఁ బెండ్లియేమిటికిఁ జిక్కుంగప్ప ముప్పింపచా॥—అ. ౫.

ఉ.—శా॥ నీ వైశిష్ట్యము తిట్టులన్నె యయునే నీకంతె నేఁదక్కవే।
యీవే కన్యక నీవుగాక మఱి మద్వృత్తాన్వయాచారముల్।
నీవా పేరోక్కను పాటివాఁడ విలఁగానీ నిల్తుఁగాకేమి పో।
పో విప్రాధమ నిన్నుఁబోల నిఁక నల్పుల్లేరు దంభవ్రతా॥—అ. ౬.

నంది తిమ్మన్న.

ఈకవి కృష్ణదేవరాయని యాస్థానమునందుండి ప్రసిద్ధిగన్నవారిలో నొకఁడు ఇతఁడాఱువేల నియోగిబ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; కౌశికగోత్రుఁడు నంది సింగన్నకును తిమ్మాంబకును పుత్రుఁడు; వరాహపురాణాది గ్రంథములను రచించి ప్రఖ్యాతికెక్కిన మలయమారుతకవికి మేనల్లుఁడు. ఈతఁడు శివభక్తుఁడు అఘోరశివగురుని శిష్యుఁడు. ఈకవిని సాధారణముగా ముక్కు తిమ్మనయని వదురు.

శా॥ నానాసూన వితానవాసనల నానందించు సారంగ మే।
లా నన్నోల్లదటంచు గంధఫలి బల్కానందపం బొంది యో।
షా నాసాకృతిఁదాల్చి సర్వసుమన స్సౌరభ్య సంవాసియై।
పూనెం బ్రేక్షణమాలికా మధుకరీపుంజంబు లిర్వంకలన్॥

అను ముక్కును వర్ణించిన యీపద్యమును తిమ్మకవి రచియించెననియు, ఈపద్యచమ త్కృతిని జూచి మెచ్చి రామరాజభూషణుఁడు నాలుగువేలవరాలిచ్చి కొని తన వసు చరిత్రమునందు వేసికొనియెననియు, ముక్కుమీఁది యీపద్యమును రచించుటచేత యీకవిని ముక్కు తిమ్మన్నయని యెల్లవారును వాడుచువచ్చిరనియు, లోకప్రవా ముకలదు. కాని యిదియుఁ గవులనుగూర్చి మనవారు సాధారణముగాఁ జెప్పుకొ కల్పనాకథలలోఁ జేరినదే కాని నిజమైనది కాదు. మొట్టమొదట రామరాజభూ షణుఁ డీకవికాలములో లేనేలేఁడు; ఒకవేళ నున్నాఁడనుకొన్నను వసుచరిత్రవ వంటి మహాప్రబంధమును రచియింపఁగలిగిన కవిగ్రామణి యింతమాత్రపు కల్పన నాసికావర్ణనమునుగూర్చి చేయలేకపోయెననుట పరిహాసాస్పదము. కాఁబట్టి యి కథ యణుమాత్రమును విశ్వాసపాత్రమయినది గాదు. కాకపోయినయెడల నం వారని యింటిపేరుగల యీకవిని ముక్కు తిమ్మన్నయని జను లేలపిలుతురని కొం

అడుగవచ్చును. ఈకవికి ముక్కు పెద్దదనియు, అందుచేత నీతని నెల్లవారును ముక్కు తిమ్మన్నయని పిలుచుచు వచ్చిరనియు, ఇంకొక వాడుక గూడఁ గలదు. ఈతనిని ముక్కుతిమ్మన్నయని వాడుట కిదియే నిజమయినకారణము కావచ్చును. ఈతని పలుకులు ముద్దులు గులుకుచుండుటచే నిటీవలివారు "ముక్కు తిమ్మనార్యు ముద్దుపలుకు" అని గ్రంథములయం దీతని మృదుపదరచనను శ్లాఘించియున్నారు. తిమ్మన కృతమయిన పారిజాతాపహరణము మృదుమధురపదములతో రసికజన హృదయరంజకముగాఁ గూర్పఁబడినది.

అల్లసాని పెద్దన నొక్కని విడిచినపక్షమునఁ గృష్ణదేవరాయ లీతనినే యెల్లకవులకంటె నధికముగా గౌరవించుచువచ్చెనని చెప్పవచ్చును. పెద్దనకృతమైన మనుచరిత్రమువలెనే తిమ్మనకృతమైన పారిజాతాపహరణ ప్రబంధమును గృష్ణదేవరాయనికే యంకితము చేయఁబడినది. ఇంచుమించుగాఁ బారిజాతాపహరణము మనుచరిత్రము రచియింపఁబడినకాలముననే రచియింపఁబడినదగుటచేత హూణశకము ౧౫౨౦వ సవత్సరమునకుఁ బూర్వముననే పారిజాతాపహరణము ముగింపఁబడినది. తదనంతర మీకవి కొన్ని సంవత్సరములుమాత్రము బ్రతికి కృష్ణదేవరాయఁడు జీవించియుండఁగానే మృతినొందెను. కాఁబట్టి యితఁడు దాదాపుగా ౧౫౨౮వ సంవత్సరమువఱకును జీవించియుండెనని చెప్పవచ్చును. ఈకవియొక్క జన్మస్థలము గణపవరమని యొకరు వ్రాసియున్నారుగాని దానిసత్యమును నిర్ధారణము చేయుటకుఁ దగిన యాధారమేదియుఁ గానరాదు. మఱియు నీతనిని గృష్ణదేవరాయని భార్య తనపుట్టినింటి యరణపుఁగవినిగాఁ దెచ్చెనని చెప్పుదురుగాని యదియు పుక్కిటిపురాణమే. ఈతని పూర్వులు మొదటినుండియు రాయలవారి పూర్వులవద్దనే విద్వత్కవులుగా నుండి వారికిఁ గృతులిచ్చుచు వచ్చినట్టు గ్రంథనిదర్శనములు గలవు. తిమ్మన పూర్వుఁడైన నందిమల్లనయు మేనమామయైన మలయమారుతకవియుఁ గృష్ణదేవరాయల తండ్రియైన నరసరాయల యాస్థానమునందుండి యిద్దఱుఁ గలిసి వరాహపురాణమును దెనిఁగించి నరసరాజును దానికిఁ గృతిపతినిఁ జేసిరి. తిమ్మకవి తన పారిజాతాపహరణమునఁ బ్రథమాశ్వాసములోఁ గృష్ణుఁడుఁ బారిజాతపుష్పమును రుక్మిణి కిచ్చుటవలన వచ్చిన కోపమును దీర్చుటకై సత్యభామకు మ్రొక్కెననియు, మ్రొక్కఁగా నాపడఁతి యెడమ కాలితో నాతనితల దన్నెననియు, అందుల కాతఁడలుగక మూఁడ్లవంటి తన గగుర్పొడిచిన తలవెండ్రుకలు సోఁకి కాలునొచ్చెనని యాప్రియభార్య నూరార్చెననియు, ఆమె యంతటితోను బ్రసన్నురాలుగాక నాథుని నిష్ఠురోక్తు లాడెననియు, ముద్దులుగులుకు పలుకులతో నీక్రిందిపద్యములయందుఁ జెప్పెను—

ఉ॥ పాటలగంధి చిత్తమునఁ బాటిలు కోపభరంబుఁ దీర్ప నె।
ప్పాటను బాటుగామి మృదుపల్లవకోమల తత్పదద్వయీ।
పాటలకాంతిమాళి మణిపఙ్క్తికి వన్నియవెట్ట నాజగ।
న్నాటకసూత్రధారి యదునందనుఁ డర్మిలిమ్రొక్కె మ్రొక్కినన్॥

మ॥ జలజాతాసన వాసవాది సురపూజాభాజనంబై తన।
ర్చు లతాంతాయుధు కన్నతండ్రి శిరమచ్చో వామపాదంబునన్।
దొలఁగంద్రోచె లతాంగియట్లయగు నాథుల్నేరముల్సేయఁ జే।
రలుకం జెందిన యట్టికాంత లుచితవ్యాపారముల్నేర్తురే?

క॥ కోపనపదహతిఁ గుహనా। గోపాలుఁడు గాంచి మెయి గగుర్పొడవఁ గను।
ద్దీపిత మన్మథరాజ్య। ప్రాపితుఁడై పలికెఁ గూర్మి బయలుపడంగన్॥

చ॥ నను భవదీయదాసుని మనంబున నెయ్యపుఁగిన్కఁ బూని తా।
చినయది నాకు మన్ననయె చెల్వగు నీపదపల్లవంబు మ।
త్తను పులకాగ్రకంటక వితానము తాఁకిన నొచ్చునంచు నే।
ననియెద నల్కమానవుగదా యిఁక నైన నరాళకుంతలా.

చ॥ అనవిని మానినీతిలక మప్పుడు మేయరదోఁప నిక్కి వీ।
డిన కచపంక్తిఁ బల్మఱు ముడిన్వడద్రోఁప్రుచుఁ జైచెఱఁగు గ్ర।
క్కునఁ జనుదోయిఁ జేర్చుచు మొగంబున లేఁ జెమరంకురింప జం।
కెన నెఱచూపుచూచి పలికెం జలితాధర పల్లవాగ్రయై॥

ఉ॥ ఈ నయగారపుం బ్రియము లీపస లీమొగమిచ్చమాటలే।
లా నిను నమ్మియుండిన ఫలంబిదె తోడ నెకర్గె నీకు నీ।
యానసుమీ ననుం జెనకి యారడివెట్టిన నవ్వవారలం।
గాన వెఱుంగునే పసులకాపరి భావజమర్మకర్మముల్॥

ఉ॥ ఇంకిటు నిన్ను నమ్మ ననునేమిటికిం గెరలించె దెంతయుం।
బొంకము గాని యీవలని బొంకులు మానవిగావు రుక్మిణీ।
పంకజపత్రనేత్రకును బ్రాణపదంబులుగాన వల్లవీ।
కింకర చాలుఁజాలు నడకింపకు నింపకు లేనికూరుముల్॥

ఉ॥ గట్టివచేతలుం జసలుఁ గల్లఁదనంబులు నీవుపుట్టఁగాఁ।
బుట్టిన వెందులేని పలుఁబోకలమాయలు నీకువెన్నతోఁ।
జెట్టిన వా వెఱింగియును జేలఁదనంబున నిన్ను నమ్మి నా।
గుట్టును జేజము న్మిగులఁ గోల్పడిపోయితి నేమిచేయుదున్॥

చ॥ మునిపతివచ్చి పూవొసఁగి మోదముతోడ భవత్ప్రియాంగనన్।
వినుతియొనర్పఁగా వినినవీనుల మాచవిగానిమాటలున్।
వింవలసెంగదా యిపుడు నీకిటువచ్చుట పారిజాత వా।
సనఁ బ్రకటించినాకు నెకసక్కెము చేయనకాదె చెప్పుమా॥

క॥ మానంబెతోడవు సతులకు। మానమె ప్రాణాధికంబు మానమఖిల స।
న్మానములకు మూలంబగు। మానరహితమైన బ్రదుకు మానిని కేలా॥

ఈపద్యములను విన్నపిమ్మట లోకమున భార్యాభర్తలలో నిట్టి వినోదము జరగుట స్వాభావికము కాదనియెంచి రాజిది స్వభావవిరుద్ధమని పలికెనఁట! కవి యప్పుడేమియుఁ బ్రత్యుత్తరమియ్యక యూరకుండెనఁట! అటుపిమ్మటఁ గొన్నిదినములకే రాజు ప్రణయకలహము సంభవించినప్పుడు భార్యవలనఁ దనకు నిట్టిగౌరవమే సంప్రాప్తము కాఁగా కామావేశ పరవశుఁడయి యానందించి వెంటనే సభకువచ్చి పుస్తకములో నెల్ల నీభాగమే మిగుల స్వభావసిద్ధముగా నున్నదని శ్లాఘించెనఁట! ఈకథనే కొందఱింకొకవిధముగా మార్చి పొఱయలుకలో నొషలు తెలియక భార్య తన శిరస్సును వామపాదముతో నలంకరింపఁగాఁ గోపించి రాజు భార్యతో సహశయ్యాసంభాషణములు మానివేసెననియు, కవి యాసంగతి తెలిసికొని యాదంపతులను మరలఁ గలుపుటకయి యీగ్రంథమును జేసి వినిపింపఁగా రాజు బుద్ధితెచ్చుకొని కృష్ణునంతటివానికే యట్టి యవస్థ తటస్థించినప్పుడు తనకేమిలెక్కయని మరల భార్యతోఁ గూడెననియు, చెప్పుచున్నారు.

ఈకవియొక్క దాతృత్వమునుగూర్చి యొకకథ గలదు. ఇతఁడు పారిజాతాపహరణమును రాజున కంకితము చేసినప్పుడు రాజు చతురంతయూన మహాగ్రహారములును మణికుండలములును బహుమానము చేసెను. ఆ యమూల్య మణికుండలములను ధరించి తిమ్మన వాకిటఁ గూరుచుండియుండఁగా నొకభట్టువచ్చి యాతని కవనవైపుణి నిట్లు స్తుతించెనఁట!

క॥ మాకొలఁది జానపదులకె। నీకవితారీతి? యబ్బునే కూపనట।
ద్భేకములకు గగనధునీ। శీకరములచెమ్మ? నందిసింగయతిమ్మా!॥

స్తుతింపఁగానే యతఁడు తనయొద్ద నప్పుడు మఱేవియు నమూల్యవస్తువు లేకపోవుటచేత వెంటనే తన చెవినున్న యమూల్యరత్నకుండల మొకటి యాభట్టుకవి కిచ్చెనఁట! మఱునాఁడు తిమ్మకవి యొంటిచెవికుండలముతోనే రాజాస్థానమునకుఁ బోయి యుండఁగా నచ్చటికి కాభట్టుకవియు వచ్చెనఁట! అప్పుడు ప్రస్తావవశమున రాజా కుండలదాన వృత్తాంతమును భట్టు చెప్పిన పద్యమును విని,

క॥ మాకొలఁది జానపదులకె। నీకవితారీతి? యబ్బ్యనే కూపనటు।
  ద్భేకములకు నాకధునీ। శీకరముల చెమ్మ? నంది సింగయతిమ్మా!॥

అని 'గగన' యనుటకు మాఱుగా 'నాక' యని యుండినచో మఱింత సరసముగా నుండు నని సెలవిచ్చెనఁట! అప్పుడా పద్దెమునకు వన్నె దెచ్చితిరని చెప్పి తన చెవికుండలము ను బట్టుకవియు, తన చెవికుండలమును తిమ్మకవియు, రాజుముందఱఁ బెట్టి సమర్పించి రఁట! రాజు వారి యౌదార్యమునకును సరసత్వమునకును మెచ్చి యిరువురకును నర్హ బహుమతులు చేసి సత్కరించి పంపెనఁట!

రాయల యాస్థానమునందుఁ గొంతకాల మొకబట్టుకవి ప్రబలుఁడుగానుండి యితరకవులను సరకుగొనక యవమానించుచుండఁగా పెద్దనాది కవులందఱును గూడి యొకనాఁడు తిమ్మకవి వాకిటఁ గూరుచుండి యాలోచించుచుండిరనియు, అప్పుడా బట్టామార్గమునఁ బోవుచు వారినిజూచి వారికి వినఁబడునట్లుగాఁ దన భటుఁడైన మాధవునితో

క॥ వాకిటి కావలి తిమ్మని। వాకిటి కవికోటి మాధవాకిటికోటే।

అనిపలికి పరిహసించెననియు, అదివిని కుపితుఁడయి యాంధ్రకవితా పితామహుఁ డైన యల్లసాని పెద్దన

క॥ ప్రాకృత సంస్కృత ఘుర్ఘుర। మూకీకృత కుకవితుంగ ముస్తాతతికిన్।
  వాకిటికావలి తిమ్మన। వాకిటి కవికోటి మాధవాకిటికోటే॥

అని పద్యమును బూరింపఁగా బట్టుకవి సిగ్గుపడి తలవంచుకొని పోయెననియు, ఒక కథను జెప్పుచున్నారు. వాకిటికావలితిమ్మన నంది తిమ్మన్నకాఁడనియు, అతఁడు రాజునొద్ద సేనాధిపతిగానుండి దుర్గసంరక్షణము చేయుచుండు మఱియొక తిమ్మన యనియు, అతఁ డొకనాఁడు రాజభవనము వాకిట రాజిచ్చిన యమూల్య వస్త్ర మును గప్పుకొని కావలికాచుచుండఁగా రాజదర్శనార్థము లోపలికిఁ బోవుటకయి యచ్చటికి కల్లసాని పెద్దనయు, ముక్కుతిమ్మనయు, బట్టుమూర్తియు, తెనాలి రామ కృష్ణుఁడును వచ్చి యాతనినిజూచి వారిలోఁ బెద్దన మొదట

క॥ వాకిటి కావలి తిమ్మా!

అని పద్యము నారంభించి లోపలికిఁ బోయెననియు, అటుపిమ్మట నంది తిమ్మన

  ప్రాకటముగ సుకవివరుల పాలిటి సొమ్మా!

అని రెండవచరణమును పూరించి లోనికిఁ జనియెననియు, తరువాత బట్టుమూర్తి

  నీకిదె పద్యముగొమ్మా!

అని పలికి లోపలి కరిగెననియు, కపటవికటకవియైన రామకృష్ణుఁడు

  నాకీపచ్చడమె చాలు నయమున నిమ్మా॥

అని పద్యము పూర్తిచేయఁగా నతఁడు వెంటనే తన పచ్చడమును రామకృష్ణునిమీఁద వైచెననియు, రాజావార్తవిని యాతని సాహసౌదార్యములకు మెచ్చి గొప్పబహుమాన మిచ్చెననియు, ఇంకొక కథను జెప్పుచున్నారు. ఇటువంటి కథలనేకములున్నవి. ఒకనాఁడు రాయలవారాస్థానమునఁ గొలువుండి తనపార్శ్వములనున్న తిమ్మన్నను పెద్దన్నను భట్టుమూర్తిని జూచి వరుసగాఁ దామరాకులోని నీటిబొట్టును కుక్కుటమును వరాహమును దిరస్కరించుచుఁ బద్యములను జెప్పుఁడని వేడఁగా వారాశుకవిత్వముగా నీమూఁడుపద్యములను జెప్పిరఁట—

ఉ॥ స్థానవిశేషమాత్రమునఁ దామరపాకున నీరుబొట్టు నిం
పూనిన మౌక్తికంబనుచుఁ బోల్చినమాత్రనె గర్వమేటికిన్
మానవతీశిఖామణుల మాలికలందును గూర్పవత్తువో
కానుకలియ్యవత్తువొ వికాసముఁ దెత్తువొ మేలు దెత్తువో॥—ముక్కు తిమ్మన.

శా॥ రంతుల్మానుము కుక్కుటాధమ దరిద్రక్షుద్రశూద్రాంగణ
ప్రాంతోలూఖల మూలతండుల కణగ్రాసంబుచేఁ గ్రొవ్వి దు
ర్దాంతాఖిల విశేషభీషణ ఘణాంతర్మాంస సంతోషిత
స్వాంతుండైన ఖగేంద్రుకట్టెదుట నీజంఝాటముల్సాగునే॥— పెద్దన్న.

ఉ॥ తక్కక నేల ముట్టెగొని త్రవ్వఁగ నేర్తువటంచుఁ దాకు తా
వొక్కటి జాతియంచు మద మొందకు బుద్ధిని వెఱ్ఱిపంది నీ
వెక్కడ యాదిఘోణియన నెక్కడ సద్రి సముద్ర సర్గ దు
ర్భుక్కుతలంబు నొక్కయరపంటనె మింటికి నెత్తనేర్తువే॥— భట్టుమూర్తి.

ఈ తిమ్మకవి కవిత్వము శ్రుతికటువుగాక యర్థగాంభీర్యమును పదలాలిత్యమును గలదయి సలక్షణమయినదిగా నున్నది. ఈయన శయ్యాలాలిత్యమును జూపుటకుఁ బూర్వోదాహృతములైన పద్యములే చాలియున్నను పారిజాతాపహరణములోని మఱికొన్ని పద్యములనుగూడ నిందుఁ బొందుపఱుచుచున్నాను.—

చ॥ అతుల మహానుభావమని యవ్విరిదానొకపెద్దచేసి య
చ్యుతునకు నిచ్చకంబాడవ నూడిడయిచ్చిన నిచ్చెఁగాక తా
నతఁడు ప్రియంబు గల్గునెడ కర్పణచేసినఁ జేసెఁగాక యీ
మతకరి వేలుపుందపసి మమ్ముఁదలంపఁగనేల యచ్చటన్॥—అ. ౧.

ఉ॥ ఓచెలి శౌరికిచ్చెనఁట యొక్క లతాంతముఁ దెచ్చి నారదుం
డాచపలాక్షి కిచ్చెనఁట యాతఁడు నవ్విరి యిట్టిమాటలా
హా చెవుల న్వినంబడియెఁ బ్రాణముఁ దాల్చెద మేననింతగా
నోఁచితి నింకనెట్టివి కనుంగొననెమ్మెయి నున్నదాననో॥ అ. ౧.

చ॥ అరదము నెక్కి కేతనపటాంచల చంచలమైన తాల్మితోఁ
దురగజవంబు మున్గడవఁ ద్రోచి కడంగెడు తత్తరంబుతోఁ
దిరిగెడు బండికండ్లఁ గదిసెన్ భ్రమియించు మనంబుతోడ నా
హరి చనుదెంచె సత్యసముదంచిత కాంచన సౌధవీధికిన్॥— ఆ. ౧.
మ॥ ఎలదేఁటుల్ తమ వాలుఁగన్గవలపై నిందీవరభ్రాంతిచే
మెలఁగం జేరలఁ గప్పకోనలవి గామిం జీఁదఱంజెంది యు
చ్చలఁగాంక్షించిరి నిర్మిమేష జలజాస్యల్మానుషత్వంబు ల
య్యళి భీతి న్మనశిక్షితాక్షియగు సత్యాకాంత సీక్షించుచున్॥— ఆ. ౪.
ఉ॥ తానలె పారిజాత వసుధారుహమున్ గొనిపోవువాఁడు క
న్గానఁడు యాదవుండనుచుఁ గన్నులువేయును జేవురింపనై
శ్వానర ధర్మ దైత్యవరవారిధి పానిలయక్షనాయకే
శానుల దిక్కుచూచి కులిశంబు కరంబునఁ బూన్చిపట్టెనన్॥—ఆ. ౪.
ఉ॥ సొమ్మన నెద్దియేననఁగ సొమ్మునకెవ్వఁడఁ గర్తవీవు నీ
సొమ్మఖిలప్రపంచమును శూరకులంబు నలంకరించు నీ
వమ్మహినుండు నంతకు ననన్యదురాపము పారిజాత భూ
జమ్మును నుండనన్న వికసన్ముఖుఁడై హరి వీడుకొల్పుచున్॥—ఆ. ౫.

ధూ ర్జ టి క వి.

ఇతఁడు పాకనాటి యారువేల నియోగి బ్రాహ్మణుఁడు; భరద్వాజగోత్రుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; కాళహస్తిపుర నిలయుఁడు; శివభక్తుఁడు. ఈతఁడు కృష్ణదేవరాయల కాలములో నున్నందున దాదాపుగా ౧౫౨౦-౩౦వ సంవత్సర ప్రాంతములం దున్నవాఁడని చెప్పవచ్చును. ఇతఁడు కాళహస్తి మాహాత్మ్యమును నాలుగాశ్వాసములుగల పుస్తకమును రచించి, కాళహస్తీశ్వరున కంకితము చేసెను. ఈయన కవనము సలక్షణమయి మిక్కిలి మధురముగా నుండును. ఈతని కవిత్వ మాధుర్యమున కాశ్చర్యపడి కృష్ణదేవరాయ లొకనాఁడు సభలోఁ గూరుచుండి తన యాస్థానకవులకు

చ॥ స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కుల కేలకల్గెనో
యతులిత మాధురీమహిమ—

అని సమస్యయిచ్చినట్లును వారిలో నొకరు తెనాలి రామలింగకవి సమస్యాపూరణము చేసినట్లును చెప్పుచున్నారు.

చ॥ స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కులకేలకల్గెనో।
యతులిత మాధురీమహిమ? హా తెలిసెన్ భువనైకమోహనో।
ద్ధత సుకుమార వారవనితా జనతా ఘనతాపహారి సం।
తత మధురాధరోదిత సుధారసధారలు గ్రోలుటంజుమీ॥

ఈపద్యమును బట్టిచూడఁగా ధూర్జటికవి సంతత వేశ్యాప్రియుఁడయిన రసికపురుషుఁడయినట్టు కనుపట్టుచున్నాఁడు. అట్టి యఖండ శివపూజా ధురంధరుఁడైన భక్తాగ్రేసరుని నిట్టిజారత్వదోష మేలవిడువకుండెనో యూహింపఁ జాలకున్నాము. మనదేశముయొక్క దౌర్భాగ్యముచేతఁ జిరకాలమునుండి యిచ్చట విశుద్ధచరిత్రము మతమునుండి విడిపోయినది. ఎట్టి దుశ్చరిత్రము గలవాఁడయినను విభూతి రుద్రాక్షలు మొదలయిన బాహ్యచిహ్నములను ధరించినమాత్రమున భక్తాగ్రేసరుఁడుగాఁ బరిగణింపఁబడుచున్నాఁడు. అయినను క్రమక్రమముగా నిప్పుడిప్పుడు మతమునకు సత్ప్రవర్తన మావశ్యకమన్న సత్యము జనులమనస్సులలో నాటుకొనుచున్నందున కొంతయు సంతసిల్లవలసియున్నది. ఈమహాకవియొక్క కవితాధార తెలియుటకయి కాళహస్తి మాహాత్మ్యములోని కొన్నిపద్యముల నిందుదాహరించుచున్నాను—

చ॥ అమితములైన జంతువుల కక్కడ నుత్తమ మధ్యమాధమ।
త్వము లరయంగఁగాన మపవర్గరమాసతిఁ బెండ్లియాడుచో।
సమతయె కాని తత్పురము సాటిగ నన్యపురంబు లెన్నఁగా।
నమరునటన్న హస్తిమశకాంతర మంతియు వాసిచూచినన్॥ ఆ. ౧.

చ॥ పరిచితబంధనైపుణి నపారకళాను భవప్రసక్తి నా।
దర సవివేకసంపద సదా శుకవాక్య సుధానుభూతి మో।
హరహితవృత్తిఁ బ్రస్ఫురదనంగ రహస్యవిచారబుద్ధి న।
ప్పురమునఁ గామినీజనులు పొల్తురు యోగిజనంబు పోలికన్॥ ఆ. ౧.

శా॥ ఆవేశం బురపల్లవప్రకర నేత్రానందబాష్పాంబుధా।
రావర్షాగమ చంచలాలతిక దుర్వారప్రసూనాస్త్ర తే।
జో వైశ్వానరసామిధేని రశనా సూత్రస్థిత స్వర్ణపే।
టీ విన్యస్త కపర్ది యొక్కకలకంఠీరత్న మేతెంచుడున్॥ ఆ. ౧.

మ॥ ప్రణుతుల్చేయుచుఁ గాంచెఁ గుంభజుఁడు లోపాముద్రతోఁగూడి ద।
క్షిణకైలాసము నంబికాహరకృత శ్రీపాదుకాన్యాసమున్।
మణిమంత్రౌషధవాసమున్ భవమహామాయావిపర్యాసమున్।
గణనాతీత నటీవిలాసము సమగ్రశ్రీ సముల్లాసమున్॥

చ॥ పులులు కురంగముల్ కరటిపోతము లేదులు మన్నుఁబిళ్ళు దు।
ప్పులు కణఁతుల్ కటుల్ చెవులపోతులు కొర్నవగండ్లు భల్లుకం।
బులు చమరీమృగంబు లెలుబోతులు కస్తురిపిల్లులాదిగాఁ।
గల మృగరాజిఁ బెక్కువిహగంబులఁ గానుకలంపెఁ దండ్రికిన్. ఆ. ౩.

మాదయ్యగారి మల్లన్న.

ఈతఁడుకూడ కృష్ణరాయని కాలములోనున్న లాక్షణికుఁడయిన కవులలో నొకఁడు. అదివఱకు మల్లన్నయని మఱియొకకవి యుండియుండుటచేత నితనిని తండ్రిపేరుతోఁగూడఁ జేర్చి మాదయ్యగారి మల్లన్నయని చెప్పుదురు. ఇతఁడు శైవబ్రాహ్మణుఁడు. కొండవీటిపుర నివాసుఁడు. ఈతనికిఁ బూర్వమునందుండి యేకాదశీ మాహాత్మ్యమను నామాంతరముగల రుక్మాంగదచరిత్రమును రచియించిన మల్లన ప్రౌఢకవి మల్లన్న యనఁబడును. మాదయ్యగారి మల్లన రాజశేఖరచరిత్రమను గ్రంథమును యౌవనారంభదశయందే రచియించెనఁట! ఈ రాజశేఖరచరిత్రము కృష్ణదేవరాయలమంత్రియైన సాళువ తిమ్మరాజుయొక్క యల్లుఁడైన నంద్యాల యప్పయ్య కంకితము చేయఁబడినది. ఈకవి కృష్ణరాయల యనంతరముకూడ జీవించియుండుటచేత నించుమించుగా హూణశకము ౧౫౭౦వ సంవత్సర ప్రాంతమువఱకును బ్రతికియుండెనని చెప్పవచ్చును. ఈకవి చరిత్రమునుగూర్చి మఱియేమియుఁ దెలియకపోవుటచేత రాజశేఖరచరిత్రమునుండి కొన్నిపద్యముల నుదాహరించుచు విరమించుచున్నాను.—

ఉ॥ చొచ్చినఁ బోకపోకమనుచున్ నృపకేసరి తేరుడిగ్గి సీ।
వెచ్చటికేగిన న్విడుతునే పటుబాణ పరంపరాహతిన్।
బచ్చడిచేయువాఁడనని ఫాలనటద్భ్రుకుటీకరాళుఁడై।
యిచ్చనొకింతయేని చలియింపక తద్బిలవీధి దూరఁగన్॥

ఉ॥ సాహసికాగ్రగామి నృపసత్తముఁ డట్లు తదీయఘోర మా।
యాహమికల్ హరింపుచు నిరంకుశవిక్రమకేళిఁ జూప ను।
త్సాహముదక్కి యాత్మపురి చక్కటినొప్పెడు కాళికా।
గేహముచొచ్చి తద్దనుజకీటము పాటిలు భీతిఁ బెంపునన్॥

మ॥ కలమాన్నంబు ఘృతంబుఁ బాయసము శాకవ్రాతము ల్పిండివం।
టలుఁ బాల్తేనియ జున్నువెన్నయుడి యానాలు క్రొవ్వేర ల్పక్రొవ్వేరల్।

ఫలము ల్పానకము ల్పాయసము లంబళ్ళ్యూరుఁ బిండ్లూరుఁగా।
యలు బజ్జుల్దధి పిండఖండములు నందావిర్భవించె న్వెసన్॥
శా॥ కేళీకాంచన సౌధవీథికల చక్కిన్ దొట్లలోఁ బెట్టి యో।
ప్రాలేయాచల కన్యకాధవ కృపాపారంగతా నిద్రవో।
వేలావణ్య పయోనిధీ యనుచు నావిర్భూత మోదంబుతో।
జోలల్పాడుదు రక్కుమారకునకున్ శుద్ధాంతకాంతామణుల్॥
ఉ॥ రాహువుఁగాను నిన్నరగ రాచిన శూలినిగాను సీతను।
ద్రోహము చేసినట్టి యలరోహిణి తండ్రినిగాను దజ్జగ।
న్మోహిని నీలనీలకచ ముద్దుల చక్కరబొమ్మఁ గూర్పక।
యో హరిణాంక తావక మయూఖముఖంబుల నేచ నేటికిన్॥

తాళ్ళపాక చినన్న.

అష్టమహిషీ కళ్యాణమను ద్విపదకావ్యమును రచియించిన యీకవి కృష్ణదేవరాయల కాలమునం దున్నవాఁడు.

క॥ చిన్నన్న ద్విపద కెరఁగును। బన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెరఁగున్॥
మిన్నంది మొరసె నరసింగన్న కవిత్వంబు పద్యగద్యశ్రేణిన్.

అని యప్పకవి తెనాలి రామకృష్ణమ్మ చెప్పినట్లుగా నుదాహరించిన పద్యమువలన నితఁడు ద్విపదను నిర్దుష్టముగాను మనోహరముగాను రచియించినట్టు కనుపట్టుచున్నది. లక్షణగ్రంథములయం దుదాహరింపఁబడిన చిన్నముక్కలు దక్క నీతని పుస్తకము నాకు లభింపలేదు. ఈక్రింది రెండుపంక్తులు నప్పకవీయమునం దుదాహరింపఁబడియున్నవి—

ఇంతుల మేల్బంతి యిడిన సేవంతి.
బంతిచేదోయి నుపాయనమిచ్చి—అష్టమహిషీకళ్యాణము.

రంగరాట్ఛందమునం దీక్రిందిపంక్తు లుదాహరింపఁబడినవి—

ఉన్నాఁడుతడవుగా నున్నాఁడతండు
మన్నాఁడు మమ్ముఁ బెమ్మన్నాఁడటన్న—అష్టమహిషీకళ్యాణము.

సంకుసాల నృసింహకవి.

ఇతఁడు కవికర్ణరసాయనమను మాంధాతృచరిత్రమును రచించిన మహాకవి.

ఈకవి కృష్ణదేవరాయని కాలమునందుండె ననుటనుగూర్చి యొకకథగలదు. దాని నిచ్చట సంక్షేపించి చెప్పుచున్నాను. పెద్దన్న మనుచరిత్రమును రచించిన తరువాత నృసింహకవికష్టపడి కవికర్ణరసాయనముఁ జేసి, దానిని కృష్ణదేవరాయనికంకితముచే యఁదలఁచి, విజయనగరమునకువచ్చి తదాస్థానకవియైనపెద్దన్ననుదర్శించి,తనగ్రంథ ము నామూలాగ్రముగా నాతనికివినిపించి, రాజదర్శనము చేయింపవలెనని వేఁడె నఁట! ఆంధ్రకవితాపితామహుఁ డాగ్రంథచమత్కారమున కద్భుతపడి, అట్టిగ్రంథమును రాజునకుఁ జూపినయెడలఁ దన మనుచరిత్రముమీఁది గౌరవము తగ్గునని యెంచి, ఈర్ష్యచేత నాతనికి రాజదర్శనముకానియ్యక 'యిదిగో అదిగో' అని చిరకాలము గడపి యూరకపంపివేసెనఁట! అతఁడు రాజాస్థానమున లాభప్రాప్తి లేకపోఁగా మీఁదుమిక్కిలి తనవెంటఁదెచ్చుకొన్న కాసువీసములను సహితమువ్యయ పెట్టుకొని, దినభుక్తికి జరగక తనపుస్తకములోని కొన్నిపద్యములను విక్రయింప వలసినవాఁడయి, తుదకు విసిగి రాజులనుదూషించుచు లేచిపోయి తనగ్రంథమును శ్రీరంగనాథున కంకితముచేసి కృతార్థుఁడయ్యెనఁట! అప్పుడు విక్రయింపఁబడినపద్యములలో నొకటి రెండెట్లో కృష్ణదేవరాయలకూఁతురైన మోహనాంగిచేతిలోఁబడె నఁట! కృష్ణరాయనికి మహావిదుషియైన మోహనాంగియను కూఁతురుగలదనియు, ఆమెయనుపమాన సాహిత్యముకలదయి మారీచిపరిణయమను శృంగార ప్రబంధమును రచియించెననియు, ఆమెయే రామరాజు భార్యయనియు, కొందఱువ్రాసియున్నారు. ఆగ్రంథము నాకు లభించినదికాదు. రామరాజుభార్యపేరు తిరుమలాంబ. అయినను తిరుమలాంబకు మోహనాంగియను నామాంతరముండిన నుండియుండ వచ్చును. ఆచిన్నదియొక్కనాఁడు తండ్రితో చతురంగమాడుచు, తనబలములోని బంటొకటి మంత్రియొక్కయు నేనుఁగుయొక్కయు పగచేత తొలఁగవలసి వచ్చి నప్పుడు "ఉద్ధతులమధ్యమునఁ బేదకుండఁదరమె" యని చదివెనఁట! అదివిని రాజు పద్యమంతయుఁ జదువుమని పుత్రినడుగఁగా నామె కవికర్ణరసాయనములోని మూఁడవయాశ్వాసమునందలి యాపద్యమునిట్లు చదివెనఁట—

గీ॥ ఒత్తుకొనివచ్చు కటి కుచోద్వృత్తిఁ జూచి
తరుణి తనుమధ్య మెచటికో తలఁగిపోయె;
నుండెనేనియుఁ గనఁబడకున్నె యహహ!
యుద్ధతుల మధ్యమునఁ బేదకుండఁదరమె?

అప్పుడు రాజా పద్యముయొక్క చమత్కృతి కానందించి యెక్కడిదని యడిగితెలిసికొని పెద్దన్నచేసిన మోసమునెఱిఁగి ఖేదపడెనఁట! [సశేషము.]

సూర్యశతకము. (౨౦౦-పుట శేషము.)

చ॥ ఉదయగిరి ప్రశేఖరత నొప్పుచు నించుక మున్న, దిక్కుల।
న్నదతులు రోచనాంబువులు చూఱగఁ బూసికొనంగఁ జల్లెనా।
బొదలుచుఁ, జక్కవల్మరులు ముచ్చటఁ దెచ్చన చంచలాక్షులం।
జదురుఁగఁ గోల్వఁ బొల్చు దివసప్రభురశ్ములు మీకు మేలిడున్॥ ౧౨॥

స్ర॥ ఏకంజ్యోతి, ర్ద్వౌశౌ ద్వే, త్రిజగతి, గదితా న్యబ్జజాస్యై శ్చతుర్భి।
ర్భూతానాం పంచమంయాన్య, లమృతుషుతథా షట్సు నానావిధాని।
యుష్మాకం తానిసప్త త్రిదశమునినుతా, న్యష్టదిగ్భాంజి, భానో।
ర్యాంతిప్రాహ్ణేనవత్వం, దశ, దధతుశివం దీధితీనాం శతాని॥ ౧౩॥

మ॥ వెలుగొక్కం డిరుగన్ను ముజ్జగమున న్విధ్యాస్యము ల్నాల్గను।
న్బలుభూతమ్ముల నేవి రైదవదియు, న్పల్జాడలై నారుకా।
రుల, మెచ్చన్పతమౌను లెన్మిదిదెస లొర్ధించుఁ బొత్తర్నవ।
ఖ్యలుగాంచు న్పదినూఱులారవి మయూఖమ్ము ల్మిముం బ్రోచెడున్॥ ౧౩॥

స్ర॥ ఆవృత్తిభ్రాంతవిశ్వా శ్శ్రమమివదధత శ్శోషిణః స్వోష్మణేవ।
గ్రీష్మే దావాగ్నితప్తా ఇవరసమసకృ ద్యేధరిత్ర్యాధయంతి।
తేప్రావృష్యాత్తపానాతిశయ రుజ ఇవో ద్వాంతతోయాహిమర్తా।
మార్తాండస్యాప్రచండా శ్చిరమశుభభిదే భీశవోవోభవంతు॥ ౧౪॥

మ॥ పలుమార్విశ్వము సంచరింప నలఁతల్వాటిల్లెనో, సోష్మ, శో।
షిలెనో, వేసఁగిఁగ్రాగెనో యెరగలి, న్నిత్యాంబువు ద్రావి, వా।
నలఁ బానాతిశయామయమ్మునన్, వాంతాంబుల్, హిమార్తోపమ।
మ్ముల, చండమ్ములు, భాన్వభీశుల శుభమ్ము ల్వ్రేల్చు మీకెప్పుడున్॥ ౧౪॥

స్ర॥ తన్వానాదిగ్వధూనాం సమధికమధురా లోకరమ్యామవస్థా।
మారూఢప్రౌఢిలేశో త్కలిత కపిలిమా లంకృతిః కేవలైవ।
ఉజ్జృంభాంభోజనేత్ర ద్యుతినిదినముఖే కించిదుద్భిద్యమానా।
శ్మశ్రుశ్రేణీవభాసాం దిశతు దశశతీ శర్మఘర్మత్విషోవః॥ ౧౫॥

చ॥ నుసువిరి దమ్మికన్నిగి వినూతనమౌ దినవక్త్రసీమ నూ।
గన నొకయించుకంత గనసై, మఱికొంచెము ప్రౌఢిరాగిరం।

---

౧౨. రోచన=గోరోచనము. మరులు=వలపు.

౧౩. విధి=బ్రహ్మ. బలుభూతమ్ములు=మహాభూతములు. పల్జాడలు=వివిధములు. నవాఖ్యలు=నూతనకాంతులు. తొమ్మిది లెక్కలు.

౧౪. ఎరగలి కార్చిచ్చు. వాంత=వెడలింపఁబడిన, కక్కఁబడిన. అభీశులు=కిరణములు.

గనువుపడ స్వాంగదరి, యంతనె దిగ్రమణీ దృగుత్సవం।
బొనరుచు ముద్దుమీసలన నుష్ణకరాంశులు మిమ్ముఁ బ్రోచుతన్॥ ౧౫॥

స్ర॥ మాళిందోర్తైష మోషీ ద్యుతిమిత వృషభాం కేయ శ్యంకి నేవ।
ప్రత్యగ్రోద్ఘాటితాంభో రుహకుహరగుహా సుస్థితే నేవ ధాత్రా।
కృష్ణేన ధ్వాంతకృష్ణ స్వతనుపరిభవ త్రస్నునేవ స్తుతోలం।
త్రాణా యస్తాత్తనీయా నపి తిమిరరిపో స్స్విషా ముద్గమోవః॥ ౧౬॥

చ॥ తంనెల కాంతిరము ప్పలక, తకున్నాయంచు వృషధ్వజుండు, పెం।
దలకడ విచ్చుదమ్మి ములు సద్మ, సుఖస్థితి నో విధాత, యి।
ర్లు, లలి జయించుమేని పుయిలోటకు నోడిన యట్లు కృష్ణుఁడు,।
స్బలు వినుతుల్పొనర్చు తనుభానునిభానులు పెంపొనర్చుతన్॥ ౧౬॥

స్ర॥ విస్తీర్ణం వ్యోమ దీర్ఘా స్సపది దశదిశో వ్యస్తవేలాంభసోబ్ధి।
ర్కుర్వద్భిర్దృశ్యమానాం నగనగరనగా భోగపృథ్వీంచ పృథ్వీమ్।
పద్మి న్యుచ్ఛ్వాసయస్యా లైరైయె రుపసిజగదపి ధ్వ సయిత్వా తమిస్రా।
ముస్రావిస్రావయంతు ప్రుతమ నభిమతం తే సహస్రత్విషో వః॥ ౧౭॥

చ॥ విరివిబయల్, ద్దిసన్నదుద, వేలజలంబులువీడ నంబుధు।
ల్తరునగరా పనీధర లతావిపులన్విపుల, న్సరోజిని।
న్నరుల ప్రబుద్ధుల, న్దమను నష్టముగా నొనరించు నే యహా,।
తరణి ఘృణు ల్దటాలున హతంబొనరించుత మీయనిష్టముల్॥ ౧౭॥

స్ర॥ అస్తవ్యస్తత్వశూన్యో నిజరుచిరనిశా నశ్వరః కర్తుమీశో।
విశ్వం వేశ్మేవ దీపః ప్రతిహతతిమిరం యః ప్రదేశస్థితోపి।
దిక్కాలాపేక్షయాసౌ త్రిభువనమటతస్తిగ్మభానోర్నవాఖ్యాం।
యాతశ్శాతక్రతవ్యాం దిశిదిశతుశివం సోర్చిషా ముద్గమోవః॥ ౧౮॥

చ॥ హతతిమిరమ్ము విశ్వము గృహమ్ము ప్రదీపము వోలె నేకతః।
స్థితి నొనర్చు నేది, పరదిక్కృతి సంగతి హీనము న్నిజో।

౧౫. జిగి=కాంతి. (దిన) వక్త్రము=ప్రాతఃకాలము, మొగమును.

౧౬. తనుభానునిభానులు=బాలసూర్యకరణములు.

౧౭. వేలన్=తీరమున. విపుల=భూమి, విశాలమును. ప్రబుద్ధులు= వికసి
నది, మేల్కొన్నవారును.

౧౮. వాసరాహతము=పగలు పొనుఁగుపడనిది.

త్థిత రుచి, వాసరాహతము, దిక్పురుచేచ్ఛ, జగత్త్రయాటన।
ప్రతిరవి పాగ్నివాఖ్య ఘృణివర్గము మీకది ముక్తిమార్గమా॥ ౧౮॥

స్ర॥ మాంగాన్మ్లాసీన్మృణాళీ మృదురితిదయయే వాప్రవిష్టో హిలోకం।
లోకాలోకస్యపార్శ్వం ప్రతపతినపరం యస్తదాఖ్యార్థమేవ।
ఊర్ధ్వం బ్రహ్మాండఖండస్ఫుటనభయపరిత్యక్తదైర్ఘ్యో ద్యుసీమ్నః।
స్వేచ్ఛావశ్యావకాశావధిరవతుసవస్తాపనో రోచిరోఘః॥ ౧౯॥

మ॥ వసివాళ్ళోదు బిసాభమంచుదయనో, పాతాళిలోకంబు, చే।
రసమర్థ బగునంచు నే పరము లోకాలోక భూభృత్తటి।
న్వసనూర్ధ్వాబ్జజ భాండఖండదళనావేగంబునన్డొగ్గస్థలి।
న్వాసగంగాంచ జొరకెందు నేగు రవిరుక్పూరంబు మేల్మికిడుఁగా॥ ౧౯॥

స్ర॥ అశ్యామః కాలఏకో నభవతిభువనాం తో౽పి వీతేంధకారే।
సద్యః ప్రాలేయపాదో నవిలయమచల శ్చంద్రమా అప్యవాప్తః।
బంధస్సిద్ధాంజలీనాం నహికుముదవన స్యాపియత్రోజ్జిహానే।
తత్ప్రాతః ప్రేక్షణీయం దిశతుదినపతే ర్ధామకామాదికంవః॥ ౨౦॥

మ॥ జగదాప్తోద్గతియేది, వేకువను దృశ్యం బై యురుల్లోలనా।
జగమశ్యామము, కాలము, న్విలయు ల్పొంగనుండు శీతాద్రియుఁగా।
దగసిద్ధాంజలు లుత్పలంబులును బంధంబొందెడు న్దక్షణం।
బగు ధర్మార్థసుఖాపవర్గములు మీకాకాంతిఁ జింతించుటన్॥ ౨౦॥

స్ర॥ యత్కాంతిం పంకజానాం నహరతికురుతే ప్రత్యుతాధిక్యరమ్యాం
నోధత్తే తారకాభాం తిరయతినితరా మాశుయన్నిత్యమేవ।
కర్తుం నాలంనిమేషం దివస మపిపరం యత్తదేకం త్రిలోక్యా।
శ్చక్షుస్సామాన్యచక్షు ర్విసదృశమఘభి ద్భాస్వతస్తాన్మహోవః॥ ౨౧॥

చ॥ ఎదిసరసీజకాంతి హరియింపదికం గడుమీఱఁజేయుఁ బై,।
నెదివడిగప్పగాని ధరియింపదు చుక్కఁగఁ దారకాభ, జే।
యదు నిమిషమ్మె వాసరమునంతయు జేయ నినాభ, యొక్కఁక।
న్నదియె త్రిలోకికయ్యు విపరీతము, మీకదిపాతకాంతమౌ॥ ౨౧॥

---

౧౯. లోకాలోక=లోక=చూడఁబడునదియు, అలోక=చూడఁబడనిదియు. (ఈపేరు) అసమర్థంబు=అర్థసంబంధములేనిది. ఆవేగ=భయము.
౨౦. జగదాప్తోద్గతి=సూర్యునివలనఁ వెడలుటగల. శ్యామ=నలుపు, రాత్రి. విలయ=గ్రుంకుట, కఱఁగుట. బంధ=ముక్కుట, ముకుళించుట.
౨౧. తారకా=చుక్కలు,నల్లగ్రుడ్డు. విపరీతము=విరుద్ధధర్మములుకలది.

స్ర॥ క్ష్మాంక్షేపీయఃక్షపాంభ శ్శిశిరతరతల స్పర్శతర్షాద్ద్రుతేవ।
ద్రాగాశా నేతు మాశా ద్విరదకరసరః పుష్కరాణీవ బోధం।
ప్రాతఃప్రోల్లంఘ్య విష్ణోః పదమపి కృపయేవాతివేగాద్దవీయ।
స్యుద్దామంద్యోతమానా దహతుదినపతే ర్దుర్నిమిత్తం మ్యూతిర్వః॥ ౨౨॥

మ॥ క్షమకున్బాయు హిమాంబుశీతలతల స్పర్శాశనో, దిక్కుల।
న్గమనించు న్వడిదిక్కరీట్కర తటాకప్రోల్ల సత్పుష్కరో।
ద్గమబోధార్థమొ, మీఱి విష్ణుపదము న్దవ్వేగు శీతార్త సం।
ఘముఁబోలె న్గృపనోదినేశ రుచిదుఃఖంబు ల్దొలంగించెడున్॥ ౨౨॥

స్ర॥ నోకల్పాపాయవాయో రదయరయదళ త్క్ష్మాధరస్యాపి గమ్యా।
గాఢోద్గీర్ణో జ్జ్వలశ్రీ రహనినరహితా నోతమఃకజ్జలేన।
ప్రాప్తోత్పత్తిఃపతంగా న్నపున రుపగతా మోషముష్ణత్విషో వో।
వర్తిస్సైవాన్యరూపా సుఖయతునిఖిల ద్వీపదీపస్యదీప్తిః॥ ౨౩॥

చ॥ యుగవిగమానిలమ్ము తిరమోద్దళితాచల మార్పలేద, యే।
దగుపగట న్ప్రగాఢము, తమోంజన నిత్యవియుక్తము, న్పతం।
గగతసముద్భవమ్ము, తదఖండితమూర్తి, యవర్తి, లోకదీ।
పగగన రత్నమూత్నవిభ, భవ్యముమీకది సంతరించెడున్॥ ౨౩॥

స్ర॥ నిశ్శేషాశావపూర ప్రవరగురుగుణ శ్లాఘనీయ స్వరూపా।
పర్యాప్తా నోదయాదౌ దినగమసమయో పప్లవేప్యున్నతైవ।
అత్యంతంయానభిజ్ఞా క్షణమపి తమసా సాకమేకత్రవస్తుం।
బ్రధ్నస్యేద్ధారుచిశ్చిర్వోరుచిరివరుచిర స్యాప్తయేవస్తు నోస్తు॥ ౨౪॥

మ॥ అఖిలాశాపరిపూర్తికీర్తితగుణోదారాదరార్హా, మ్మహా।
ర్సుఖమందున్దివసాంత విప్లవమునన్బొల్పొందు నభ్యున్నతి,।
న్సఖితన్నిల్వఁదమమ్ముతో నొకటనిచ్చంజెంద దింతేని, చి।
త్సుఖమల్మికు దినేశరోచి, రుచినాఁదూఁగాడసాగించెడున్॥ ౨౪॥

---

౨౨. క్షమ=భూమి. దిక్కరీట్కర..... బోధార్థమొ = దిగ్గజముల తుండము
లను కొలఁకులనొప్పు నెత్తఁబడిన యగ్రములను బయలుపెడలిన తామరల
వికసింపఁజేయుటకో. విష్ణుపదము= విష్ణుపాదము, ఆకాశము.

౨౩. విగమ=అంతము. పతంగ=సూర్యుడు, మిడుత.

౨౪. ఆశా=దిక్కులు, కోరికలు. ఉదార=గొప్ప. తమంబు=చీకటి, అజ్ఞాన
ము. చిత్=జ్ఞానము. రుచి=జ్ఞానము.

అకుండి-వ్యాసమూర్తిశాస్త్రి.

స్త్రీ హి తో ప దే శ ము. (౧౯౬-పుట శేషము.)

ఈ అన్ని హేతువుల చేతను గర్భిణిస్త్రీలు ఎక్కువ ఆహారము పుచ్చుకొనక్కర లేదు సరేకదా యెంత తక్కువగా పుచ్చుకొనిన అంత ప్రశస్తమని చెప్పవచ్చును.

కొన్నిమాసములయిన వెనుక అనగా శిశుచలనమైన తరువాత గర్భిణి స్త్రీలకు ఆకలి యెక్కువగుటయే కాక ఆరోగ్యముకూడ కలిగియుండును గనుకను గర్భస్థమయిన శిశువుకూడ ఎదుగుచు తల్లివలన ఆహారమును అపేక్షించుచుండును గనుక అప్పుడాహారము హెచ్చుగా పుచ్చుకొనవలయును. కాని బలుహారపదార్థములు మాత్రము వర్జించవలెను.

స్థూలశరీరముగల స్త్రీలయినయెడల యెంతమితాహారము పుచ్చుకొనిన అంత నయము. స్థూలశరీరిణులు ఆహారనియమము చేయనిపక్షమందు సుఖప్రసవము కాక మిగుల శ్రమపడుదురు.

బక్కపలచనివారయినయెడల ఆయిదారు మాసములయిన తరువాత, మిరపకాయలు మొదలయిన ఉష్ణోద్రేకము చేయుపదార్థములను విడిచి, మంచి బలము చేసెడు గోధుమ సంబంధము గల్గినట్టియును ఈ మొదలగు వాటిని పుచ్చుకొనుచుండవలెను. ప్రసవసమయమునకు ముందు శరీరము బలముగల్గియుండనియెడల ప్రసవకష్టమే కాకుండ శిశువుకు స్తన్యాభావముకూడ సంభవించును గనుక ఇక ౩, ౪ మాసములకు ప్రసవమగుననగా శరీరమును యుక్తాహారవిహారాముల చేతమంచి పుష్టిగల్గుదానిగాను ఆరోగ్యముకలదానిగాను చేయుటకు తగిన జాగ్రత అవశ్యముగా పుచ్చుకొనవలెను.

ని ద్ర వి ష య ము.

గర్భిణిస్త్రీలు పరుండుగది విశాలముగాను మంచిగాలివచ్చునదిగాను ఉండవలెను. గర్భిణి స్త్రీలకు గాలితగలకూడదని కొంతమంది దురభిప్రాయపడి గదులకు ఉన్నగవాక్షులు మూసివేసి బట్టలుజోడించి కప్పుకొని మరియు పండుకొనుదురు. అందువల్ల శరీరమునకు అనారోగ్యమేగాని లాభమేమియును లేదు. వర్షకాలమునందును శీతకాలమునందునుకూడ లోపలికి మంచిగాలి వ్యాపించుట ఆవశ్యకము. అందుకొరకు గవాక్షులు తెరచియుంచుకొనవలయును. శరీరమంతట గాలితగులుచు నిరంతరము పైకిబయలుదేరెడు దుష్పదార్థములను పోగొట్టుచు, ఉశ్వాసము చేయు దుర్వాయువునకు బదులుగా మంచివాయువును లోపలికిపీల్చుచు ఉండుట శరీరారోగ్యమునకు విధాయకముగనుక బట్టలుకప్పుకొని ముసుకుపెట్టుకొని పరుండుటయెంత

మాత్రము మంచిపని కాదు. దోమలబాధయున్నయెడల దోమతెరలు ఉపయోగపరుచుకొనవచ్చును. అవిఅయిన రెండుమూడు వేసికొని గాలిరాకుండ చేయరాదు.— గదిలో విశేషకాంతిగల దీపము ఉంచకూడదు. దానివలన దుర్వాయువు బయలుదేరగలదు.—మరియును పడకగది వీథికి దూరముగానుండి నిశ్శబ్దముగాను ఉండవలెను.

గర్భిణిస్త్రీలకు ఒకానొకప్పుడు రాత్రినిద్ర పట్టకపోవుట సంభవించును. తాపముగానుండును అట్టిసమయములలో, పడకకు విశేషముగా బట్టలువేసికొనకూడదు. వర్షకాల, శీతకాలములయిన కిటికీలు, సగమును వేసవికాలములోపూరాగాను తీసియుంచుకోవలెను. మలబద్ధములేకుండ ఉట్టాముదము కొంచెముపుచ్చుకొని ఆకోశమును నిర్మలముగా నుంచుకొనవలెను. విశేషహారము, బలువైనహారము పుచ్చుకొనగూడదు. కొంచెముదూరము నడిచి శరీరమునకు పరిశ్రమ కలుగచేయవలెను. ఉదయమున వేసవిలో చన్నీళ్ళతోను చలికాలములో గోరువెచ్చనినీళ్ళతోను శరీరమంతయు తుడుచుకొనవలెను. చలువచేయు పళ్ళుపుచ్చుకొనుచుండవలెను.

గర్భిణిస్త్రీలు రాత్రులు చాలసేపు మేలుకొని ఉండకూడదు. శీఘ్రముగా పరుండవలెను. పదిగంటలకు ప్రతిదినము తప్పకపండుకొనుట అభ్యాసముచేయవలెను. మరల ఉదయమున పెందలకడలేచి ఒడలుకడుగుకొనికొంచెము ప్రచారము చేసి ప్రొద్దెక్కకమునుపే ప్రాతర్భోజనము చేయవచ్చును. పిమ్మట తమకిష్టమగునటుల వ్యాయామము చేయవచ్చును. విశేషనిద్రకూడదు.

ఔషధ విషయము.

మనదేశములో గర్భిణిస్త్రీలకు భగవత్కటాక్షముచేత ఏవిధమైన జబ్బును రాకుండవలెనుగాని వచ్చినయెడల ఔషధముపుచ్చుకొనుటకు మిక్కిలి సంకోచింతురు. గర్భిణిస్త్రీలు ఏఔషధమును పుచ్చుకొనగూడదని యొకదురభిప్రాయమును గలుగచేసికొనియున్నారు. సామాన్యస్త్రీలకువలె విశేషాలోచనలేకుండ ఇయ్యగూడదుగాని బొత్తుగానే యియ్యగూడదనుటసరిగాదు. కొన్ని స్వల్పవిషయములలో వైద్యసహాయమక్కరలేకయే యుపయోగించుకొనదగిన ఔషధములున్నవి. వానిని క్రింద నుదాహరించుచున్నాను. విశేషవిషయములలో మాత్రము వైద్యుని యాలోచనలేనిది ఏపనియును చేయకూడదు.

గర్భిణిస్త్రీలకు కాలప్రవృత్తిసరిగాకాదు. కాబట్టి అప్పుడప్పుడు నిర్బాధకమైనట్టియు మృదువైనట్టియు విరేచనౌషధము పుచ్చుకొనుచుండవలెను. కాలప్రవృ

త్తి సరిగా కానిసమయములలో లఘుసారము పుచ్చుకొనుట మంచిది. అవి యివి యనక యేదిపట్టిన నదితినుచున్నచో పేగులు జబ్బుపడి క్రమముగా కాలప్రవృత్తి చేయజాలకపోవుటయే గాక ప్రసవమందుకూడ విశేషముగా బాధించును.

విరేచనౌషధములలో నన్నిటికంటెను ప్రశస్తమయినది చిట్టాముదము. మలబద్ధముగా నున్నపుడుమాత్రమే ఇది పుచ్చుకొనవలెను. అట్టిస్థితిలో అప్పుడప్పుడు కొంచెముకొంచెము పుచ్చుకొనుట శ్రేష్ఠము గాని ఒకసారియే విశేషముగా పుచ్చుకొనగూడదు.

చిట్టాముదముపుచ్చుకొనువిధమును గూర్చియు, కాలమునుగురించియుకొంచెము వ్రాయవలసియున్నది ఇది ఉదయకాలమున చీకటితోనే పుచ్చుకొనవలెను. రెండు తులములుమొదలుకొని నాల్గు తులములవరకు దానిమోతాదు. పచ్చిదియు ప్రశస్తమనగా నిర్మలముగా తయారు చేయబడినదియు అయినయెడల విశేష వాసనగానుండదు. కేవలము ఆముదము పుచ్చుకొనుటకు ఇష్టములేకపోయినయెడల ఒకగ్లాసులో చల్లనినీళ్ళుపోసి వానిపైని ఆముదమువేసి యొకగ్రుక్కను తాగివేయవచ్చును. నీళ్ళకు బదులుగా పాలమీదవేసికొని త్రాగుట రెండవవిధము. ఈరెంటికంటెను మంచివిధము మరొకటిగలదు. అదేమనగా పాలు, పంచదార అనుకూలముగా వేసి తయారుచేయబడిన వేడివేడికాఫీనీళ్ళమీదవేసి త్రాగినయెడల ఆముదపు వాసన వేయకపోవుటయేగాక పంచదారతోకూడిన కాఫీనీళ్ళే విరేచనకారి యగుటవలన పుచ్చుకొనవలసిన ఆముదము మోతాదు తగ్గించవచ్చును. ఈదేశములో తరుచుగా వండిన ఆముదముతెచ్చి మరలకాచి అందుకు సమానమయిన తేనె, అల్లపురసము తమలపాకుల రసము కలిపి పుచ్చుకొందురు. ఆముదమే పుచ్చుకొనుటకు యిష్టములేని స్త్రీలు శుద్ధిచేయబడిన తెగడ చూర్ణమువంటి యేదైన సులభముగా విరేచనములగు చూర్ణముగాని మాత్రలుగాని పుచ్చుకొనవలెను. ఉదయ కాలమందుగాని లేక తేయాకునీళ్ళు పుచ్చుకొనునప్పుడు దానితో కలిపిగాని కొంచెము తేనె పుచ్చుకొనినయెడల విరేచనౌషధము పుచ్చుకొననక్కరలేదు.

గర్భిణిగానుండుకాలములో యుక్తముగా కాలప్రవృత్తియగుటకు ఎంతప్రయత్నము చేసిన సుఖప్రసవమగుటకు అంత సులభముగా నుండును. భోజన విషయమయి వివిధమయిన కాయకూరపదార్థములు పుచ్చుకొనుచుండుటయును, ప్రతిదినము ఉదయమున శీతోదకపానమును చేయుచుండుటయును, గృహకృత్యములు చక్కపెట్టుచుండుటయును, మంచిగాలియందు నడచివచ్చుటయును, విశేషముగా అనగా మితిమీరిన సంతోష విచార ఆశ్చర్యాది మనోభావములు పొందకుండుటయును,

రాత్రి చాలసేపు మేలుకొనకుండుటయును ప్రతిదినమును నియతకాలమందు స్నానము చేయుచుండుటయును, ఇవన్నియును సుఖప్రసవమునకెట్లు ఆవశ్యకములో, కాలప్రవృత్తివిషయమయి జాగ్రతవహించుట అట్లే ఆవశ్యకము. సర్వదా ఇంటియొద్ద కదలక, కూరుచుండిన చోటినుండి లేవకయున్నయెడల విరేచనబద్ధబాధయుండుట కాశ్చర్యమేమి? అనుకూలమయిన శరీరపరిశ్రమ అనగా నడచుచుండుటయును, ఇంటిపనులు చేయుచుండుటయును ఉన్నయెడల నేయౌషధమును అవసరములేక కాలప్రవృత్తి యుక్తముగా నగుటకు సందియములేదు. దినమున కొకసారి యగుచున్నయెడల నౌషధములు పుచ్చుకొనగూడదు. ఎనిమా(Enema)అనే సాధనముచేత నిర్బాధకముగ విరేచనములగును. గాని యదిసాధారణముగ నవలంబింపబడుట లేదుగావున దానివివరమిచ్చుట వ్రాయలేదు.

గర్భము నొప్పిగానుండుట గలదు. దానికి గర్భిణులనిమిత్తము తయారు చేయబడు పటకాలు కట్టుకొనుటచే ఆబాధ లేకుండ చులకనగా నుండును. కొందరికి యివి అవశ్యముగా నుండవలసి యుండును. ఇవి ఆయాగర్భముల పరిమాణమునుబట్టి సరిచేయబడి బిగింపునిమిత్తమయి బద్దెలుతోనుండునుగనుక దీని నుపయోగించుటచే మిక్కిలి సుఖముగానుండును.

విరేచనములగుట. గర్భిణులకు మలబద్ధతయే తరుచుగా కలిగియున్నను, ఆ మలబద్ధత యెక్కువగుటచేతనే ఒక్కొక్కప్పుడు విరేచనములు కాసాగును. అట్టి సమయములలో విరేచనములు కట్టుటనిమిత్తమయి వగరుపదార్థములును అవియును పుచ్చుకొనకూడదు. ఎందువల్లననగా పేగులలో నేదియోయుండి పయికి వచ్చుటకు అట్టివిరేచనములు స్వభావసిద్ధముగా కల్గును. భగవత్కటాక్షముచేత ఆ బయలు వెడలవలసినది దానంతటఅదే వెడలిపోగలదు. లేనిచో నెమ్మదిగా వెలుపరించతగిన చల్లని విరేచనౌషధమేదయినను పుచ్చుకొనినయెడల అది సులభముగా వెళ్ళిపోయి గుణమిచ్చును. అప్పుడు పితికినపాలమీద కొంచెము చిట్టాముదమువేసి పుచ్చుకొనిన శ్రేష్ఠముగానుండును. మరియు ఈవిరేచనములగు సమయమందు కారము ఘాటుగల పదార్థములు పుచ్చుకొనగూడదు. బలుహారపదార్థములను వర్జింపవలసినదే. ఈవిరేచనములగునప్పుడు పేగులలో నొప్పికలుగుపక్షముకు ఉప్పువేయించి రోమసంబంధమైన గుడ్డ అనగా ఫ్లానేలు, శాలులు, ధావళి మొదలైనవానిలో దేనిలోనైన వేసి దానితో ఆనొప్పిగానుండు భాగమందు కాచవలెను. వేడినీళ్ళువేసి కాచునిమిత్తమయి తయారుచేయబడియుండు రబ్బరుసంచులలో విశేషము వేడిగా కాకుండ సామాన్యమయిన వేడిమిగలనీళ్ళు సగమువరకువేసికాచినయెడల మిక్కిలి సౌఖ్యముగాను గుణముగాను ఉండును. ఇట్టి రబ్బరుసంచులు ప్రతివారి గృహములందును ఉండుట విధాయకము. [సశేషము.]

సంఘదురాచార సంస్కరణ సమాజమును దానియుద్దేశములును.

శ్లో॥ పరిత్యజే దర్థకామౌ యౌ స్యాతాం ధర్మవర్జితౌ।
ధర్మంచా ప్యసుఖోదర్కం లోకవిక్రుష్టమేవచ॥— మనువు.

సంఘదురాచారములను బాపుకొనుటకును, ఇప్పటి కాలస్థితినిబట్టి కులస్థితదురాచారములను సంస్కరించుకొని మార్చుకొనుటకును, భరతఖండమునందలి నానాజాతులవారును అన్నిమతములవారును నొక్కటిగాఁజేరి తమతమ తెగలయందును, మతములయందును ముఖ్యముగా ప్రజల యభివృద్ధికొఱకయి చేయవలసిన యుపయోగకరములగు ప్రధానకార్యముల నవలంబించి, చిరకాలమునుండి యభివృద్ధిఁజెందిన దురాచార విషవృక్షమును మొదలంటు నున్మూలముఁ జేయుటకును, రాష్ట్రీయప్రజల మనసంమున తత్తదుచిత కులాచారసంస్కరణమున కావశ్యకమగు నచో రాజకీయోద్యోగస్థుల సహాయముఁగోరి చట్టములను మార్పించుకొనుటకును, దేశీయమహాసభతో నేఁటేట ప్రధాననగరములయందు సభలుజరుగుచున్న సంగతియు, మనవారందఱును ఇప్పటికి సంఘదురాచార సంస్కరణముయొక్క యావశ్యకత దెలిసి యొక్కటిగాకూడి చర్చించుచున్న యంశము అందఱు నెఱిఁగిన విషయమే. పశ్వాదితిర్యగ్జంతువులవలె మనుష్యుఁడభివృద్ధి లేనివాఁడుకాఁడు. ఉచితానుచిత స్వభావముల నాలోచించుకొనఁగలుగుటకును, అభివృద్ధిఁజెందుటకును, దేశక్షేమముకయి ప్రయత్నించుటకును మృగాదులకంటె మనుష్యునకు జ్ఞానమొక్కటి జగదీశ్వరుఁడగు భగవంతుఁడు దయచేసియున్నాఁడు. అట్టి జ్ఞానజ్యోతిని ప్రజ్వలింపఁజేసి యుపయోగించుకోనేరని మనుష్యుఁడును అభివృద్ధిఁజెందలేని మనుష్యుఁడును మృగముకంటె నెక్కువవాఁడుకాఁడు. ఆంగ్లేయప్రజలు అనవరతప్రయత్నములచేతను, విద్యాభివృద్ధిచేతను నూఱు సంవత్సరములకు పూర్వమునకంటె నిప్పుడెట్టియున్నతదశకు వచ్చిరో ఆలోచించుకొనుఁడు. దినదినమును వారభివృద్ధి నొందుచునేయున్నారు. పూర్వకాలమునందు మిక్కిలి యున్నతస్థితియందుండి మిక్కిలి గౌరవమును పొందిన మనదేశము క్షీణదశ నొందుటకును, మనపూర్వులు దివ్యభవనములను నిర్మించుకొని చట్టముల నేర్పఱచి రాజ్యతంత్రములను చక్కఁగా నిర్వర్తింపుచు విద్యాభివృద్ధినొంది అన్నివిధముల చేతను ఎక్కువ నాగరికస్థితియందుండిన కాలమునందు పేరైనను లేక చర్మములు కప్పుకొని మృగాదులవలె గుహాలయందు సంచరించుచుండెడి ఆంగ్లేయులిప్పుడు దినదినప్రవర్ధమానులయి నాగరికాగ్రగణ్యులగుటకును మనము చెడుస్థితికి

వచ్చి పూర్వుల గౌరవమును చెఱిచి అతిహీనస్థితికి వచ్చుటకును మనయందభివృద్ధి లేకపోవుటయే ముఖ్యకారణమని చెప్పుట కెవరుశంకింతురు? ఇట్టి మన క్షీణదశకు సంఘదురాచారములు ప్రథమహేతువు. వీనిని చక్కపరచుకొనఁగలిగినఁగాని మన మేవిధమయిన యభివృద్ధిం బొందనేరము. విపద్ధేతువును మనక్షీణదశకు కారణభూతమును నగు దురాచారములను సంస్కరించుకొనవలసిన యావశ్యకత దెలిసి వానిని సంస్కరించుకొనవలెనను అభిప్రాయము మనవారిలో కొందఱికిప్పు డుదయించి పాటుపడుచున్నారు. కొందఱికి వీరి ప్రయత్నము లిప్పటికిని హాస్యాస్పదములుగానే యున్నవి. దీనికి కారణము సంఘదురాచారము లెవ్వియో వానిని సంస్కరింపవలసిన యవసరము నేటి కేందుకుగలిగెనో అట్లు సంస్కరించుటకు వీరేమి ప్రయత్నములు చేయుచున్నారో విస్పష్టముగా నందఱికిని దెలియకపోవుటయే. సంఘదురాచారములు దెలిసి వానివలన నిదివఱకు గలిగినట్టియు, ఇప్పుడు సంభవించుచున్నట్టియు నష్టములను చక్కగా నెఱిఁగియు అట్టిదురాచారములను సంస్కరింప నక్కఱ లేదనియు సంస్కరింప నవసరము రాలేదనియు చెప్పు మూర్ఖుఁడెవ్వఁడును ఉండఁడని నేనూహించెదను. సంఘదురాచార సంస్కరణసమాజముయొక్క ముఖ్యోద్దేశము తెలియకుండుటచేతనే కొందఱు "కలౌ పంచసహస్రాణి జాయతే వర్ణసంకరః" అను న్యాయమును బట్టి వర్ణసంకరకాల మతిసామీప్యమైనందున "వినాశకాలే విపరీతబుద్ధిః" అనువచనము సంస్కరణముగోరువారియందు స్పష్టమైనదనుచున్నారు. మఱికొందఱు వర్ణసాంకర్యముఁ జేయుటయు దేశమంతయు క్రీస్తుమతభూయిష్ఠముగాఁ జేయుటయు నేప్రధానాభిప్రాయముగాఁ గల ఆంగ్లేయుల మాయ తెలియక వారివలలోఁ దగిలి యిట్టి ప్రయత్నముల నాచరించుచున్నా రనుచున్నారు. అట్టివారిని నేనెంతమాత్రమును దూషింపను. ఈసమాజముయొక్క ముఖ్యోద్దేశమును, మనవారిలో నిప్పుడున్న దురాచారములును, వానిని సంస్కరింపవలసిన యవశ్యకతయు, అట్టివానిని చక్కఁజేయుటకు చేయవలసిన ప్రయత్నములను కొంతవఱకు తెలియఁజేయవలెనను నుత్సాహముతో నేనీపనికిఁ బూనుకొంటిని. ఇట్టిపనికి నేనంతగా సమర్థుఁడను కాకపోయినను సంఘదురాచార సంస్కరణముయొక్క యావశ్యకమును మనవారందరకిని తెలియఁజేయవలెనను కోరిక నాటినాటికి నన్నీయసాధ్య కార్యమునకు పురికొల్పఁగా దీనిని వ్రాయనుద్దేశించితిని.—

దీనిని వ్రాయుటయందు చిరకాలస్థాపితములగు మనకులాచార ధర్మములను దూషింపవలెనని నాయభిప్రాయ మెంతమాత్రమును కాదు. చిరకాలస్థాపితములయ్యును ప్రకృతకాలానుగుణములు కానట్టియు, కులాచార ధర్మములయ్యును విపద్ధేతువు

లును మనయభివృద్ధికి నరిష్టములును హైన్యదశకు దోహదకారణములును అయినట్టి యు దురాచారములను చక్కఁగా మనవారికి బోధపడునట్లు తెలియఁజేసినఁగాని వానిని నిర్మూలముఁజేయుటకు ప్రయత్నింప సాధ్యముగాదు. ఈసమాజమువా రుద్దేశించి చేయఁబూనిన సంస్కరణము లెవ్వియు శ్రుతిస్మృతులకుఁగాని వేదశాస్త్రములకుఁగాని విరుద్ధములుకావు. పూర్వులచే స్థాపింపఁబడిన వానిని దురాచారములనుట మొదట నాయందు తప్పితముగానే తోచినను కొంచెముసూర మాలోచించినవారికి మాత్ర మట్లుతోచదని నేనూహించెదను. ఇట్లు చెప్పుటవలన మనకులాచారములన్నియు దుష్టాచారములనియు నింద్యములనియు నాయభిప్రాయ మెంతమాత్రమును కాదు. కొన్ని మంచియాచారము లున్నను నుండవచ్చునుగాని మనమతమునందు మాత్రము సదాచారములకంటె దురాచారములే యెక్కువగా నున్నవని నేను నొక్కి చెప్పఁగలను. జాతిమతద్వేష మూలమునఁగలిగి చిరకాలమునుండి వృద్ధినొందుచున్న దురాచారవిషవృక్షమును మూలచ్ఛేదము చేయుటకై ప్రయత్నింపక క్రూరములగు కులాచారములకు దాసులమయి మనయింటనుండు స్త్రీల కష్టములను నివారింపలేనినా డభివృద్ధినొందఁగలుగుట యెట్లుసంభవించును? పరస్పరవిరుద్ధములైన వివిధ మతములను ఏకీభవింపఁజేయ ప్రయత్నించుటకంటె నసాధ్యకృత్యమేదియు లేదు; కాని ఆయా మతములవారును, ఆయాకులములవారును తమతమ మతములోను కులములోనుగల దురాచారములను దిద్దుకొనుటకయి ప్రయత్నించుటమాత్రము ఆవశ్యకము. ఈదురాచారములన్నియు వేదశాస్త్రబద్ధములని కొందరనుకొనవచ్చును. ఈదురాచారములన్నియు మధ్యకాలములో అప్పుడప్పు డాయామతములలోఁ జేరినవే కాని పూర్వము మనదేశ మభివృద్ధిలో నున్నకాలమం దంతగా లేవు. వీనిని దెలిసికొని మనము ప్రయత్నించి సంస్కరింపనిచో అభివృద్ధిలేక క్రమక్రమముగా నిప్పటికంటెను హీనదశకువచ్చి తుట్టతుదకు నీచుమించుగా మృగప్రాయులమగుట కెంతమాత్రమును సంశయము లేదు.

ప్రపంచములో నేదియు సంపూర్ణముగా నిర్దుష్టమయినదియు, అన్నికాలములకు అందరికి మంచిదిగా నుండునదియు సంభవింపదు. ఏకాలమున కేది యనుగుణ్యమో యెప్పు డేది చేయఁదగినదో దానినే ఆకాలమునందు అప్పుడు అవలంబింపవలసినది. ఒకకాలమునందు లాభమయినది మఱియొక కాలమునందు నష్టమైనదిగా నుండును. ఇప్పుడు దురాచారములుగా కనిపించుచున్న ఆచారము లొకకాలమునందు సదాచారములుగానే యుండియుండవచ్చును. వృద్ధాచారమనియు, చిరకాలము నాటిదనియు దేనిని గౌరవింపఁగూడదు; దోషమున్నచో దేనినైనను ఎంతపూర్వ

కాలమునందలి దైనను తత్క్షణమే వర్జింపవలెను. పూర్వకాలమునందుఁగూడ మన పూర్వులు కాలస్థితినిబట్టి ఆచారవ్యవహారములను మార్చుకొనినట్లు అనేకనిదర్శనములగు పడుచున్నవి. మన అంతరాత్మ దేనిని న్యాయమని బోధించునో మనము దేనిని జేయుటవలన భగవంతుని ప్రేమింపఁగలమో దానినే చేయవలెను. యోగ్యమైన వస్తువును ఎందుండినైనను గ్రహింపవలయును. మనమాచరించు కార్యములన్నియు మంచివేయను దురభిమానము వదలి నిష్పక్షపాతబుద్ధితో యోచించి యంతరాత్మ దేనినిచేయుమని బోధించునో దానినే చేయుటకు ప్రయత్నించవలయును.

ఇదివఱకును సాధారణముగా సఘనురాచారములని చెప్పుచు వచ్చితినే గాని ఆయాదురాచారము లెట్టివో, వానివలన మనకేమినష్టములు సంభవించుచున్నవో వానిని నివారించుటకీసమాజమువా రేమిప్రయత్నములు చేయుచున్నారో చెప్పియుండలేను. సంఘదురాచార సంస్కరణ సమాజమువారిదివఱకాలోచించిన ప్రధానాంశముల నీక్రింద వ్రాయుచున్నాను.—

౧. అతిబాల్యవివాహము, అనఁగా పదిసంవత్సరములకు లోపు వయస్సుగల బాలికలకును పదునాలుగు సంవత్సరములకు లోపువయస్సుగల బాలురకును వివాహము చేయకుండుట; బాలికలకు పదునాలుగేండ్లును బాలురకు పదునెనిమిదేండ్లును వచ్చులోపల వివాహము సంపూర్తిఁ జేయకుండుట.

౨. వివాహములయందు కన్యాశుల్కము పుచ్చుకొనుదురాచారము నడఁచుట.

౩. ఏఁబదిసంవత్సరములకు మీఱినవయస్సుగల పురుషులు వివాహమాడకుండఁ జేయుట.

౪. స్త్రీపునర్వివాహమును సర్వవిధములచేత ప్రోత్సాహపఱుచుట; బలవంతముగా బాలవితంతువులకు శిరోజములుతీయించి వారి వికారిణులనుగాఁ జేయు క్రూరాచారము మాన్పుట.

౫. చతుర్వర్ణములలో ప్రతివర్ణమునందును కలిసి భోజనముఁజేయు పలువిధములగు శాఖలవారు శాఖాభేదములేక యొండొరులు వివాహమాడునట్లు చేయుట; అట్టివివాహములను సర్వవిధములచేతను ప్రోత్సాహము చేయుట.

౬. విద్యాభివృద్ధికయిగాని దేశక్షేమమునకయిగాని పాటుపడి దూరదేశములకు సముద్రయానము చేసివచ్చినవారిని బహిష్కారము చేయక ఆదరించుట; ప్రతిమతమువారును అన్నికులములవారును ఆయా మతాధిపతులతోడను, కులగురువులతోడను ఆలోచించి వారిని సమాధానపరచి సముద్రయానములు చేసినవారిని బహిష్కారము చేయకుండునట్లు చేయుటకు ప్రయత్నించుట.

ఇంకను అనేకాంశములు చర్చింపఁబడినవి. అవి అన్నియు సామాజికుల కార్య నిర్వాహక విధమునుగురించినవి గనుకను సంఘదురాచారములనుగూర్చి తెలియఁ జేయునవి కాకపోవుటచేతను అంతగా నాచదువరుల కావశ్యకముగాదని యిందు వ్రాయలేదు. మనుష్యుఁడభివృద్ధిఁజెందక మృగాదులవలె నొక్కరీతిగా నుండనేరఁడని పైనే చెప్పియున్నాను. ప్రపంచానుభవము హెచ్చగు హెచ్చగు మనుష్యునకు జ్ఞానమును బుద్ధియు వృద్ధియయి మార్పునకోరి అప్పుడున్నదానికంటె మంచిస్థితికయి పాటుపడుచుండుట స్వాభావికము. ఈ సంఘదురాచారములవలని నష్టములును వానిని చక్కఁబరచుటవలన గలుగు లాభములును దెలిసియుఁ గొందఱు మనము మాత్ర మీపని చేసిన నెట్లు సాగుననియు, ఇంకను మార్పునకు కాలము రాలేదనియు, మనము చేసినచో దేశమంతయు నామోదించునాయనియు చెప్పుచు నేవిధమయిన ప్రయత్నమును చేయక యూరకుందురు. ఎప్పటికయినను ఈదురాచారములను మనమే సంస్కరించుకొనవలెను గాని యితరు లెట్లు సంస్కరింపఁగలుగుదురు? అట్లు ఇతరులు సంస్కరింపఁబూనినను దానివలన మన కమితములగు కష్టములే సంభవించును గాని సౌఖ్యకరముగా నుండనేరదు. ఆచారవ్యవహారములు జను లెట్లు మార్చుకొనినను మార్చుకొనవచ్చును. ఏ తెగవారా తెగయందుఁగల దురాచారములను మాన్పుకొనవలయును. సామాన్యముగా నన్ని తెగలవారిని బాధించు దురాచారముల నందఱునుగూడి పాపుకొనవలయును. దురాచారములని తెలిసియు సంస్కరింపకుండుట మన అసమర్థతనే ప్రకటించుచుండును.

ప్రతి మనుష్యుఁడును ఏకార్యము విషయమయినను పాటుపడక కాలమునకై వేచియుండి అందఱును చేసినచో తానును చేసెదనన్న యెడల కార్యమెట్లు సాగును? ప్రతిమనుష్యుఁడును సంస్కరణవిషయమయి పాటుపడి పనిచేయుచు, ప్రతిగ్రామమునందును గ్రామాధికారులు సంఘముగాకూడి సంస్కరణవిషయమయి నిబంధనల నేర్పరచుకొని ఆయానిబంధనల చొప్పున సంచరించినచో సంస్కరణ మెంత సులభసాధ్యమగునో యోచింపుఁడు. అతిబాల్యవివాహములు నింద్యములేయనియు, వివాహములయందు కన్యాశుల్కము పుచ్చుకొను ఆచారము మంచిదికాదనియు, సముద్రయానము చేసినమాత్రముననే బహిష్కారము చేయుట న్యాయముకాదనియు, ఏఁబదిసంవత్సరములకు మించినవృద్ధుఁడు వివాహమాడుట నష్టదాయకమనియు, స్త్రీపునర్వివాహ మావశ్యకమేయనియు, చాతుర్వర్ణములలోనుగల పలు శాఖలవారియందు వివాహసంబంధ ముండవలసినదేయనియు, ఒప్పుకొనియు ఆయా దురాచారముల నడఁచుటకయి యేవిధమయిన ప్రయత్నమును చేయకున్నారు. ఈదురాచార

ములకు కులముతోఁడను మతముతోఁడను ఏవిధమయిన సంబంధమును లేదు. ఈ దురాచారములు సాధారణముగా శాస్త్రవిరుద్ధములే గాని శాస్త్రసమ్మతము లెన్నటికిని కానేరవు. సదనుష్ఠానమునందు సాహసము లేనివారికి వేదశాస్త్ర పురాణముల యందలి వచనములుమాత్రమే సత్కార్య నిర్వహణమునకు తోడుపడనేరవు. స్త్రీపునర్వివాహములు శాస్త్రసమ్మతమనియు ఈయుగమునందునుగూడ నిషేధింపఁబడలేదనియు ఈశ్వరచంద్రవిద్యాసాగరులు, కందుకూరి వీరేశలింగము పంతులుగారు మొదలగు మహనీయు లెందఱు శాస్త్రములనుండి లక్ష్యములను కనుపఱచినను జనులు స్త్రీపునర్వివాహములను ఇప్పటికయిన నిర్భయముగా జరగింప సాహసింపరైరి. సద్ధర్మానుష్ఠానమునందు నిజమయిన వాంఛగలిగి పాటుపడి పనిచేసినచో నెట్టి అసాధ్యకార్యమునైనను అతిసులభముగా నిర్వర్తింపవచ్చును. కలకత్తానగరమునందు డెబ్బదిసంవత్సరములకు పూర్వము రామమోహనరాయలను మహనీయుఁడు రెండవవాని సహాయమపేక్షింపకయే అనేకకష్టముల కోర్చి సహగమనము మాన్పి అనేకములగు దురాచారములను భంజింపఁగలిగెను. పూర్వము శంకరాచార్యులొంటరిగా బౌద్ధ, కాపాలిక, భైరవాది మతభూయిష్ఠమయిన యీ భరతఖండమునందెట్లు అమితకష్టములపాలయి పాటుపడి అద్వైతమును స్థాపింపఁగలిగెనో యోచింపుఁడు. వీరందఱును ఇతరుల సహాయము నపేక్షింపకయే పనిఁ జేయఁగలిగిరి. న్యాయమునందు దృఢమయిన నమ్మకముగలిగి పూనికతో పనిచేసినచో ప్రపంచమునందేదియు చేయుటకసాధ్యముగా నుండదు. అట్టివానికి జనసంఘముయొక్క ఆదరణయు, సహాయమునుగూడ నుండినయెడల కార్యములు ఎక్కువ సులభముగను త్వరితముగను నెరవేఱుటకు సంశయము లేదు; కాని ప్రకృతస్థితినిబట్టి సాధారణముగా జనుల ఆదరణయు సహాయమును అంతగా సులభసాధ్యములుగావు. దేశక్షేమమునకును మతాభివృద్ధికిని పాటుపడువారు తమ జీవితకాలానంతరము తాము చేసిన సత్కార్యలాభముల ననుభవించెడి ప్రజల స్తుతులకు పాత్రులయినను తమ మనువునందు జనసంఘమునుండి ఆదరణయు సహాయమును పొందకపోవుట అటుండఁగా విరోధమునకుఁగూడ పాత్రులగుట ప్రతిదేశమునందును ప్రతికాలమునందును జరుగుచున్న సామాన్యవిషయమే. ఇట్టి కార్యనిర్వాహకత్వమునకు ధనప్రాణములకు ప్రతినిమిషమును భయముగల క్రూరమగు మహమ్మదీయుల రాజ్యకాలమునందువలె సర్వోత్కృష్టమయిన ఆంగ్లేయ ప్రభుత్వముగల యిప్పుడు అంతగా నేవిధమయిన బాధలును, అడ్డంకులును సంభవింపవు. నాగరికత హెచ్చి సాధారణముగా విద్యాగంధమెఱిగిన యిప్పటివారికి సంఘమరాచారావశ్యకత తెలియఁజేయుట అసాధ్యకార్య

మును కాదు. కాఁబట్టి ప్రతిమనుష్యుఁడును జనులసాహాయ్యాదరణముల నేకోరియూర కుండక శక్తివంచన లేకుండ సాధ్యమగునంతవఱకు పనిచేసి సంఘదురాచార సంస్కరణమువలని యావశ్యకత జనసామాన్యమునకు బోధపఱిచి, ప్రతి గ్రామమునందును శాఖాసంఘ దురాచార సంస్కరణ సమాజముల నేర్పఱిచి ఈశ్వర శాసనము నతిక్రమించి అతిక్రూరముగా రాజ్యము చేయుచున్న యీదురాచార పిశాచమును పారఁద్రోలి దేశక్షేమమునకయి ప్రయత్నించవలయును. న్యాయానుష్ఠానమునందు ధైర్యమును పరోపకారమునందు శ్రద్ధయు, గలిగి భగవంతుని ప్రేమించుట యే ముఖ్యమయిన కార్యముగా నెంచి అందఱును దేశక్షేమమునకయి పాటుపడి పరోపకార పారీణులకు సహాయులగుదురని కోరుచున్నాను.

ఏకార్యమునైనను నిర్వర్తించుటకు దైవసాహాయ్యమును మనుష్యప్రయత్నమును గూడ నుండవలయును. దైవసహాయత యెంతబలవత్తరముగా నున్నను మనుష్యప్రయత్నము లేనిచో కార్యనిర్వహణమున కించుకయినను అనువుపడదు. కావున దైవసహాయతకన్నను మనుష్యప్రయత్నమే ముఖ్యమని మనముతలఁచవలెను. పరోపకారమే ముఖ్యమయిన కార్యముగా నెంచి పాటుపడి పనిచేసినచో నెట్టికార్యమయినను సాగకపోనేరదు. దైవమునే నమ్మి న్యాయమయినదని తన యంతరాత్మ బోధించు కార్యములను చేయుచో దైవముమాత్ర మెట్లు తోడుపడకుండును? స్వదేశీయులయందు దురాచారములు ప్రబలి దేశారిష్టము సంభవించుచున్న సంగతి మన మెఱిఁగియు నించుకయినను పాటుపడకయు పని చేయకయు జీవితములను వ్యర్థముగా వెళ్ళఁబుచ్చి క్రూరాచారములకు దాసులమయి యేమియు చేయనేరక అమితకష్టముల నొందుచుండుట మాత్రము పురుషప్రయత్నమునకు లోపము కాకుండునా? కావున మనమందఱము నొక్కటిగాఁగూడి ఈశ్వరశాసనమును నిర్వర్తించి దురాచారములను అణగద్రొక్కి సదాచారములను నెలకొలిపి దేశమును అభివృద్ధినొందించి పరోపకారమును పూర్ణముగాఁ జేసినారమను ఖ్యాతిని పొంద ప్రయత్నించవలయును.

సంఘదురాచార సంస్కరణ సమాజమువారాలోచించి చర్చించి ముఖ్యముగా సంస్కరింపఁదగినవని స్థిరపరచిన యంశములలో మొదటిదగు "అతిబాల్య వివాహము"నుగురించి యోచింతము. అతిబాల్యవివాహములు పూర్వకాలమునందంతగా వాడుకలోనున్న ట్లెక్కడను గానుపించదు. శాస్త్రసమ్మతము కాకపోయినను ఆచారమే బలమయి ప్రకృతకాలమునం దతిసామాన్యమై యున్నవి. ధనవంతులును, గొప్పవారును తమతమ బిడ్డలకు శైశవకాలమునందే వివాహములుచేయకుండుట తమకు గౌరవలోపమనియు, బొమ్మలపెండ్లిండ్లవలె వివాహజ్ఞానములేని అతిబాల్యదశయందే వివాహములుచేసి సంతోషింపవలెననియునే యూహించుచు

న్నారుగాని అందువలన సంభవించెడి నష్టముల నించుకయినను దలపెట్టకున్నారు. ఉపనయన మయినతోడనే పంచశిఖలతో తమబాలురకు వివాహము చేయుట మన వారిలో ప్రస్తుతము మిక్కిలి గొప్పకార్యముగా తలంచఁబడుచున్నది. ధనవంతులమనియు తమపిల్లలకు తగినసంబంధములు దొరకినవనియు ఆసంబంధములు దాటిపోయినచో అట్టిసంబంధములు దొరకనేరవనియు, తమపిల్లలకు గొప్పకట్నములు దొరకుననియు గొప్పవారును; గొప్పవారితో సంబంధము చేయతటస్థపడెననియు, బాలుర వివాహమయినచో గొప్పకట్నములు దొరకుననియు ఆసమయము దాటిపోయినచో అట్టి సంబంధము తిరిగి దొరకనేరదనియు సాధారణస్థితిపరులును; విశేషద్రవ్యము కన్యాశుల్కముగా దొరకెననియు, తమకుటుంబమునందు వివాహకాల మతిక్రమించినవారుకాని రెండవ వివాహ మాడఁదలచినవారుగాని యున్నచో అట్టివారికివివాహము చేయవలయుననియు, బీదలును; విశేషవ్యయమునకు లోనయి తమయొద్ద ధనము లేనిచో తమభూములు మొదలగు సొత్తులను కుదువపెట్టి యెక్కువ వడ్డికి అప్పుతెచ్చి అతిబాల్య వివాహములను చేసి తుదకు తాము జోగులయి తమ పిల్లలనుగూడ చెఱుచుచున్నారు.

బీదతరగతివారిలో బాలికలకుమాత్రమే శైశవమునందు వివాహములు జరుగుచున్నవిగాని బాలురకంతగా లేదు మనవారిలో ననేకులు కొమారుఁడుగాని కొమార్తెగాని పుట్టినది మొదలుకొని వివాహప్రయత్నమే చేయుచుందురు వివాహమన్న నేమియో యెఱుఁగక స్తన్యముకయి యేడ్చుచు రెండడుగుల దూరమయినను నడువఁజాలని బాలికలకు వివాహము చేయతలపెట్టుటకంటె హాస్యాస్పదమయిన కార్యము ప్రపంచములో నేదియునుండదని నాతాత్పర్యము. సాధారణముగా ప్రకృతమందు జరుగు వివాహములన్నియు కన్యావరుల పరస్పరానుమతి లేకయే జరుగుచున్నవి. అట్లు పరస్పరానుమతి పొందకవివాహములు జరిగించుటచేతనే వెయ్యింట నొక్కరైనను భార్యాభర్తలు పరస్పరానురాగము గలవారయి కాలము వెళ్ళఁబుచ్చనేరక యెల్లప్పుడును వివాదములాడుచు భర్తలు భార్యలనువిడిచిపెట్టి పరస్త్రీలనపేక్షించుటయు, భార్యలు భర్తలనువిడిచి వ్యభిచరించుట ప్రాణత్యాగమును చేయుట మొదలగు దుష్కార్యములు సంప్రాప్తములగుచున్నవి. అతిబాల్యదశలో వివాహము జరగిన భార్యాభర్తలు తమసమ్మతినిపొందక తమతల్లిదండ్రులు వివాహము చేసినందులకు విచారించుచు కష్టములువచ్చినప్పుడెల్లవారిని దూషించుచు తనకు తగినభార్య కాదనిభర్తయు తనకు తగినభర్త కాఁడనిభార్యయు నొండొరులు ప్రేమానురాగములు లేనివారయి తఱుచుగా ప్రతిస్వల్పకార్యమునకును ఆగ్రహప్రేరితులై కలహములాడుచు తమగృహములను భూలోకనరకములనుగాఁ జేసికొని సౌఖ్యము చెడి అనేకకష్టములకు పాలగుచున్నారు. [సశేషము.] కొ. రా. వేం. కృష్ణారావు.

జయద్రథనాటకము. (౧౯౨-వ పుట శేషము.)

కల— అది యీనరమాంసస్వభావమునకు బుద్ధితక్కువ తోడ్పడినపుడు సంభవించును. మునిగెదలే! నీయిష్టమయినయెడల పిల్లులను గుడ్డికుక్కపిల్లలను ముంచుము. మగతనముచూపుము నేను నీస్నేహితుడనుగానుండి నిన్ను కాపాడెదనని వాగ్దాన మొనర్చితినిగదా! సొమ్ము జాగ్రత్తపెట్టుము. ఈయుద్ధములకు సమ్మనుగమింపుము. గడ్డముపెంచి మారురూపము దాల్చుము. సొమ్ము జాగ్రత్తపెట్టుము. ఈతిరువానూరు ప్రజలు నిశ్చలతలేని మనస్సుగలవారు. సొమ్ముమాత్రము జాగ్రత్తపెట్టుము. ఇప్పుడాతనికి చెరుకువలె మధురమయినదానిని వేపగింజవలె చేసెదను. ఆమెకు స్వదేశస్థునిపైని బుద్ధిపుట్టక మానదు. సొమ్ము జాగ్రత్తపెట్టుము. నీకు చావవలెనని ముఖ్యముగా నున్నయెడల కొంచెమునాజూకుగా చావుము. సొమ్ముమాత్రము జాగ్రత్తపెట్టుము. దేశములపాలయి తిరుగు సేనాపతికిని రతీదేవినిబోలు కాశ్మీరదేశపు చిన్నదానికిని జరిగిన వివాహశపథమయిన బలహీనమగు ప్రమాణము నావంటి జిత్తులమారికిని రాక్షసులందరకును విడగొట్టుట వశమయినయెడల నీవామె ననుభవించెదవు, గనుక సొమ్ము జాగ్రత్తపెట్టుము. మునుగుట వద్దుసుమా. నీవు కోరినసౌఖ్య మనుభవించి, యింక నామెతో చచ్చుట మంచిదిగాని యామెలేకుండ మునుగుట తెలివితక్కువసుమా!

కామ—నిన్ను నే నమ్మియున్నయెడల నీవు నాపని నెరవేర్చెదవని వాగ్దానముచేయగలవా?

కల—ముఖ్యముగా నమ్ముము.—వెళ్ళిసొమ్ము జాగ్రత్తపెట్టుము. ఇదివరకు పెక్కుసారులు చెప్పియుంటిని. తిరిగి మఱియొకమారు చెప్పెదను. జయద్రథునిపై నాకు కోపము మిక్కిలిగానున్నది. నీకాతనిపై కోపమునకు తగినకారణమే యున్నది. గనుక మనమిరువురము కలిసి యాతనిపై పగతీర్చుకొనవలెను. నీవాతని భార్యను గలిసితివేని నీవలపును తీరును నాప్రజ్ఞయు గనుపడును. రేపు మాటాడుదము—సెలవు.

కామ—ఉదయమెక్కడకు రాను?

కల—నాయింటివద్దకు.

కామ—ముఖ్యముగా వచ్చెదను.

కల—మంచిది. నడువు.—విన్నావా?

కామ—ఏమిటి?

కల—చావవద్దుసుమా, వినిపించినదా?

కామ—నాబుద్ధిమారినది. నాయిల్లు వాకిలి అమ్మివేసెదను. [అని నిష్క్రమించె.]

కల—ఈలాగుననే తెలిసితక్కువవారివద్దనుండి డబ్బులాగుట! నేనెప్పటికి నీప్రకారమే చేయవలెను. ధనవాంఛయే లేనియెడల నావంటి బుద్ధిమంతుడు, ఇంతకాలము పాడుచేసి యిట్టిమూర్ఖునితో మాటాడునా? జయద్రథునిపై నాకు కోపముకలదు. అతనికి నాభార్యకును— కలదని నాకు అనుమానము. నిజముమాత్రము నేనెరుగను. నేను యోగ్యుడననియే యాతడు తలచుచున్నాడు. ఇట్లు తలచుటవలన నాతనికి కీడుచేయుట మరింతసులభము— జయంతుడు బహురూపవంతుడు.— ఏలాగా- ఆలోచనా- ఆతనియుద్యోగము నేనాక్రమించుకొనుటయును, ఆతని మూలమున జయద్రథున కిక్కట్టు దెచ్చుటయు (మడత) దొంగతనముగా నుండును. గనుక కొంతకాలము పిమ్మట జయంతునికిని గుణవతికిని సంబంధముగలదని చెప్పి జయద్రథుని చెవులకు విషప్రయోగము చేయవలెను. జయద్రథుడు బహుపెద్దమనుష్యుడుగనుక నేనుచెప్పినదానిని నమ్మకమానడు సరే ఆలోచన కుదిరినది. నేను చేయదలచిన ఘోరకృత్యము జరిగినవరకు తెలియదు. (నిష్క్రమించును.)

ద్వితీయాంకము.

---

౧. రంగము—లక్షద్వీపము, సభ.

[మనోరంజనుడును, ఇద్దఱు పెద్దమనుష్యులును ప్రవేశించుచున్నారు.]

మనో—తీరముననుండి చూచినప్పుడు సముద్రంబున నీకేమి కానుపించినది?

౧. పెద్దమను— ఏమియును కానుపించలేదు. ఇది కడు గొప్పతుపాను. ఈ జలప్రళయములో నాకాశమునకును నీటికిని మధ్య నొక్కనావయైనను కానుపించదయ్యెను.

మనో—ఇదివరకెన్నడును, ఇట్టి ఝంఝామారుతము మనవీటనెఱుంగము. కోటగోడల నట్టూత లూగించుచున్నది చూడుము!!

ఉ॥ ఇంతటివాయువుల్ జలధి నీగతివీచుచు నుండియున్నచో।
నెంతటి నావలుం జెడక యేగతినిల్చును? కొండలట్లు జల్।
పంతములోడ నా విరిగి పైబడుచుం గెరటంబులుండగా।
వింతగదోచె నాకిదియు వేరికవార్తల నేమివిందుమో!॥

౨. పెద్దమను—

సీ॥ అటునిటుగదలింప నాయాసమునబోలె ఫేనంబుగట్టున బెనగజొచ్చె।

దట్టంపునలలచే దెబ్బలుపడలేక మబ్బులుతునకలై మలగిపోయె।
ఘనమైన ధరిత్రీకాంతి నణగించుబుద్ధితో వాయువుపేరముల్ వడిసజల్లె।
అలలరాపిడికోడి జలబిందువులు లేచి యంతరిక్షంబున కరుగుచుండె।
నిట్టిఘోరంబు లిదివఱ కెన్నడైన।
జూడరయెయుగము నేటికి జూడగల్గె।
నున్నతంబగు నోడల నున్నగాని।
మల్కసైన్యంబు లీయెడ మ్రగ్గకున్నె॥

మనో—ఇట్టి యిక్కట్టున నాతురుష్కసైన్యంబు లెద్దియేని భయరహితమైన తీరంబు జేరకున్నయెడల తప్పక ముప్పుజెందును.

[మఱియొక పెద్దమనుష్యుడు ప్రవేశించును.]

3. పెద్ద—మిత్రులారా! వింతలు వినుండు! ఈసుడిగాలి దాడికోడి మల్కులయోడలెల్ల పోడిమిచెడి పలుతెఱంగుల పాడయ్యె. మనదీవి ముట్టడించు బుద్ధియు వారిమనంబులనుండి మూలమట్టుగ దొలంగింపబడియె. ధైర్యసాహసయుతంబగు నొక్క కాశ్మీరదేశపునావ యిదియెల్ల జూచివచ్చెను.

మనో—ఏమి? నిజమేనా?

3. పెద్ద— ఆనావ యీతీరంబు జేరినది. యుద్ధగంభీరుడగు జయద్రథుని సేనానాయకుడీయోడపై నేతెంచె. జయద్రథుండును తురుష్కసైన్యంబుల నిర్మూలంబు గావింప నీయెడకు వచ్చుచున్నవాడట!

మనో—దీనికి నామనంబు పరమానందంబు నొందుచున్నది.

3. పెద్ద— తురుష్కసైన్యంబుల నాశంబున కీతండు సంతోషించుచున్నను జయద్రథు నొంటరిగా సంద్రంబుపై విడిచివచ్చినందుకు దిగులుపడియుండి, యాతని రక్షించుమని భగవంతుని బ్రార్థించుచున్నాడు.

మనో— ఆతని దైవమురక్షించుగాక! ఆతని నేనెఱుంగుదును. ధైర్యస్థైర్యంబుల నాతని మించువారెవ్వరును లేరు. మిత్రులారా! మనమును తీరంబున కేగి యనిమిషులమయి సముద్రంబెల్ల కలయవెతకి జయద్రథుండను నమృతకలశమును గనుగొందము రండు.

3. పెద్ద—క॥ నూతనవార్తల వినగను
నాతురతజనించు సమయమయ్యెగుణాఢ్యా!
యీతరి తప్పకతీరము
నాతతగతి జేరవలయు నతికుతుకమునన్.

[జయంతుడు ప్రవేశించును.]

జయం—శూరులారా! మీకు జయము గుగాక!

క॥ శూరురణధీరు నివ్వారిపూరమునను
విడిచివచ్చితి నాతనివేడ్క జూడ
నేమమొదవగ గట్టునజేర్పవయ్యా
దైవమా! నిన్ను భక్తితో దలతునిపుడు.

మనో—ఆతండెక్కిన నావ దిట్టింబగునని మేకదా?

జయ—నావదిట్టమైనదే. నావికుడును కడునేర్పరి. అందువలననే నాయజమాను డుకుశలంబుగ తీరంబుజేరవచ్చునను నాస మనంబున నిలిచియున్నది.

[తెరలో "నావ" "నావ" "నావ"]

౪ గవ పెద్దమనుష్యుడు ప్రవేశించును.

౪. పెద్ద—మనపురంబునగల జనులెల్ల సముద్రతీరంబుననిల్చి 'నావ' 'నావ' యని కేకలువేయుచున్నారు.

జయం—ఇది జయప్రదఘోషయని నమ్ముచున్నాను.

[తుపాకులు వినిపించును]

౨. పెద్ద—మనమొడల వారికిగల మర్యాదచూపుటకై పిరంగులను కాల్చుచున్నారు ఎవరో మనస్నేహితులై యుండవచ్చును.

జయం—మిత్రుడా! నీవుపోయి యావచ్చినవారెవరో యెఱింగివచ్చెదవే?

[౨ పెద్ద. నిష్క్రి]

మనో—జయంతా! మనయజమానుడు గృహస్థుడేనా?

జయం—అదృష్టవశమున నాతని నొక్క చక్కని చిన్నది వరించినది.

శా॥ ఆలావణ్యవిలాసముల్ దెలుప నాహాశక్యమేయేరికిన్
లోలత్వంబున సత్కవీంద్రులెపుడాలోకించి బింబాధరన్
బోలన్వర్ణనజేసిచేసి తుదకుంబూర్ణంబుగా జేయలే
కాలాలాక్షిని నెన్న ధాతవశమేయంచున్నవాడిన్ బల్కగన్॥

(రెండవ పెద్దమనుష్యుడు ప్రవేశించును)

ఏమీ యెవరావచ్చినది?

౨ పెద్ద—కలహప్రియుడు—

జయం—ఆఁ! వింత!! ఈతం డెంతవేగంబున నేగుదెంచెను!

చ॥ అతిబలమైనవాయువులు నంతకుమించిన దీర్ఘవీచికల్

వితతములైన కొండలును వింతగజోచెను సైకతావళుల్
సుతులగలంచి నావికుల మాపగబొంచిన పెద్దఘాతముల్
జతభువిలేనిబోటియని సాధ్వులయ్యెనె సుందరాంగికిన్॥

మనో—ఆమెయెవరు?

జయం—నేను చెప్పిన చిన్నదేయామె. మన యజమానుడుగారి యజమానురాలు. ఆమె నిచ్చటుకు తోడ్తెచ్చుటకు కలహప్రియుడు నియమింపబడెను. ఆతడింక నేడుదినముల కిక్కడకు చేరవలసినది. ఈగాలివలన నాతనిమోడ యతిశీఘ్రముగా వచ్చినది. చిత్రము!!

చ॥ జగములకెల్ల బ్రాణముగు చక్కనిదేవుడ నీకుమ్రొక్కెదన్
తగుకృప నాజయద్రథుని తప్పులనెంచక గట్టుజేర్చి మా
పొగిలెడు దుఃఖవహ్ని నికపూర్తిగనార్పవె గంధవాహయా
సుగుణుని రాకకల్మి మతిజొక్కగజేయవె హర్షసింధువన్॥

[గుణవతి, దుర్గుణ, కలహప్రియుడు, కామపాలుడును సేవకులును ప్రవేశించెదరు]

అదిగో! చూడుడు. ఈనావపైనేతించిన ధనలక్ష్మి. అమ్మా! నీకు శుభమౌగాక! భగవంతుడు సర్వదా నీముందును వెనుకను చుట్టునుగూడ వెంచేసి మిమ్ము కాపాడుగాక!

గుణవతి—శుభము. ధైర్యవంతుడవైన జయంతా! నాప్రభువు వర్తమానము లేమి చెప్పగలవు?

జయం—ఆయన యింకను రాలేదు. నాకాయన వర్తమానమును తెలియలేదు. అయిన నింక కొద్దికాలములో నాయన సురక్షితముగా ప్రవేశింతురని మాత్రము నేనెఱుంగుదును.

గుణవతి—అయ్యో! నాకు భయముగానున్నది. ఆయనను నీవెట్లు విడిచితివి?

జయం—ఆకాశమునకును సముద్రమునకును జరుగుచున్న యీగొప్పయుద్ధము మా యోడలను వేరుచేసెను విను! ఓడ!

[తెరలో ‘ఓడ’ ‘ఓడ’ పిరంగులు]

౧. పెద్ద—వీరును మర్యాదచూపుచున్నారు. ఎవరోస్నేహితులని తలచెదను.

జయంతుడు—ఎవరో తెలిసికొనిరమ్ము. [2 పెద్ద. నిష్క్రమించెను] ఓకలహప్రియా! రమ్ము. [దుర్గుణతో] రా అమ్మాయీ!

కలహప్రియా! సంకోచింపకుము. ఇది నాకు చిన్నప్పటినుండియు నలవాటు.

[దుర్గుణను ముద్దుపెట్టుకొనును.]

కల—అయ్యా! మీకామె పదవులనియ్యక నాలుకనొసంగెనేని మీకుగావలసినంత సంతోషము గానుండునుగదా!

గుణ—అయ్యో! ఆచిన్నది చిన్నగా మాటలైన నాడనేరదు.

కల—అమ్మా! కొంచెము తిరస్కారముగా మాటాడును. నాకునిద్రపట్టినంతసేపు గొణగొణలాడుచునేయుండును. మీరు దగ్గరనుండుటవలన నన్ను నోటిలోనే తిట్టుచున్నది.

దుర్గు—నీమాటలకు నీతేమి? చాతేమి?

కల—సరే. సంతోషమే; స్త్రీలుగుమ్మముదాటిరేని విగ్రహములవలె నెమ్మదిగానుందురు. ఇటనున్నంతసేపు ఘంటలవలె వాగుచుందురు వంటయింట గండుపిల్లులే! కోపము వచ్చినయెడల దయ్యములే! గృహకృత్యములు నెరవేర్చుటయందాటగాండ్రు. పక్కలమీదమాత్రము గృహిణులు.

గుణ—ఛీ. ఛీ. దుర్మార్గుడా.

కల—అమ్మా! ఇది సత్యము—లేనియెడల తురక కడుపున పుట్టినట్లే. స్త్రీలు ఆడుకొనుటకు నిద్రనుండి లేతురు; పనిచేయుటకు ప్రక్కపైకెక్కుదురు.

దుర్గుణ—నీవు నన్ను పొగడవద్దు.

కల—నేను పొగడనే పొగడను.

గుణ—కలహప్రియా! నన్నుపొగడుమనినయెడల నీవెట్లొనర్తువు?

కల—అమ్మా! నాకొపనిమాత్రము చెప్పకుండి. నేనెప్పుడును లోపములనే వెదకుచుందును.

గుణ—రా. రా. చూచెదను. తీరమున కెవరినైనను బంపితివా?

కల—చిత్తము పంపితిని.

గుణ—నాకెంతమాత్రమును సంతోషముగా లేదు. అయినను సంతోషముగానున్నట్లు నటించుచున్నాను. నీవు నన్నెట్లు పొగుడుదువో చెప్పుము.

కల—అదే, ఆలోచించుచున్నాను. అది నా మనస్సులోనుండి జిగురుకండెనుండి పక్షివచ్చినంత తేలికగా వచ్చుచున్నది. అయినను నాకుదోచినది విన్నవించెద.

గీ॥ తెలివిగలసతి సద్రూపకలితయైన
గుణములారూపమున కిచ్చువనఘుదశను.

గుణ—బాగుగనే పొగడితివి! సరే కురూపిణియైనచిన్నది తెలివిగలదైనయెడల నెట్లు పొగడెదవు?

కల—తెలివిగలదియైనయెడల నల్లనిదైనను తెల్లనిపెనిమిటిని సంపాదించును.

గుణ—ఛీ. ఛీ.

దుర్గుణ—అందమయినదయి తెలివితక్కువదైనయెడల?

కల—అందమయినవారు తెలివితక్కువవారుగానుండుట సాధారణముగా సంభవింపదు. అట్టివారొకప్పుడు తెలివితక్కువవారుగానున్నను మంచిపెనిమిటులనే సంపాదింతురు.

గుణ—ఇవి వాగుబోతులాడుకొనుమాటలు. వీనివలన బుద్ధిహీనులు సంతసింతురు. ఇక కురూపిణియై బుద్ధిహీనురాలగు స్త్రీయెట్లుపొగడెదవు?

కల—తెలివిగలవారను అందముగలవారును చేయుతప్పులకంటె నీచమగు నేరములజేయు బుద్ధితక్కువ కురూపిణులిదివరకెక్కడను బుట్టలేదు.

గుణ—ఓయి తెలివితక్కువవాడా! అధముల నగ్రాసనాధిపతులనుజేసితివే! సరే. మంచిరూపవతియును, గుణవతియునునగు స్త్రీనెట్లు పొగడెదవు? చెప్పుము.

కల—గుణవతియు,రూపవతియు, మితభాషిణియు, కోపరహితయు, గర్వహీనురాలునునగు భామినిగలదేనియామె మిక్కిలి పనికివచ్చును.

గుణ—ఏమిచేయుటకు?

కల—చాకలిపద్దులు వ్రాయుటకు.

గుణ—ఓయినిర్భాగ్యుడా! దుర్గుణా! ఇతడు నీమగడైన నీతనివలననేమియు నేర్చుకొనకుము. జయంతా. ఈతని వాక్యములు సత్యరహితములుగావా?

జయం—అమ్మా! ఈతడు నోటికివచ్చినరీతిని పలుకుచుండును. ఈతనికి విద్యాపరిశ్రమముకంటె యుద్ధపరిశ్రమము మిక్కిలియెక్కువ.

కల—కల (తనలో) అదిగో చెయ్యిపట్టుకొనుచున్నాడు: మంచిదే! బాగుగాచెప్పితివి. రహస్యమా! ఇంతమాత్రపు సాలిపట్టుతో జయంతునంతటి యీగను పట్టికొనియెదను! ఆ. నవ్వుచున్నావా? ఆనవ్వే నీకు సంకెళ్ళగా మార్చెదను. [లోపల బిగులు] జయద్రథుడు వచ్చుచున్నాడు. (ప్రకాశముగా)

జయం—నిజమే.

గుణ—మనముపోయి యాతని చూతము.

జయం—అతడేవచ్చుచున్నాడు.

[జయద్రథుడును సేవకులును ప్రవేశించుచున్నారు]

జయద్ర—ఓ నాప్రాణేశ్వరీ!

గుణ—ఓ నాప్రాణేశ్వరా!

జయద్ర—నాకింకను నిన్నిచ్చట జూచుటనాకు ఆశ్చర్యముగా నున్నది! నా మనంబు పరమానందంబున నోలలాడుచున్నది. ఎంత తుపాను! ఎన్నికష్టములు! ఆఁ. ఎంతసౌఖ్యము! ప్రతి తుపానునిట్టి సౌఖ్యముల నిచ్చునేని కెరటముల నాకాశమంటనిమ్ము. పాతాళమునకు బోనిమ్ము. ఇంతసౌఖ్య మెవ్వరికిని లభించదు.

గుణ—సర్వవ్యాపకుడైన పరమాత్ముడు మనపైకటాక్షించి మనసౌఖ్యము నంతకంత కింతకంతె నధికముగా జేయుగాత!

జయద్ర—అట్లేచేయుగాత! ఈమాటలుకావు. ఏది? ఇది. ఇదిసౌఖ్యము.

[ముద్దు పెట్టుకొనును]

కల—ఆఁ.ఆలాగా?బాగుగా శ్రుతియైనదే. తబురా హెచ్చినది. కొద్దిరోజులలోనే చిరతలు వెనుకకు త్రిప్పెదను.

జయద్ర—ప్రియసఖీ! కోటకుబోవుదము రమ్ము. నీకుతగిన సరమిచ్చట జరుగునను టకు సందేహము లేదు. స్నేహితులారా! మన యుద్ధంబులు సమాప్తిపొందెను. తురుష్క సైన్యంబులెల్ల నాశంబునొందినవి. కలహప్రియా! నీవు తీరంబున కేగి మనపెట్టెలను జాగ్రత్త చేయించుము. నావికుని గూడ కోటకులో దెమ్ము. ప్రాణేశ్వరీ! రమ్ము.

(జయద్రథుడు గుణవతి &c నిష్క్ర)

కల—కామపాలా! సముద్రతీరంబునకు శీఘ్రంబుగబోవుము. అచ్చట కొన్నిమాటల జెప్పెదను—అయినను ఇటురమ్ము. మాట. నీవుధైర్యశాలివేనా—జనులు కామ వికారమగ్నులై యున్నతరి వారిధైర్యంబు లధికమగునట—నామాటవినుము. ఈరాత్రి జయంతుడు పట్టణక్షేమము నరయుచు కోటపైకావచ్చును. మొదటిమాట గుణవతికిని జయంతునకును సంబంధము గలదని జయద్రథునితో జెప్పెదను.

కామ—జయంతునితోనే? అబ్బా! మాట చెప్పుట బహుకష్టము

కల—చెప్పెడిదంతయు వినుము. గుణవతి మొదట జయద్రథునిమాటలు చెప్పనేర్చు చూచివలచినది. జయద్రథుడు జయంతునంతటి రూపవంతుడుగాడు. గనుక గుణవతి మనస్సు మరలి జయంతునిపై తగులుకొనియున్నదనుటకు సందేహము లేదు.

కామ—పతివ్రతాశిరోమణియగు గుణవతియెడల నట్టిమాటలనుకొనగూడదు. ఆమె బహుయోగ్యురాలు.

[సశేషము.]

పద్మినియను రాజపుత్రరాణి. (౧౮౮-పుట శేషము.)

తన సైన్యములతో మరలిపోయిన దినముననే పద్మినిని ఒప్పగింతుమనియును, ఆమెతోకూడ చెలికత్తెలు దాసీలు మొదలగు పరివారజనమును ఢిల్లీపట్టణము వరకు నామెకు సహాయులుగా రాదలచిన స్నేహితురాండ్రు కొందరును కూడబయలుదేరుదురనియును, అల్లాగారికి వర్తమానముఁ జేసిరి. మరియు నామెతోకూడ రాజపుత్రస్త్రీలు మిగుల ఘనమైన కుటుంబములలోఁ జేరిన ఘోషాస్త్రీలగుటచే వారి పల్లకులను వింతకైన నెవ్వరును తెరవకూడదనికూడ తెలియపరచిరి. ఏడువందల సవారీలు తెప్పించి ప్రతిదానిలో నొక్కొక వీరభటుని కూర్చుండఁజేసి యారుగురు సిపాయిలకు బోయవాండ్రవేషము వేసి సవారి మోచుటకు నియమించి యీప్రకారమన్ని పల్లకులును తయారుచేసిరి. పద్మినిని తీసికొని శత్రువుని గుడారమును చేరిరి. గుడారములన్నియును కనాతులతో కప్పబడియుండెను. అక్కడ పల్లకులన్నియును దింపిరి. పద్మినిని శత్రురాజునకు స్వాధీనపరుచుట కియ్యకొనిరిగనుక ఆమె భర్తతో నొకయరగంట మాటాడుకొనుటకు సెలవడిగిరి. అందులకల్లా సమ్మతించినందున పల్లకులలో నొకదానియందు భీమ్సిరాజును కూర్చుండబెట్టి చిట్టూరుకుతీసికొనివచ్చిరి. తక్కిన దొంగస్నేహితులు ఢిల్లీవరకు పద్మినితోకూడఁ బోవుటకు సమ్మతించి పల్లకులలోనే యుండిరి. ఈమధ్యకాలములో పద్మినిరాకకై అల్లాగారు మిగుల త్వరపడుచుండెను. ఇంతలో పద్మినికి మారుగా పల్లకులలోనుండి యుద్ధభటులు బయలువెడలిరి. కాని అల్లాఉద్దీను తనసైన్యమును సిద్ధముగా నుంచియున్నందున చిత్తూరు భటుల నందరిని తరిమివేయుట కుత్తరువాసగెను. భీమ్సిగారి నొకయుద్ధతురగము పయి నెక్కించి వెనుకకుపంపి తక్కిన భటులందరును యుద్ధమునకుఁ గడకొనియందరును రణరంగమునందుఁ గూలిరి. భీమ్సిగారిని వెంబడించిన శత్రుసేనలు కోటగుమ్మమువరకు పరుగెత్తినను రాజు పట్టుపడలేదు అక్కడ చిత్తూరు భటులకును అల్లాఉద్దీను సైన్యములకును ఘోరమయిన యుద్ధము జరిగెను. రాజపుత్రుని సైన్యములకు సేనాధిపత్యము వహించి పైనిచెప్పిన "బయల్", "గోరా" అనువారు సేనాధిపత్యమును వహించి ప్రాణములయందలి కాంక్షవదలి తమ ప్రభువుయొక్కయు రాణియొక్కయు రక్షణయందే మనస్సునిలిపి భయంకరమయిన యుద్ధముచేసి అల్లాఉద్దీను సైన్యము నోడించిరిగాని భటముఖ్యులనేకులు మరణమునొందిరి. అల్లాఉద్దీను పరాజయుడై తన సైన్యముయొక్క నాశనమునకు మిగుల వగచి తన మనోభీష్టము నెరవేరక పోవుటకు దుఃఖించి తనదేశమునకు మరలిపోయెను.

తనసైన్యములను బలపరుచుకొని అల్లాఉద్దీను తిరిగి కొంతకాలమునకు చిత్తూరు పయి దండెత్తెను. చరిత్రములనుబట్టి చూడగా నిది ఆన ౧౩౦౩వ సంవత్సరము

నందు జరగినట్టు కనుపట్టుచున్నది. కాని ఫెరిస్టాఅను గ్రంథకర్త పదమూడు సంవ
త్సరములకు దరిమిలాను జరిగినట్టు చెప్పుచున్నాఁడు. రాజపుత్రుని సైన్యములన్నియు
నీల్గినకతమున అల్లాఉద్దీను సులభముగా కోటను ముట్టడిచెను. అప్పటి కందక
ముల జాడలు నేటివరకును కనుపించునని కొందరందురుగాని యది నిజముకాదు.
ఈదండయాత్రలను వర్ణించిన కవీశ్వరుఁడు కథ చమత్కారముగా వ్రాసియున్నా
డు. దినమంతయు యుద్ధమయినతరువాత రాత్రి సమయమందు రాజపుత్రుఁడు విశేష
ముగా నాలోచించుచు పరుండి తన పుత్రులు పండ్రెండుగురిలో నొక్కనినైనను
మరణమువాతనుండి తప్పించునుపాయము నాలోచించుచుండెను. అప్పుడు "నేనా
కలిగా నున్నాను" అని యొకధ్వని వినపడెను. కన్నులువిప్పిచూడగా దీపమువెలుతు
రున చిత్తూరుపట్టణముయొక్క అధిదేవత తనవైపునకు వచ్చుచున్నట్లు కనుపించెను.
నా బంధువులలో నెనిమిదివేలు మరణమునొందినను తృప్తికాలేదాయని రాణాగారు
పృచ్ఛచేసిరి. అందుకు ప్రభుకుటుంబములో కిరీటమునుధరించు పండ్రెండుగురునాకు
కావలెను. అట్లు ఇయ్యనిపక్షమున నీప్రభుత్వము తొలగిపోవును. అనిచెప్పి యంత
ర్హితురాలాయెను.

మరునాఁడు ప్రాతఃకాలమున సభికులనందర రావించి వారికి స్వప్నవృత్తాం
తమంతయు వాక్రుచ్చి చేయగల కార్యమునుగూర్చి వారియభిప్రాయమును వేడెను.
వారందరు నది నిజమయినది కాదనియును, మనోవికలమువలన సంభవించినదని
యును, అభిప్రాయపడిరి. అందుపైన వారినందరిని శీఘ్రసమయమందు రాగలందుల
కాజ్ఞనొసగెను. అప్పుడు తిరిగి యీదేవతకానుపించి వెనుకటివలెనే తనకోరిక
నెరుకపరిచి "మూఢులెందరుండిననేమి? ప్రతిదినము నొకరాజపుత్రుని సింహాసనాసీనుఁ
జేసి మూడుదినములవరకు నతని ప్రభుత్వసంపద విశేషముగా నుండునట్లుచేసి నాలు
గవదినమందు యుద్ధములో శత్రునిచేఁ జంపించి బలిఁగొందును. అందుల కియ్య
కొనినయెడల నేను చిత్తూరుదేశములో నుండెదను. లేనియెడల మరియొకరి నాశ్ర
యించెద"నని చెప్పి యంతర్ధానమాయెను.

పైనచెప్పఁబడిన సంగతి కవి చమత్కృతియనిగాని లేక శత్రుసైన్యములతోఁ
బోరాడుటకై ప్రోత్సాహపరుచుటకొరకు దేవిగారీప్రకారము చెప్పిరనికాని మన
మెంచినను, రాజపుత్రజాతివారందరు నామెపలుకుల నామోదించి దేవత యభీష్టము
ను నెరవేర్చుటకయి యందరును సమకట్టిరి. ముందుగా నెవరు బలియగుదుమని
ధైర్యశాలులగు సోదరులలో వివాదముపుట్టెను. తాను పెద్దవాఁడుగనుక తాను
ముందుగా పోయెదనని అర్సిగారుచెప్పిరి. ఆప్రకారమాయనను సింహాసనాసీనుఁ

జేసి, ఛత్రచామరములతో మూడుదినము లూరేగించి నాలుగవదినమం దాయనను బలియిచ్చిరి. ఆయన యనంతరము ఆజయసీగారు పోవుట కియ్యకొనిరిగాని ఆయన తండ్రిగారికి ప్రియపుత్రుడగుటచే తక్కిన సోదరులందరు కడతేరువరకు జీవించి యుండుటకు తండ్రిగారు వేడిరి. వంతుప్రకారము పదునొకండుగురు పుత్రులును కూలిరి. సోదరులలో నొకరుమాత్రము మిగిలియుండిరి. అప్పుడు రాజుగారు మంత్రులనందర రావించి చిత్తూరుదేశమునకై నేనిప్పుడు ప్రాణములువిడుతునని తెలియపరచెనుకాని యీకార్యమునకు ముందుగా "జోహూర్" అని పాడబడు ఘోరమయిన కృత్యము జరగవలసియున్నది. శత్రువులవలన పట్టుకోబడకుండ పట్టణపు స్త్రీలను నశింపుచేయుట జోహూర్ అనబడును. సూర్యరశ్మి తగలని ప్రదేశములందు భయంకరమైన చితి నొకదానిని పేర్చి యగ్నిని ప్రజ్వలింపజేసిరి. తరువాత చిత్తూరుదేశపు రాణివాసస్త్రీలు మొదలగువారు వేలకొలదిని ఆస్థలములకు పోవుచుండగా వారి భర్తలు మొదలగువారందరు చూచుచుండిరి. ఈగుంపునకు వెనుక సౌందర్యవతియగు పద్మిని పోవుచుండెను. వారిని గుహావెలుపలి గుమ్మమువరకు తీసికొనిపోయి లోపలికిఁ బంపి తలుపుమూసిరి. వారాలోపల ప్రజ్వరిల్లుచున్న యగ్నిలోఁబడి తార్తారులవలన మానభంగము కాకుండ ప్రాణములు విడిచిరి.

అనంతరము మృతినొందవలసిన దెవరని రాజునకును, కుమారునకును వాదము జరిగెను. తుదకు తండ్రిమాటలకు సమ్మతించి కుమారుడగు అజయిసీ కొద్దిమంది భటులతో శత్రుసైన్యమును దాటి ప్రాణమును రక్షించుకొనెను. తనకులము నిర్మూలము కానందుకు నెంతయు సంతసించి రాజపుత్రుఁడు తనభటుల రావించి వారలతోఁగూడి శత్రుసైన్యమువలన మరణమునొందెను. మనుష్యులులేక పాడుపడి పీనుగులతో నిండియున్నట్టియు, తన యభీష్టవస్తువగు పద్మిని మరణమునొందిన గుహనుండి బయలుదేరుచున్న పొగచే వ్యాపింపఁబడినట్టియు పట్టణమును అల్లా ఉద్దీను స్వాధీనపరుచుకొనెను. ఆదినము మొదలు నేటివరకును పద్మిని మృతినొందిన గుహ మిగుల పవిత్రమయినదిగా నెంచబడుచున్నది. నేటివరకును ఆగుహలోనికిఁ బోయినవా రెవరును లేరు. అచ్చటికిబోయిన యెడల గుహను రక్షించుచుండు సర్పము మనుష్యుల భక్షించునని యొకమూఢవిశ్వాసముకూడ గలదు.

ఈపైన చెప్పబడిన చరిత్ర చిత్తూరుదేశమందలి ప్రతిగృహములోను కథక్రింద చెప్పుకొనుచుందురు. ఆదేశపుస్త్రీలందఱును తమకు పద్మినివంటి యసమాన రూపలావణ్యాతిశయములుగల కుమార్తెలను కలుగఁజేయుటకు దైవమును నిరంతరము ప్రార్థించుచు మానభంగము రాకుండ కాపాడుటకు సర్వేశ్వరు ననవరతము వేడుచుందురు.

మహారాణీ సువర్ణమాయి. సి. ఐ.

మహారాణీ సువర్ణమాయి హిందూస్త్రీలలో మిగుల ఘనతకెక్కెను. ప్రాగ్ప్రతీచీదేశములయందలి శాస్త్రములు మొదలగునవి యభ్యసింపకపోయినను దేశమునకు సంఘమునకు ముఖ్యమయిన శాస్త్రములోననగా బీదలరక్షణము, వితంతువుల క్షేమమునకై పాటుపడుట, అన్నాతురులకన్నదానము చేయుట, అంధులు మొదలగు నిరాధారులకు వస్త్రములొసగుట, దారిద్ర్యముతో పోరాడుచుండు విద్యార్థులు కవీశ్వరులు మొదలగువారికి ద్రవ్యసహాయమొనరించుట, రోగులకుఁ దగిన చికిత్సలు చేయించి రోగనివారణము చేయించుట, మొదలగు కార్యములయందు మిగుల వాసిగాంచె. ఆమె తారతమ్యములనరసి దానము చేయుచుండును. ఆమె దయార్ద్రహృదయురాలు. ఆమె చేయు కార్యములన్నిటిలోను రాయి రాజీవలోచన రాయి బహద్దరుగారను పేరుగల యామెదివానుగారితో నాలోచించుచుండును. ఆయన శక్తిసామర్థ్యములు, విద్యానైపుణ్యము, సుగుణసంపద, బుద్ధికౌశలమును మిగుల శ్లాఘనీయములు. ఆమె మంచికార్యములు చేయనిదినమెద్దియు లేదు ఇట్టి సుందరి దేశమునకంతకు ఖ్యాతిఁ దెచ్చును. ఆమెను గౌరవించినందున గవర్నమెంటువారు పుణ్యాము రక్షించునట్లే యెంచబడుచున్నారు. ఆమెకు దీర్ఘాయుర్దాయము నొసగుట కందరును భగవంతుని నిరంతరము ప్రార్థించుచుందురు. ఆమెయొక్క ధర్మకార్యములను బట్టియు, సత్ప్రవర్తనను బట్టియు గవర్నమెంటువారామెకు బిరుదుల నొసగిరి. కాని యామెకీర్తి ప్రపంచమంతయు వ్యాపించి శ్రీ మహారాణీగారి వలనఁ గూడ మెప్పువడసెను. హిందూదేశస్థులలో నికనెవరికి నియ్యబడని "క్రౌన్ ఆఫ్ యిండియా" (Crown of India) అను బిరుదును శ్రీరాణీగారామెకొసగిరి.

మహారాణీ సువర్ణమాయిగారు జననమొందిన కాశింబజారు కుటుంబమునకు బాబూ అచేదివాన్ కృష్ణకాంతనంది గారు మూలపురుషులు. ఆయన వారన్ హేస్టింగ్సు గారికి మిగుల ఆపత్సమయములో సహాయులగుటచే మిగుల ఖ్యాతిగాంచి విశేషముగా ద్రవ్యమును సంపాదించిరి.

ఆ కుటుంబములోనివారగు రాజా కృష్ణనాథరాయి బహద్దూరుగారు ఈ చరిత్రకు నాయకురాలగు సువర్ణమాయిగారికి భర్తగారు. ఆన ౧౮౪౪వ సంవత్సరము అక్టోబరు నెల ౩౧వ తేదిని ఆయన ఆత్మహత్యవలన మరణమునొందిరి. ఆయన మరణానంతరము ఆయన వుయిలు ప్రకారము హానరేబిల్ ఈస్టిండియాకంపెనీవారు ఆయనతాలూకు యావదాస్తిని స్వాధీనపరచుకొనిరి. కాని ఆయన వితంతుగాతగు సువర్ణమాయిగారు కంపెనీవారిమీద మండల న్యాయస్థానములో (Late Supreme Court) వ్యాజ్యము తెచ్చిరి. లేటు మహారాజాగారు వుయిలు వ్రాసిన

సమయమందు మతిస్థిరత లేనట్లు స్పష్టముగా ఋజువుపరచబడినందున రాణీగారి పక్షముగా తీర్పు కాబడెను. అది మొదలు మరణకాలమువరకు ఆమె ద్రవ్యమును స్వలాభముకొరకు గాకుండ పరోపకారార్థము వ్యయపరుచుచు చిరమైన కీర్తిని సంపాదించెను. బంగాళా దేశములో ప్రతియింటను ఈమెను శ్లాఘించనివారు లేరు.

ఆన ౧౮౨౭వ సంవత్సరమునందు బురదవాన్ పరగణాలో చేరిన భట్టకోలు గ్రామమునందు దుద్భవమయి ఆన ౧౮౩౮వ సంవత్సరము వైశాఖమాసమునందు మహారాణీ సువర్ణమాయిగారు వివాహము చేసికొనిరి. దేశస్థుల స్థితిని చక్కపరుచుటకు ప్రయత్నములు చేసి కీర్తి సంపాదించిన దయార్ద్ర హృదయులగు స్త్రీలనేకులుండినను వారిలో నెవరికిని మహారాణీ సువర్ణమాయిగారికి గల దయారసము ను అపరిమిత దాతృత్వమును లేవు. ఆమె దానధర్మములయందు మిగుల పరిశీలనతో ప్రవర్తించుచు. ౧౮౪౭వ సంవత్సరములో రాష్ట్రము రాణీగారి స్వాధీనము కాబడినప్పుడు అదివరకు చేయబడిన యప్పులు విశేషముగానున్నవి. అప్పుడు తన క్రిందియుద్యోగస్థులలో నొకరయిన రాయి రాజీవలోచనరాయి బహద్దరుగారిని దివానుగా నియమించి ఆయనయొక్క బుద్ధిచాతుర్యము చేతను, మంచియాలోచనచేతను, వివేకము చేతను, ఆమె యప్పులన్నిటిని తీర్చివేయుటయే కాక యిప్పుడు ప్రతిసంవత్సరము అపరిమితమైన ద్రవ్యము వచ్చునట్లు రాష్ట్రమును చక్కపరిచెను. రాజ్యమువలన వచ్చు ద్రవ్యమును భూములు మొదలగువానిని వృద్ధిపరుచుటయు, సైన్యముల స్థితిని రహితుల క్షేమమును బాగుచేయుటయు, యోగ్యమయిన కార్యములనన్నిటిని చేయించుటయు మొదలగు పనుల క్రింద వినియోగపరుచుచుండెను. మహారాణీగారెంత దయార్ద్రహృదయులైనను, ఆమె దివానుగారి యోగ్యతనుబట్టి యామె కార్యములన్నియు నిర్విఘ్నములుగా కొనసాగెను. లేనియెడల దేశాచారమునుబట్టి జనానావదలని యామెను చేయు ప్రయత్నములన్నియు నిష్ఫలములై విశేషముగా నష్టము సంభవించియుండును. ప్రజాసంరక్షణార్థమయి యామె చేసిన ఘనమైన కార్యములకు మెచ్చి ౧౮౭౧వ సంవత్సరము ఆగష్టు నెల ౧౦వ తేదిని గవర్నమెంటువారు 'మహారాణీ' యను పట్టము నామెకొసగిరి. అందును గురించిన శాసనము (Sunned) ఆసంవత్సరము అక్టోబరు ౧౩వ తేదిని కాశింబజారు దేవిడిలో జరిగిన దర్బారులో రాజషాయిడివిజన్ కమీషనరుగారయిన యి, డబ్లియు, మలోనీగారగ్రాసనాధిపత్యము వహించి యామెకిచ్చిరి. ఈ ఘనమైన హిందూసుందరికి గవర్నమెంటువారు చేసిన మర్యాద లింతటితో ముగించలేదు. ఆన ౧౮౭౫వ సంవత్సరము మార్చినెల ౧౨వ తేదిని సాధారణపు నిబంధనలకు వ్యతిరేకముగా, మహారాణీగారి దాతృత్వమును మిగుల కొనియాడిరి. ఆమె కోరినమనుష్యునికి "మహారాజా" అను కితాబు నిచ్చుటకును బంగాళాదేశపు లెఫ్టట్

నెంటు గవర్నరుగారితో ఆలోచించి ఆమెరాష్ట్రమునకు తగినవారి నెవరినైనను వారసుగా నేర్పరుచుకొనుటకును గవర్నమెంటువారామెను కోరిరి. ౧౮౭౪వ సంవత్సరమునందు గలిగిన దేశక్షామమును నివారించుటకయి గవర్నమెంటువారికి తోడ్పడి యామెచేసిన ద్రవ్యసహాయ దాతృత్వమునుపట్టి గవర్నమెంటువారామెకీగౌరవమునొసంగిరి. ఇంతేకాదు. ఇంతకంటె విశేషమయిన గౌరవములను కూడ కొద్దికాలములో కనుపరిచిరి. ౧౮౭౮వ సంవత్సరము జనవరినెలలో నామెకు బంగాళాదేశమందలి స్త్రీలలో నెవరికి నియ్యబడని సి. ఐ. పట్టము నొసగిరి. ఆసంవత్సరము ఆగష్టు నెల ౧౪వ తేదీని ఆడిషినల్ కమీషనరుగారగు యఫ్. బి. పీకాక్కుదొరగారు కాశింబజారు దేవిడిలో జరిగిన సభలో సదరుపట్టముతో సంబంధించిన చిహ్నముల నామెకునిచ్చిరి. ఆసమయమునందు బంగాళాదేశపు లెఫ్టెనెంటు గవర్నరుగారితరఫున పీకాకుదొరగారీప్రకార ముపన్యసించిరి.

"మీకు ఇప్పుడు జరుపబడిన గౌరవము మీయొక్క దాతృత్వమునుబట్టియు మీ సుగుణ సంపత్తినిబట్టియునని నేను మనవిచేయుచున్నాను. మీవలన నుపకారము నొందినట్టియు, మీయొక్క పరిపాలనా సామర్థ్యమును, కౌశలమును నాకంటె విశేషముగా నెరిగియున్నట్టియు మహాజనులనేకు లీసభయందుఁ జేరియున్నారని నేను నమ్ముచున్నాను. అయినను ఇట్టిసమయమునందు మీయొక్క గుణాతిశయమునకు మెచ్చి శ్రీ మహారాజ్ఞీ చక్రవర్తినిగారు మిమ్ములను సమ్మానించినందున మీరుచేసిన ఘనమయిన కార్యముల కొన్నిటి నిందుఁ జెప్పబూనితిని. మీరు రాజ్యమునకు వచ్చినదిమొదలు మీరు ప్రజాసంరక్షణార్థమై చేసిన పనులనేకములు గలవు. కాని నేను గడచిన కొన్నిసంవత్సరములలో జరుపబడిన కార్యములనుమాత్రమే నేనిక్కడ చెప్పబోవుచున్నాను. వానియందన్నిటిలోను ఈక్రింద చెప్పబోవువవిమాత్రము వాక్రుచ్చెదను. వానినిబట్టి మీరుచేసిన కార్యము లనంతములనిన సంగతి స్పష్టపడుచున్నది. అవియేవనగా ౧౮౭౧-౭౨ సంవత్సరములలో మీరు చిటగాంగులో నావికులకొరకు కట్టబడిన యింటివిషయమయి మూడువేలరూపాయల నిచ్చియున్నారు. మేదినీపురము (Midnapore) పాఠశాలకు వేయిరూపాయలును కలకత్తా చర్చిహాస్పిటల్ (ఆసుపత్రి)కి వేయిరూపాయిలును, జస్సూరునందలి ఖైరాచ్ నదిని వృద్ధిపఱుచుటకయి వేయిరూప్యములును, మూర్షడాబాద్ పట్టణమందలిక్షామమును నివారణచేయుటకు వేయిరూపాయలును దయచేసియున్నారు. ౧౮౭౨-౭౩ సంవత్సరములలో ౧౫౦౦ రూపాయలు బెథ్యూన్ బాలికాపాఠశాలకును, బొగ్రా పాఠశాలకు ౫౦౦రూపాయలును, క్రొత్తగా స్థాపింపఁబడిన నేటివ్ వైద్యశాలకు ౬౦౦౦ రూపాయలును, జ్వరములవలన బాధనొందు జనుల సంరక్షణార్థము ౧౫౦౦ రూపాయలును, బహరాంగంజీరోడ్డుకు ౧౦౦౦రూపాయలును, ఇప్పింపయున్నారు.

౧౮౭౪-౭౫ సంవత్సరములలో మీరుచేసిన యితరకార్యములుగాక మూర్షిడాబాద్, దినాజ్‌పూర్, బోగ్రా, పబ్నా, ౨౪ పరగణాలు, నడ్డియా, బురదవాన్ దేశములలో కలిగిన క్షామమునుండి ప్రజలను రక్షించుకొరకు లక్ష పదివేల రూపాయలను వ్యయపర్చి యున్నారు. మరుచటి సంవత్సరమునందు బరహంపూర్ శాస్త్రపాఠశాలకు వేయిరూపాయలును, రాజమాయిమద్రాసాకు ౫౦౦౦ రూపాయలును, కటకం శాస్త్రపాఠశాలకు ౨౦౦౦ రూపాయలును, గారోకొండలమీది వైద్యశాలకు ౫౦౦ రూపాయలును, ఇచ్చియున్నారు. ౧౮౭౬-౭౭ సంవత్సరములలో కలకత్తాలో మిస్‌మిల్మాన్ దొరసానిగారిచే స్థాపింపబడిన బాలికా పాఠశాలకు ౧౦,౦౦౦ రూపాయలును, రంగపూర్ హైస్కూలుకు ౪౦౦౦ రూపాయలును, అలిఘర్ కాలేజికి ౧౦౦౦ రూపాయలును, కలకత్తాలోని జంతుశాస్త్ర సంబంధమయిన తోటలకు (Zoological Gardens) ౧౪౦౦౦ రూపాయలును, కలకత్తాలో క్షామనివారణార్థ మేర్పడిన సంఘమునకు ౮౦౦౦లును, బేకర్‌గంజిలో తుపానువలన బాధపడినవారిని రక్షించుటకు ౩౦౦౦ రూపాయలును, ఇచ్చినారు. ఆఖరున నిరుటిసంవత్సరము బీదల కష్టమునుగలుగజేయు వస్తులను కొనుటకు ౧౧,౧౨౧ రూపాయలును, జంగిపూర్ వైద్యశాలకు ౫౦౦ రూపాయలును, చెన్నపట్టణమందలి క్షామనివారణకొరకేర్పరచిన మూలధనముకు (Fund) రు ౧౦,౦౦౦లును, దేవాలయములో స్వదేశస్థులకు కట్టబడిన గృహమునకు రు ౧౦౦౦లును హవురా వైద్యశాలకు రు ౫౦౦లును కలకత్తాప్రాగ్దేశ విద్యాపాఠశాలకు రు ౩౦౦౦ లును నడ్డియా బంకురా జిల్లాలలో నగ్నివలన చెరుపుగలిగిన జనులను రక్షించుటకు రు ౧౦౦౦లును కలకత్తాజిల్లాలో బీదలకు దానముచేయుటకయి స్థాపింపబడిన సంఘమునకు రు ౫౦౦లును మెడ్డానల్డు ఇండియా సంఘమునకు రు ౧౦౦౦లును రోగులయిన స్త్రీలకొఱకు మిస్‌ఫెండాల్‌గారేర్పరచిన శాలకు రు ౧౦౦౦ లును ఇప్పించియున్నారు. గడచిన కొన్నిసంవత్సరములలో మీరుచేసిన దానధర్మముల విషయమంయి పైనిచెప్పియున్నాను. పైనచెప్పినసంవత్సరములలో మీరుచేసిన మంచి కార్యము లనేకము లున్నవి. వానినన్నిటిని చెప్పుట నిక్కడ మానివేసినాను. ఆసంవత్సరములలో పైనిచెప్పినప్రకారము మీరు రెండులక్షలరూపాయలు వ్యయపరిచియున్నారు. ఇవిగాక తక్కిన చిల్లరపనులు మొదలగువానికి మూడులక్షలు దాదాపుగా కర్చుచేసియున్నారు. కాబట్టి ౧౮౭౧ సంవత్సరము మొదలు నేటివరకును ధర్మకార్యములక్రిందను ప్రజాసంరక్షణార్థముక్రిందను సుమారు ౫౨౫౦౦౦రూపాయలను వినియోగపరిచియున్నారు. సదరుద్రవ్యము మీకువచ్చు ఆదాయములో నారవ

వంతై యున్నది. పైన చెప్పబడిన ద్రవ్యముయొక్క మొత్తము విశేషమయినను, మీరు దానము చేసిన విధమునుచూడగా మిగుల శ్లాఘనీయమయి యున్నది. ఈదేశమం దనేకులు ద్రవ్యమును మంచిపనులక్రింద వినియోగపరిచినను పేరు ప్రతిష్ఠలు సంపాదించుటకుగాని లేక మరియొకవిధముగా బహుమతుల నందుటకుగాని యుద్దేశింతురు. కాని మీవిషయములో నట్టిదేమియు లేదు. మిమ్ములను సహాయము చేయుమని కోరక మునుపే మీరు తగినద్రవ్యమును మంచిపనులకొరకు వినియోగపరచి యితరులవలన తిరిగి మెప్పును వడయుటకు ప్రయత్నించుట యెంతమాత్రము లేదు. కుడియెడమలు లేకుండ ఇతరులవలన లాభమేమియు నపేక్షింపక మీరు ధర్మకార్యములను చేసి యున్నారు. అట్లుచేయువారు బహుకొద్దిగా నున్నారు. మీ పరిపాలనా విషయమయి నేను విశేషము చెప్పనక్కరలేదు. మీకు బంగాళాదేశము, పశ్చిమోత్తర పరగణాలలోను పదిజిల్లాలలోనున్న యిష్టానిష్టవిషయమయి మీరుచేయుచున్న పరిపాలనాపద్ధతి ప్రపంచమునందందరికిని విశదమయియేయున్నది. ఈప్రకారము రాజ్యము చేసిన స్త్రీలు విశేషముగా కనుపించరని నేను తలచెదను. మీయొక్క దివానుగా గారైన బాబూ రాజీవలోచనరాయిగారి బుద్ధికౌశలముతో మీరు మీప్రజలను చీమకాలంతయిన నొవ్వనియ్యక సిస్తులుమొలగునవి వసూలుచేయుచు ప్రజలసౌఖ్యమునే మీసౌఖ్యముగా నెంచుచు చిరమైన కీర్తిని సంపాదించియున్నారు."

పికాకుదొరవారు శ్లాఘించిన దానధర్మములు విశేషమయినను, దరిమిలాను కూడ మహారాణీగారు వారికి సంవత్సరమునకు వచ్చు ఆదాయములో లక్షరూపాయలు ప్రజాసంరక్షణార్థమయిన కార్యములయందు వినియోగపరుచుచున్నారు. ఈమంచిపనులు ఆమెస్వాధీనములోనున్న గ్రామములలోనే కాదు, ఇకను ఇతరస్థలములయందుకూడ చేయుచున్నారు. కలకత్తాలోనున్న పట్టణముతో చేరిన పేటలలోనుకూడ రాణీగారికిని విశేషమయిన యాస్తిగలదు. దేశములో నేదైన కష్టము వచ్చినను, ప్రజాసంరక్షణార్థమైన కార్యములను చేయవలసివచ్చినప్పుడును తక్షణమే దివానుగారామెకు తెలియపరుచుటయు, వెంటనే యామెయొక్క బొక్కసమునుండి యమితమైన ద్రవ్యమును వానిక్రింద వినియోగపరుచుటయు జరుగుచుండును. హిందూస్త్రీలలో కాశింబజారులోని మహారాణీసువర్ణమాయిగారివలె ఘనమైనపుణ్యకార్యములు చేసి స్థిరమైన యశస్సును సంపాదించిన స్త్రీ మఱియొకరు గానరారు.

కొద్దికాలముక్రిందట బరహంపూరు శాస్త్రపాఠశాలకు నెలకు ౧౨౫౦ రూపాయల చొప్పున నామె ద్రవ్యములోనుండి దానము చేయుటకు దివానుగారికి ఆజ్ఞాపించెను.


[సశేషము.]

ఆ. సుందరరామయ్య.

జంతుస్వభావచరిత్రము. (౧౮౦-వ పుట శేషము.)

చిఱుతపులి.

ఈ జంతువు సమస్త విషయములయందును పులిని పోలియుండును గాని పరిమాణమునందుమాత్రము కొంత చిన్నదిగా నుండును. పులికివలె దీనికి శరీరముమీఁద చాఱలుండక పచ్చని దేహముమీఁద నల్లని మచ్చలుండును. ఈ మచ్చలన్నియు నొక్క పరిమాణము కలవి గాక కొన్ని చిన్నవిగాను కొన్ని పెద్దవిగాను నానావిధములుగా నుండును. వీపుమీఁదను ప్రక్కలను తోక మొదటను నుండు మచ్చలు చుట్టును నల్లగానుండి నడుమను తెల్లవెండ్రుకలు కలవిగా నుండును. చర్మముయొక్క పసిమి వర్ణము వీపుతట్టున దట్టముగానుండి క్రిందికి రాను రాను పలచనయి కడుపు కడకు వచ్చునప్పటికి కొంచెము తెల్లచాయకు దిగును. కడుపుమీఁది వెండ్రుకలు తెల్లగా నుండును. ఈ విచిత్రములైన మచ్చలచేత చిఱుతపులి పెద్దపులికంటెను సుందరతరమయినదిగా నుండును. ఈప్రక్కనున్న పటమునందు చిఱుతపులియొక్క రూపమును గనుఁగొనవచ్చును. దాని శరీరము తల మొదలుకొని తోఁకచివరవఱకును అయిదు మొదలుకొని యెనిమిదడుగుల వఱకును పొడుగుండును. మిక్కిలి పెద్దదిగా నుండు చిఱుతపులియొక్క దేహము తోకగాక నాలుగైదడుగుల పొడుగుండును. ముందటి కాళ్ళవద్ద దానియెత్తు రెండడుగు లుండును. ఇవి పులులవలె నీఖండమునందే గాక యాఫ్రికా ఖండమునందును, అమెరికా ఖండమునందును గూడఁ గలవు. చిఱుతపులులు హిందూస్థానమునం దంతటను గలవు. హిమాలయ పర్వతములయందును, బంగాళము మొదలగు దేశములలోని తేమగల యడవులయందును, ఉండు చిఱుతపులులు కొంచెమెత్తు దాళుకలవిగాను పెద్దమచ్చలు కలవిగాను నున్నవి. చిఱుతపులులలోఁ గొన్ని నల్లనివికూడఁ గలవు. ఇవి దక్షిణ హిందూదేశమునందును దక్షిణ మళయాళమునందును గల పర్వతములలో మాత్రము కానఁబడుచున్నవి. అయినను నల్లని చిఱుతపులులు నల్ల పిల్లలనుమాత్రమే పెట్టక పిల్లులవలె మచ్చలుగల పిల్లలనుగూడ పెట్టుచున్నవి.



చిఱుతపులులు పెద్దపులులంత బలముకలవి కాకపోయినను వానికంటెను మిక్కిలి యవయవ లాఘవము కలవిగాను చుఱుకయినవిగాను ఉన్నవి. ఇవి చెట్లను

సహితమవలీలగా నెక్కఁగలవు; బయలిమీఁద సహితము పెద్దదాఁట్లు వేయుచు పరుగెత్తఁగలవు. ఇవి సాధారణముగా గ్రామ సమీపారణ్యములలో వాసము చేయుచు, పగలెల్లను పొలములలోనో పొదలలోనో దాగియుండి, రాత్రి పడినతరువాత బయలుదేరి గొఱ్ఱెలను, మేకలను, కుక్కలను, ఎత్తుకొని పోవుచుండును. చిఱుతపులి జంతువులనిమిత్తము సంచారము చేయునప్పుడు మనుష్యుల కంతగా భయపడదు; ఒకానొకప్పు డది యిండ్లను జేరియున్న దొడ్లలోను గుడిసెల లోనుగూడఁ బ్రవేశించి జంతువుల నీడ్చుకొనిపోవును. పులికివలె దీనికి నీరు చేరువ నుండవలసిన యావశ్యకము లేదు. మండు వేసవికాలములో సహిత మిది చుట్టుపట్ల నెక్కడను నీరులేని చిఱుపొదలుగల కొండలలో వాసము చేయును. దీనిశరీరము మనసువచ్చినట్లెల్ల వంగెడు స్వభావము కలదయినందున, చిఱుతపులి శరీరమును ముడుచుకొని యించుమించుగా భూమితోసమానముగాఁ జేసి దగ్గఱనుండి పోవువారికి సహితము కనఁబడకుండ నద్భుతముగా దాగియుండఁగలదు. ఇది పులికంటె నధికధైర్యము గలది. ఎదుటఁబడినపశువున వెనుకతీయక ధైర్య సాహసములతో నెదిరించి మరలిమరలి పైఁబడి మహా భయంకరముగా పోరాడును. వీనిలో పెద్దజాతి చిఱుతపులులు పశువులను, గుఱ్ఱములను, గాడిదలను, లేళ్ళనుకూడ పట్టుకొని చంపి యీడ్చుకొని పోవును. చిఱుతపులుల కీమాంసమును ఆమాంసమును అని యాహారనియమము లేదు. అవి యన్నివిధములయిన మృగములను పక్షులను పురుగులనుకూడ భక్షించును; అవి చెట్లమీఁదికి దుమికినట్లే పిచ్చుకమీఁదికిఁగూడ గంతు వేసి పట్టుకొనును. అవి యణుమాత్రమును భక్తిలేనివై మనుష్యులు దైవములనుగాఁ జూచి పూజించెడు హనుమంతు కోఁతులమీఁదఁబడి నిర్దయబుద్ధితో వానిని పరమపదమునకుఁ జంపి వానిమాంసముతో తాము సుఖపారణచేయును. మర్కటమాంసము వీని కతిప్రియమయినందున, ఇవి కోఁతులకు గర్భశత్రువులయి వానిపాలిటి కపమృత్యుదేవతలుగా నుండును.

చిఱుతపులు లప్పుడప్పుడు మనుష్యులను పట్టుకొనుటకూడఁ గలదు. అవి మనుష్య భక్షకము లయినప్పుడు వానికిఁగల ధైర్య సాహసాదులనుబట్టి పెద్దపులులకంటెను హానికరమయిన వగును. ౧౮౯౭వ సంవత్సరమునకును ౧౮౯౮వ సంవత్సరమునకును మధ్య భాగల్పురమునకు దక్షిణమునను మధ్యపరగణాలలోని సినాయి ప్రాంతములయందును చిఱుతపులులు నరమాంసభక్షణమున కారంభించి రాత్రులయందిండ్లలో దూరియు పొలములలో మంచెల కెగఁబ్రాఁకియు పురుషులనక స్త్రీలనక శిశువులనక దొరకినవారి నెల్లను జంపసాగెను. సినాయి ప్రాంతములయం


డొక్క చిఱుతపులి రెండు సంవత్సరముల లోపల నించుమించుగా రెండువందల మనుష్యులను జంపి పిమ్మటఁ జంపఁబడెను. ఈజంతువు కోపమువచ్చినప్పుడు తప్ప సాధారణముగా నఱవదు. మాఘఫాల్గుణమాసములయందు చిఱుతపులి పిల్లలను పెట్టును. ఒక్కొక్కసారి రెండుమొదలుకొని నాలుగింటివఱకును పిల్లలుపుట్టును. గర్భమును ధరించుకాలమును పిల్లలెనుగుకాలమును వీనికిని పులులకును సమానముగానే యుండును. చిఱుతపులు లతిధైర్యసాహసములు కలవగుటచేత వీనిని పట్టుకొనుట పులులను పట్టుకొనుటకంటె సులభము. పులిపిల్లలవలెను సింహపుపిల్లలవలెను వీని పిల్లలు పట్టుపడిన తరువాత శీఘ్రముగా మచ్చికపడవు. ఒకవేళ మచ్చికపడినను వానినెప్పుడును విశ్వసించి యుండరాదు. చిఱుతపులిని పట్టుకొనుటకయి దూడనో మేకనో కుక్కనో మచ్చు పెట్టుదురు. ఇది సాధారణముగా చెట్లమీఁద వాసముచేయుటగనుక దీనిని కొందఱు చెట్టుపులియనియుఁ జెప్పుదురు.

చిఱుతపులి మిక్కిలి జాగరూకతయు నుపాయశాలిత్వమును కలదిగా నున్నది. ఒకచిఱుతపులి యొకనాఁటిరాత్రి యొక సేనానివేశమునకు సమీపముననున్న తాటాకులయింటిలోఁ బ్రవేశించెను. నాఁటి పగటిపూట నొకయెద్దు చంపఁబడినందున దాని యవయవము లాయింటిలో దూలమునకు వ్రేలాడఁగట్టఁబడినవి. ఆయింటి లోనికేదో పెద్దజంతువు పోయినట్టు అలుకుడుకాఁగా సమీపమునఁ గావలి కాచుచున్నభటుఁడు కేకవేసెను. ఆ కేకవిని జనులనేకులు దీపములుపట్టుకొని లోపలప్రవేశించి యన్నిగదులను వెదకిరిగాని యెక్కడను ఏదియుఁ గనఁబడలేదు. అంతట వారందఱును వెడలి పోఁబోవుచుండఁగా వారిలో నొకఁడు పయివంకఁజూచి, వ్రేలాడఁగట్టిన మాంసమునకు మీఁదుగా నడికొప్పునంటిపట్టుకొనియున్న చిఱుతపులిని కనిపెట్టి తక్కినవారితోఁ జెప్పెను. తనజాడ వారుకనిపెట్టినట్టు తెలియఁగానే యది మాంసఖండము నొకదానిని నోటకఱచుకొని గుబాలున క్రిందికిదుమికి, అడ్డమువచ్చినవారినెల్ల గోళ్ళతో బరికి, యొక కిటికిలోనుండి యావలికిదుమికి పాఱిపోయెను. దానిజాడ కనిపెట్టి తోడివారికిఁ జెప్పిన యాకావలిభటుఁడుకూడ దాని గోళ్ళవల్ల నయిన గాయములవల్ల మంచమెక్కి కొన్నివారములు బాధపడెను.

చిఱుతపులిని వేటాడుటకయి యూరకుక్క పనికివచ్చినట్టుగా వేటగానికి మంచిజాతి వేటకుక్కలు తోడుపడఁజాలవు. మంచిజాతికుక్క సాహసించి నిశ్శబ్దముగాపోయి ధైర్యముతో మీఁదపడఁగానే యాచిఱుతపులి కత్తులవంటి తనవాడిగోళ్ళతో దానిని చీల్చివేసి క్షణములో చంపివేయును. ఇఁక నూరకుక్కలో సాహసించి మీఁదికిపోఁజాలక, అదియున్నవంకకుఁబోయి యరణ్యములు ప్రతిధ్వనియిచ్చు

నట్లుగా నఱచుచు, దానిని జూచి భయపడి యాత్మరక్షణార్థముగా వెనుకకుఁ బరుగెత్తుకొని వచ్చుచుండును. దానినిబట్టి వేటకాఁడు చిఱుతపులియున్న తావు కనిపెట్టి బాణప్రయోగముచేతనో గుండుదెబ్బచేతనో దానిని సులభముగాఁ జంపుటకు శక్తుఁడగును. ఒకానొకప్పుడీయూరకుక్కలు గ్రామసంరక్షణార్థము కూడ మిక్కిలి యుపయుక్తములుగా నుండును. ఈదేశములో ప్రతిగ్రామమందును మాలకుక్కలు మందలుమందలుగా నుండును. రాత్రివేళ చిఱుతపులి యొకగ్రామములోఁ బ్రవేశించి యఱవఁగానే యాకుక్కలన్నియు గుంపుగాఁజేరి గొంతు పగులునట్లుగా నొక్కపెట్టు నఱచుచు, అన్నియుఁజేరి దానిమీఁదపడి చంపుటకయి పరుగెత్తుచున్నవో యనునట్లుగా ధ్వనివచ్చిన వైపునకు ముందుకు పరుగెత్తును. అప్పుడా జంతువు వానికంటఁబడినపక్షమున, ఊరంతయు మాఱుమ్రోగునట్లుగా మొఱుగుచు నదినఱ కెంతవేగముగా ముందుకు పరుగెత్తుకొని వచ్చినవో యిప్పుడంతవేగముగా భీతిచేత వెనుకకు పరుగెత్తుకొని పోయి, అది తమ్ము తఱుముకొని వచ్చుచుండలేదన్న ధైర్యము కలిగినప్పుడు మరల ముందుకుతిరిగి కూయుచుండును. కొన్ని సమయములయందు చిఱుతపులి కుక్కలను మనుష్యులసమీపమునుండి తనయొద్ద కాకర్షింపవలెనన్న యుద్దేశములోనే గాండ్రించుచుగాన, తనగాండ్రింపు విని సంరక్షకులుగానున్న మనుష్యులను దూరముగావిడిచి మొఱుగుచు పరుగెత్తుకొనివచ్చిన కుక్కలలో నొకదానిని నోటఁగఱచుకొని నాటికి గ్రామమున కభయహస్తమిచ్చి మరల తానువచ్చిన యరణ్యములో దూరును.

ఈ హిందూదేశములో మంచుపులియని చెప్పఁబడెడి యింకొకజాతి చిఱుతపులి గలదు. అది హిమవత్పర్వత ప్రాంతములయందు మాత్రము కానఁబడుచున్నది. దానిబొచ్చు మిక్కిలి దట్టముగాను పొడుగుగాను నుండును. దాని పైభాగము కొంచెము పసుపుదాళుగల బూడిదవర్ణము కలదిగాను, కడుపువైపు క్రిందిభాగమంతయు తెల్లరంగు కలదిగాను, ఉండును. శరీరము నిండను నల్లనిమచ్చలుండును. ఈప్రక్కపటమునం దీమంచుపులియొక్క రూపము చూపఁబడియున్నది. దీనికి వీపుమీఁదను, ప్రక్కలయందును మచ్చలు చిఱుతపులి వానికంటె పెద్దవిగాను, నడుమ తెల్లగానుండి చుట్టును నల్లనియుంగరములు కలవిగాను, ఉండును, తలమీఁదను, కాళ్ళమీఁదను, గలమచ్చలలో మధ్య తెల్లబొచ్చుండదు; కడుపుమీఁదమచ్చలే



స్పష్టముగా కనఁబడవు. ఇవి పర్వతములలో మిక్కిలి యున్నత ప్రదేశములయందు వసించుచు, శీతకాలమునందు మాత్రము కొంచెము దిగువకు వచ్చును. ఇవి యడవి గొఱ్ఱెలను, అడవి మేకలను, చెవులపిల్లులను, పక్షులను, పట్టి భక్షించును. ఇవి కొన్ని సమయములయందు పర్వత పాదములయందున్న గ్రామములలోనికి వచ్చి గొఱ్ఱెలను మేకలను కుక్కలను చంపి యెత్తుకొనిపోవుట గలదుగాని మనుష్యులమీఁద మాత్ర మెప్పుడును కలియఁబడుట కానము.

ఈరీతిదే యమరికాఖండమునం దింకొకజాతి చిఱుతపులి గలదు. దానిరూపు మీఁదిప్రక్క పటమునందుఁ జూపఁబడి యున్నది. అదియు మనదేశమునందలి చిఱుతపులివలెనే చెట్లు నవలీలగా నెక్కఁగలదు. అది కోఁతుల నిమిత్తము వేచియుండి యవి యొక చెట్టు మీఁదినుండి యొకచెట్టుమీఁదికి దుముకునప్పుడు వానిని పట్టుకొనును. అది చేపలను సహితము పట్టుకొని తినునని చెప్పుదురు. అది యొకానొకప్పుడు గొఱ్ఱెలమందలమీఁద పడి విశేష నష్టమును కలిగించును. చిఱుతపులి




మచ్చలవలెఁ గుండ్రముగా నుండక దీనిమచ్చలు కోణములుగలిగి చుట్టును నల్లబొచ్చును మధ్యను తెల్లబొచ్చును గలిగి పెద్దవిగా నుండును, దీనిరొమ్ముమీఁద రెండు మూడు చారలుండును. ఇది గుఱ్ఱములవంటి పెద్దజంతువులు మొదలుకొని ఒల్లెలవంటి చిన్నజంతువులవఱకును సమస్తజంతువులను పక్షపాతమును జాతిభేదమును లేక దొరకినప్పుడు పట్టి భక్షించును. ఇది గుఱ్ఱములవంటి పెద్దజంతువును పట్టుకొనవలసినప్పుడు చెట్టుకొమ్మలలో దాగియుండి యాకస్మికముగా దాని వీపుమీఁదకు దుమికి గొంతుక్రోవి కొఱికి చంపును. ఈచిఱుతపులిని "జాగూర్" అని పిలుతురు.

ఇదిగాక సింహమువంటి యింకొకజాతి జంతువుకూడ అమెరికాఖండమునందుఁ గలదు. దానిని "ప్యూమా" యని పిలుతురు. ఇదియు సింహమువలెనే బూడిదరంగు కలదిగానే యుండునుగాని దీనికి మెడమీఁద కేసరములుగాని తోకచివరను కుచ్చుగాని లేవు. అంతేకాక దీనియందు చిఱుతపులివలె చెట్లెక్కు నేర్పుకూడఁ గలదు. ఇది మనుష్యులజోలికి సాధారణముగా రాదుగాని కొన్ని సమయములయందు మనుష్యులనిమిత్తమయి వేచియుండి బహుదూరమువఱకు వెంబడించి పట్టుకొనుచుండుటయుఁ గలదు.


పిల్లిజాతిలోఁ జేరిన యిటువంటి ఘాతుకమృగములు పులియంత పెద్దవి మొద

లుకొని పిల్లియంత చిన్నవానివఱకును పరిమాణభేదము గలవి ప్రపంచముయొక్క నానాభాగములయందు నానావిధ మృగములు గలవు వానినన్నిటిని వివరించుట యనావశ్యకము ఇంతవఱకును వివరింపఁబడినవి గాక తక్కిన పిల్లిజాతి చిన్న జంతువులనన్నిటిని సాధారణముగా పిల్లులనియే పిలుతురు. వాని శరీరమునందుఁగల చారలు మచ్చలు మొదలయిన భేదములనుబట్టి కొన్నిటిని పులిపిల్లులనియు, కొన్నిటిని పొదలపిల్లులనియు, కొన్నిటిని నామాలపిల్లులనియు, కొన్నిటిని కాటిపిల్లులనియు, ఈ యడవిపిల్లుల నన్నిటిని నానావిధ నామభేదములతో వ్యవహరింతురు. ఈ ప్రక్కపటములోఁ జూపఁబడినది పులి పిల్లిజాతిలో నొకటి. ఇది యించుమించుగా కుక్కంతయుండును. ఇది చెవుల పిల్లులు మొదలయిన చిన్న చతుష్పాద జంతువులను పక్షులను చంపి భక్షించును. అప్పుడప్పుడు చిన్నజాతి కోఁతులను సహితము వేటాడును ఈజాతిలోఁ



చేరినదే రేచుకుక్కయని యొకటి గలదు ఇది చెట్లమీఁద వసించుచు పెద్దపులుల మీఁద నుఱికి చంపునని మనవారు చెప్పుదురుగాని యది నిజముకాదు. మఱియు మన వారు దీనిని రేచుకుక్కయని పిలుచుచున్నారు, నిజముగా నిది కుక్కజాతిలోనిదిగాక యొకజాతి యడవిపిల్లిగా నున్నది దీనిచెవులు పొడుగుగానుండి చివరలయందు కుచ్చుగా వెండ్రుకలుకలవిగా నుండును. ఇది మేకలుమొదలుకొని యెలుకలవఱకును గల యన్ని చిన్నజంతువులను పట్టుకొనును. దీనికిఁగల దృష్టిబలమును శ్రవణశక్తియు మిక్కిలి సూక్ష్మములైనవి. రేచులు తమ శక్తికిమించిన మహాజంతువులను పట్టి సంహరించునని చెప్పెడుకథలు విశ్వాసయోగ్యములు కావు కొందఱు సంస్థానాధిపతులు వేటనిమిత్తమో యలంకారార్థముగానో దీనిని పెంచుచున్నారు.

ఈజాతిలోఁ జేరినవానిలోనెల్లను చిన్నదయిన పిల్లి మనగృహములలో వాసము చేయుచున్నదిగదా! ఇదియు మొట్టమొదట వన్యజంతువేయనియు, చిరకాలము నుండి పెంచుచువచ్చుటచేత మచ్చికపడి గృహ్యజంతువుగా మాఱినదనియు, చెప్పుదురు. అరణ్యప్రాంతములయందున్న గ్రామములలోని పిల్లులుకొన్ని యప్పుడప్పుడు గ్రామములను విడిచి యడవిలోనికిఁబోయి వేటాడి జీవించుచు మరలఁ గొన్నితరములలో పూర్తిగా నడవిపిల్లులుగా మాఱినవియుఁ గలవని యొక జంతుశాస్త్రజ్ఞుఁడు వ్రాయుచున్నాఁడు. గృహ్యములయిన పిల్లులలో సహితము పెక్కుజాతులు గలవు.



ఈ ప్రక్క పటమునం దొకజాతి పిల్లి చూపఁబడి యున్నది. కొన్ని పిల్లులకు శరీరమునిండ బొచ్చుండును కొన్ని చిత్రవర్ణముగలిగి మిక్కిలి మనోహరము గానుండును. కుక్కలకుఁ గలిగినంత విశ్వాసము పిల్లులకు లేకపోయినను, అవి పెంచినవారియెడల ప్రేమ కలవయి యెలుకలను పట్టుకొనుటలో మిక్కిలి యుపయుక్తములుగా నుండును. పిల్లి చేష్టలను మనము నిపుణముగా కనిపెట్టుచు వచ్చినపక్షమున పులిచేష్టలను వేఱుగ చూడనక్కఱలేదు. ఎలుకను పట్టుకొన్నప్పుడొక్కసారిగా దానినిచంపక పిల్లి మధ్యమధ్య చెంగుచెంగున దాని మీఁదికి దుమికి గోళ్ళతో నొక్కొక్కదెబ్బ కొట్టుచు, మరల దూరముగాఁ బోయి కూరుచుండియది బాధపడుచుండఁగా వేడుకచూచుచు, తుదకు చంపులాగుననే పులియు తాను పట్టుకొన్న జంతువును క్రిందఁబడఁగొట్టి పోయి సమీపమునఁ గొంతదూరమునఁ గూరుచుండిచూచుచు, అది కదలినప్పుడెల్ల మరలమరల వచ్చి హస్తముతో చఱచుచు, కొంతసేపు వినోదముచూచి మఱి హింసించును. ఇవియన్నియు చూచియే మనవారు పిల్లి పులికి మేనమామయనియు, పిల్లి పులికి తనవిద్యలన్నియు నేర్పి చెట్లెక్కుట మాత్రము చెప్పకపోవుటచేత పెద్దపులి మేనమామను తఱిమివేయఁగా వచ్చి మన యిండ్లలో దూరెననియు, చెప్పుదురు.

పిల్లిజాతిలోఁ జేరిన జంతువులకెల్లను గోళ్ళు వలయునప్పుడు పయికిఁదీసికొనుటకును పనిలేనప్పుడు లోపలికి ముడుచుకొనుటకును దగినయొరలలో నుండును. కుక్కజాతికి గోళ్ళు లోపలికి ముడుచుకొనుట కవకాశములేక యెప్పుడును పైకే యుండును. ఈరెండుజాతులకును మధ్యస్థముగానుండు మఱియొకజాతి జంతువు గలదు. దానిని సివంగియని చెప్పుదురు. ఈసివంగికి మొనలెల్లప్పుడును పయికుండి గోళ్ళు పిల్లివలె పూర్ణముగా లోపలికి ముడుచుకొనుటకు వీలులేక కుక్కవలె బొత్తిగాపయికుండక సగమువఱకు ముడుచుకొనుట కవకాశముకలవిగా నున్నవి. ఈ భేదముచేతఁదక్క తక్కిన సమస్తవిషయములలోను సివంగి చిఱుతపులిని పోలియుండును. రూపపరిమాణములయందు సహితము మీరెండుజంతువులకును వ్యత్యాస మంతగా లేదు. సివంగికి మెడమీఁద చిన్నజూలుండును; కాళ్ళును చేతులును కొంచెము సన్నముగానుండి చెట్లెక్కుటకంటె పరుగెత్తుట కెక్కువ యనుకూలముగా నుండును, శరీరముమీఁదనున్న మచ్చలలో నడుమ తెల్లచెంద్రుకలుండవు. సివంగులను

పట్టుకొని పెంచి వేటాడుటకయి యుపయోగింతురు. చిన్నతనములో తల్లి శిక్షవలన వేట నేర్చుకొనని సివంగులు వేటకంతగా పనికిరావుగనుక, వీనిని కూనలుగా నున్నప్పుడు పట్టుకొనక కొంతవఱకెదిగి వేటాడనెరిఁగినతరువాతనే పట్టుకొని పెంచి లేళ్ళవేట కలవాటుచేయుదురు. ఇవి పట్టుపడినతరువాత నాలుగునెలలో మచ్చికపడి వేట కనుకూలములగును. మచ్చికపడినతరువాత నివి పరమసాధువులై కుక్కలవలె వెంటఁదిరుగును. ఈదేశమునందు సంస్థానాధిపతులయిన రాజులు మొదలైనవారు లేళ్ళవేటనిమిత్తము సివంగులను పెంచుదురు వేటకాండ్రు సివంగిని కన్నులకు గంతలు కట్టి గొలుసుతో పట్టుకొనిగాని, నడుమునకు గొలుసుకట్టి మంచమునకుఁగట్టి బండిలో నెక్కించుకొనిగాని, అడవిలోనికిఁ దీసికొనిపోయి లేళ్ళమందకు సమీపమున విడుతురు. అది లేళ్లమందను జూడఁగానే చప్పుడుకాకుండ పొదలచాటుననుండియు రాళ్ళమఱుఁగుననుండియు నక్కుచు మెల్లగాఁబోయి తగినంత చేరువకుఁ బోయిన తరువాతఁ బరుగెత్తి యేదో యొకలేడి వీపుమీఁద బాణమువలె పడి గొంతుక్రోవి కొఱికి వేడిరక్తము పీల్చి నిమిషములో దానిని నేలమీఁదఁ గూల్చును. ఇంతలో వేటకాండ్రు సమీపమునకుఁబోయి యదివఱకు వెంట తెచ్చిన నెత్తురును మూకుటిలో పోసి ముందుంచఁగానే సివంగి లేడినివిడిచి దానిని త్రాగుటకువచ్చును. అప్పుడు వేటకాండ్రు చచ్చినలేడిని దీసికొని సివంగికి మఱల గంతలుకట్టి దానిని బండిలో నెక్కించుకొని కొనిపోదురు. కొన్నిసమయములయందు సివంగి సాధారణముగా తినెడు కోడితలనో మఱియొకమాంసమునో దానిముందుంచి పట్టుకొన్న లేడిని వేటకాండ్రు విడిపించుకొందురు. ఈరీతిగా నొక్కసివంగి యొక్కపూటలో మూడు నాలుగు లేళ్ళను వేటాడును. ఈదేశములో లేళ్ళు మోటుబండ్లకలవాటుపడి బెదరిపాఱక నిలుచుటచేత, సివంగియున్న బండిసమీపమునకుఁ బోయినను లేళ్ళను మానపడవు. మగలేడి మందలో సాధారణముగా వెనుకపడునుగనుక సివంగి దానినే ముందుగాఁ బట్టుకొనును. రెండుమూడువందల గజముల దూరమువఱకును సివంగితో సమానవేగముతో పరుగెత్తఁగల జంతువు మఱియేదియు లేదు. కొంచెము దూరమయినపక్షమున లేళ్ళుగాని వేటకుక్కలుగాని పందెపుగుఱ్ఱములుగాని దానితో సమానముగా పరుగెత్తలేవు. అంతకంటె నధికదూరము పరుగెత్తవలసి వచ్చినప్పుడు పయిజంతువులన్నియు దానినిమించఁగలవు. అడవిస్థితిలో సివంగులు లేళ్ళు సాధారణముగా వసించెడు పల్లపుకొండప్రక్కలను వాసము చేయుచు, రెండుమూడు గాఁగూడి లేళ్ళు మొదలయిన జంతువులను వేటాడి జీవనముచేయును. ఇవి మనుష్యులజోలికిరావు. [...]

దా దా భా యి నౌ రో జీ ప ద్య మం జ రి.

———:o:———

సీ॥ నిండుచందురుమించు నెమ్మోము లావణ్యమునునుండి వాక్సుధపొంగిపార
చకచకలీను లోచనములవెల్వడి ప్రతిభాప్రవాహంబు బయలువడగ
స్వాత్మపద్మమందలి యుత్తమగుణవాసనలు నాసికానిలమ్ములనదోప
సారెసారెకు బాల్యపుమీర ముందుకుజాచు పాదంబారలమించు ఫక్కిఁ జె
చిన్నతనమునబడి బ్రశ్నతన్ననడుగ
తోడివారినివీడి ముందునకునడిచి
ధైర్యమున నుత్తరంబిచ్చి దాదభాయి
పాఠశాలను మెప్పులు వడయుచుండు॥౧॥

గీ॥ పువ్వు పుట్టినతోడనె భూమిమీఁద
వాసనలు గ్రమ్ము రీతిని వానిసుగుణ
సంతతులు చేరమంతట సంతతంబు
చెప్పుకొనసాగిరెల్లరు చొప్పుమీర॥౨॥

క॥ దినదినమును వర్ధిల్లుచు
మనముత్తమశిక్షచేత మాన్యతనందా
గనకము పుటములబెట్టఁగ
ఘనమై వెలపొచ్చురీతి గణ్యతవడసెన్॥౩॥

సీ॥ దివిషన్నదీధార స్రవియించు తావునబోలెను సూక్ష్మమై పొసగనెద్ది
యాజాహ్నవీప్రవాహంబె తార్కాణంబుగాఁగ విస్తీర్ణత గాంచెనెద్ది
ముల్లోకగామిని మున్నున్నబోలుచు నెల్లసీమలనుల్లసిల్లెనెద్ది
కడకు నా గంగసాగరపరిష్వంగమై సల్లాంగ్లజనసభ నందెనెద్ది
యట్టినారజ గుణతతియఖిలగతుల
బూర్వపశ్చిమఖండములొప్పెగనంగ
నెంమనెన్నడు మనవారలెరుగనట్టి
యశమునద్దిరచేసెను వశముగాఁగ॥౪॥

క॥ అసితాననుఁడనిశాల్స్బరి
కసిచే బల్కంగనింద ఘనమైనయశం
బసిధారఁజేసితోసెను
బసదనములు ఫిన్సుబరిని బహుసినకతనన్॥౫॥

శా॥ జంబూద్వీపనివాసులెల్లను మహాసంతోషముం జెందగా
నంభోరాశిని దాటి లోకతిలకంబై యొప్పు నింగ్లాండునన్
సంబంధంబులు గూర్చుకొంచు నచటన్ సత్కీర్తి సంపన్నిదా
నంబై సౌరజకన్న దేశమునకుం నాణెంబు తా దెచ్చెగా॥౬॥

గీ॥ ఎంతగౌరవ మింగ్లాండునందునున్న
నెంతగా నటనుంట పైస్వాంతమున్న
వంతునీదనియన్న నావంతయైన
జింతసేయక కాంగ్రెసు జేరనొప్పె॥ ౭॥

శా॥ ధీరస్వాంతుడు సత్యసంధుడు జనాధీశుండునై యుంట దన్
జేరి రేపింప సభాధిపత్యమునకుం జేరిమంబుతో నొప్పె, బల్
దూరంబంచు బ్రయాగపట్టణముకుం దోతెంచకుండంగ నె
వ్వారైనం బలుకం బ్రహాసములకుం బాలౌట యాశ్చర్యమే॥౮॥

గీ॥ మిమ్ము బ్రతినిధులుగను మీయన్నలెల్ల
నెన్నిరేని స్వకార్యము లెన్నికొనుచు
"చిన్నపనియున్నదీసారి యన్నలార
నన్ను మన్నింపుడ"నుకుడీ కన్నుబ్రామి॥ ౯॥


గీ॥ లోక మొకనాటకంబందులోన నీకు
దగినవేషము నిడిపంప దైవమిటకు
నీవు మానుకకూర్చున్న నీదుకథను
విన్కి సేయగజాలరు వేరునరులు॥ ౧౦॥

క॥ లెక్కకు మిక్కిలిగాగను
జెక్కనరు ల్భూమిమీద చిక్కటిలంగా
దక్కవయగు నాయిల కే
నొక్కడ నిద్రింపననుచు నూహింపకుమీ॥ ౧౧॥

గీ॥ కలిమి పేదరికంబులు కష్టసుఖము
లెప్పుడును మనయిచ్ఛపై నెసగియుండ
వట్లుగావున నెద్దాని ననుభవింప
వలసియున్నను విధులను వదలదగదు॥ ౧౨॥

సోమంచి-భీమశంకరము.

నీ తి క థ లు.



దుర్మార్గపు కప్ప.

ఒకనాఁ డొకయెలుక యొకయేటిని దాటుటకయి యాలోచించుచు గట్టుక కూరుచుండి యుండెను. అప్పుడొకకప్ప నీటిలోనుండి పయికివచ్చి, ఎలుకను వచ్చినకార్యమడిగి తెలిసికొని దానిని మోసము చేయవలెనని నిశ్చయించుకొని, "ఓ యెలుకబావా! నీవు కాలికొకదారము కట్టుకొని యాదారపుకొనను నాకాలుకు గట్టిగా కట్టివేసినయెడల, నీవీదవలసిన యాయాస మక్కఱలేకుండ నేనునిన్నావలి దరికి సులభముగాఁ జేర్చెదను" అని చెప్పెను. ఆమాటలకెలుక సంతోషించి యొప్పుకొని కప్ప చెప్పినట్లుచేసి నీటిలో ప్రవేశించెను. కప్ప దానిని కొంచెము దూరమీడ్చుకొనిపోయి లోతుచోట ప్రవేశించినతరువాత తానడుగునకు మునిఁగి దానిని ముంచ నారంభించెను. అదిచూచి యెలుక "ఓ కప్పబావా! నన్ను ముంచివేయుచున్నావేమి?" అనియడిగెను. "ఓ బుద్ధిహీనుఁడా! నాచేత పని చేయించుకో సాహసించినందునకు నిన్ను ముంచివేసి మీమూషకజాతికెల్లను బుద్ధివచ్చునట్లు చేసెదను. చేతనైనపక్షమున నీప్రాణములు కాపాడుకొమ్ము." అని మఱింతవడిగా నీటి యడుగునకు లాగ మొదలుపెట్టెను. అప్పు డాకాశమున నెగురుచున్న గ్రద్దయొకటి నీటిపయిని కొట్టుకొనుచున్న యాయెలుకనుజూచి దానినికాలితోఁ తన్నుకొనిపయి కెగిరెను. గృధ్రముయొక్క కాలివ్రేళ్ళసందున నిఱుకుకొన్న యెలుక కాలిదారముతోడఁగూడ కప్పయు వ్రేలాడుచు పయికి లేచివచ్చెను. అదిచూచి యద్భుతపడి గ్రద్ద కప్పనుజూచి "ఓ మండూకరాజా! మీరేల దయచేసినారు?" అని యడిగెను. 'నా విధి నన్నిక్కడకు తీసికొనివచ్చినది. నేనీయెలుకను నీటిలోముంచి చంపవలెనని యత్నించినాను; ఇప్పుడు నీటిపయికివచ్చి నేనే చచ్చుచున్నాను' అని కప్ప యుత్త

రము చెప్పెను. 'నీవుచేసిన మోసమునకయి నిన్నుమాత్రమే చంపి భక్షించెదను' అని చెప్పి యాగ్రద్దదానిని ముక్కుతోపొడిచి చంపుకొనితినెను.

గీ॥ అన్యులను మోసపుచ్చంగ నరయువారు
తామె మోసపోవుదురెందు ధరణిలోన,
పరులకును గీడుగోరెడు వారలకును
మేలు చేయునె దైవంబు మేరమీఱి?



ఒక మనుష్యుఁడును వానిబాతును.

ఒక మనుష్యునియొద్ద నొక బాతుండెను. అది ప్రతిదినమును ఒక బంగారు గుడ్డు పెట్టుచుండును. వాఁడు దానితో తృప్తిపొందక యత్యాశ గలవాఁడయి, ఒకనాఁడొంటిగా తనలో తానాలోచించి దానికడుపులోనున్న బంగారపు గుడ్లనన్నిటిని ఒక్కసారిగాఁ దీసికొని భాగ్యవతుఁడు కావలెనని నిశ్చయించి, కత్తి తీసికొనివచ్చి దాని కడుపు కోసెను కాని దానికడుపు పరీక్షించి చూడఁగా కడుపులో నొకగ్రుడ్డును లేకపోయెను అప్పుడు వాఁడు తనబాతును నిష్కారణముగా చంపుకొన్నందునకు మిక్కిలి ఖేదపడి, ముందు ప్రతిదినమును వచ్చుచుండెడు గుడ్లుకూడ పోయెనుగదాయని పరితాపపడ మొదలుపెట్టెను.

గీ॥ లోకమున దురాశఁగొని యనేకమనుజు
లరయ కవివేకకార్యంబు లాచరించి
మున్నుగలదానిఁగూడఁ గోల్పోయి యవలఁ
గ్రొత్తయాపదలను దెచ్చుకొందురకట!

CONGRATULATORY VERSES.

చ॥ సురుచిరనందనాబ్దమున సొంపుగఁ గార్తిక కృష్ణషష్ఠి సు
స్థిరబుధవాసరంబున విశేష కుతూహలమొప్ప స్త్రీపునః
పరిణయసన్మహోత్సవము భాసిలి కన్నుల విందుఁ జేసెనో
సరసరసజ్ఞులార! యిటఁ జక్కఁగఁ జెప్పెదఁ దద్విచిత్రముల్॥

సీ॥ కందుకూర్యన్వయ కలశాబ్ధిచంద్రుండు వీరేశలింగ కోవిదవరుండు
సదయాత్ముఁడై పెండ్లి సల్పెఁ గార్తికమాస బహుళపక్షతృతీయ భానువార
మునను సంరంభంబు దనర సీతాబాయి పురుషోత్తమాభిఖ్య నరవరులకు
తచ్చతుర్థదినంబు తద్దయు వేడ్కనూరేగింపు సల్పిరి వేగమునను
వాద్యనాదంబు మెండుగ హృద్యమగుచు దీపికాజాలము మిగులఁ దేజరిల్లఁ
గూడి జనులెందఱో దరికూడియుండ సల్పిరీయుత్సవం బెంతొ సంతసమున॥

ఉ॥ అందలమెక్కి వెంచిన జనాళి వినోదముఁ జూడ వేడ్కచే
నిందఱునందఱుం గరని సేవలు పూనుటు పట్టునైన నా
చందముఁ జెప్పఁగా నిసుకఁ జల్లిన రాలదు వారి సందునన్
విందుము గాదె క్రొత్తయొకవిం తయనంగ జగమ్ములోపలన్॥

ఉ॥ కొందఱు పండితుల్ మఱియుఁ గొందఱు శ్రౌతకళావిశారదుల్
కొందఱు సజ్జనుల్ మఱియుఁ గొందఱు బాలురు నాగరీకులున్
కొందఱు పౌరమానవులు కోవిదవర్యులు నార్యులున్ ముదం
బందుచు వేనవేలు జనులందుల కేగిరి చూడ వేడుకన్॥

సీ॥ కులమెల్లఁ జెరిచె నీకోమలియనువారు సెంతసాహసమంచు నెంచువారు
తలవదించుక కులధర్మంబులనువారు పొంచిచూచుచు సంతసించువారు
పసి వితంతుల పెండ్లి బాగు బాగనువారు మరల జరుగవటంచుఁ బలుకువారు
హిందూదురాచార మెటుపోవుననువారు నిటు సేయఁబోననుచు నెంచువారు
తాము దుర్నీతిపరులైరి ధర్మములను బోధ చేయుచునుండెడు ప్రియసఖులు
ఏడఁ జూచిన గుసగుసలాడుచుండి చెప్పుకోసాగిరీ ప్రతి గ్రామములను

ఉ॥ ఎంతటి పుణ్యవంతులొకొ యిర్వురు విద్యల నీడుజోడునన్
సుంత కొఱంత లేదనుచున్ బరమేశుఁడు వీరి నెప్పుడ
త్యంతము సౌఖ్యసంపదల హాయిగ నిచ్చియటంచు దీవెనల్
సంతసమంద సల్పిరటఁ జక్కఁగ వారల నందు సజ్జనుల్॥

చ॥ తొలుత వితంతు సంతతుల దుష్పథముల్ మరలింపఁబూని ని
శ్చలమతి ధైర్యమూని కడు సంతసమందుచుఁ బెండ్లి సల్పుచోఁ

దులుపలుకొండఱట్టి యెడ దుష్కృతముల్ వెసఁ జేసిరట్టివా ।
రలెతుడ కెగ్గులేక మదిరంజిల నేగిరి తద్విలోకనన్॥

మ॥ ధరణిన్ బాలవితంతు సంతతుల సంతాపాబ్ధి విస్తార ని ।
స్తరణోదార విధాన సాధనములన్ సద్బుద్ధి నూహించి సో ।
దరభావంబునఁ దెల్పె నెవ్వఁ డతఁ డేతన్మాత్రుఁ డే చంద్రికా ।
విరళశ్లోకుఁడు కందుకూర్కులజుఁ డీవీరేశలింగాఖ్యుఁడా॥

శా॥ బాలత్వంబున బొమ్మపెండ్లివలె నుద్వాహంబులిబ్బాలికా।
జాలంబుల్ చనుబాలు ద్రావునపుడే సల్పంగ లేఁ ద్రాయపుం ।
గాలంబందు వరుండు వోవ నువిదల్ కామించి పెండ్లాడుటల్ ।
మేలంచున్ భువిఁ జేయకుంట తగవే పెద్దల్విచారించినన్॥

చం॥ పటుతరచిత్తవృత్తిఁ బసిబాలిక కేశనికర్తనంబున ।
క్కటికము లేక సల్పినను గ్రక్కునఁ గన్నుల వెంటఁ గాల్వలై ।
పొటపొట బాష్పబిందువులు పొర్లను పార్వణవార్ధి తీరునన్ ।
గటకట యామెయౌవనము కన్నులఁ గాంచిన నెట్టివారికిన్॥

కం॥ మగవారికొక్క న్యాయము । మగువలకింకొక్కటియును మహిలోఁ గలదే।
భగవంతుండిరువురకును। దగఁ దా సమముగ నొనర్చు ధర్మపథంబుల్॥

పంచ॥ పరాకుమాలి తల్లిదండ్రి బంధుమిత్రులే సదా ।
ధరన్ వితంతుబాలికా వితాన సద్వివాహముల్ ।
నిరంతరంబొనర్చువారి నిర్మలాత్మవృత్తినా ।
దరింత్రుగాక! వారికెప్డు దైవమిచ్చు సంపదల్॥

మత్త॥ దేశరంజనఁ జేయఁగన్ బరదేశనాగరికంబుల ।
త్యాశమీఱ ననేకముల్ మనయాంధ్రదేశమునందున ।
భ్యాసమొందఁగఁ జేసె నెవ్వఁడు వాని దేవుఁడు గాచు వీ ।
రేశలింగకవీంద్రు నెప్డు శరీరసౌఖ్యమొసంగుచున్॥

పంచ॥ పరాత్పరుండ నారతంబపారసౌఖ్యసంపదల్ ।
చిరాయువున్నిరామయంబుఁ జెందఁ జేసి మెండుగా।
వరాలొసంగి ప్రోచుఁగాత వారినిద్ధఱన్ సదా।
థిరంబుగాఁ జెలంగుఁ గాక స్త్రీపునర్వివాహముల్॥

గీ॥ ఎన్న డీహిందుదేశంబు తిన్నఁబడునొ ।
యీ దురాచారమెన్నడు హతవు చెడునొ ।
గానిమానవులెంతయుఁ గష్టములను ।
వేగుచున్నార సౌఖ్యమున్ విపినమునను॥—ఆంధ్రప్రకాశిక (3-12-92)

దా దా భా యి నౌ రో జీ ప ద్య మం జ రి.

—'o:—

సీ॥ నిండుచందురుమించు నెమ్మోము లావణ్యమునను౦డి వాక్సుధపొంగిపార
చకచకలీను లోచనముల వెల్వడి ప్రతిభాప్రవాహంబు బయలువడగ
హృత్పద్మమందలి యుత్తమగుణవాసనలు నాసికానిలమ్ములను దోప
సారెసారెకు బాల్పుమీర ముందుకుజాచు పాదంబారలమించు ఫక్కి దెల్ప
చిన్నతనమునబడి బ్రశ్నతన్ననడుగ
తోడివారినివీడి ముందునకునడిచి
ధైర్యమున నుత్తరంబిచ్చి దాదభాయి
పాఠశాలను మెప్పులు వడయుచుండు॥౧॥

గీ॥ పువ్వు పుట్టినతోడనె భూమిమీద
వాసనలు గ్రమ్మురీతిని వానిసుగుణ
సంతతులు చేరమంతట సంతతంబు
చెప్పుకొనసాగిరెల్లరు నొప్పుమీర॥౨॥

క॥ దినదినమును వర్ధిల్లుచు
మనముత్తమశిక్షచేత మాన్యతనందం
గనకము పుటముల బెట్టగ
ఘనమై వెలహెచ్చురీతి గణ్యతవడసెన్॥౩॥

సీ॥ దివిషన్నదీధార స్రవియించుతావునబోలెను సూక్ష్మమై పొసగెనెద్ది
యాజాహ్నవీప్రవాహంబె తారార్ణవంబుగాగ విస్తీర్ణత గాంచెనెద్ది
ముల్లోకగామిని మున్నున్నబోలుచు నెల్లసీమలనల్లసిల్లెనెద్ది
కడకు నాగంగసాగరపరిష్వంగమై సర్వాంగ్లజనసభానందెనెద్ది
యట్టినౌరజ గుణతతియఖిలగతుల
బూర్వపశ్చిమఖండములలొప్పారనంగ
నెంచనెన్నడు మనవారలెరుగనట్టి
యశమునద్దిరచేసెను వశముగాగ॥౪॥

క॥ అసితాననుడని శాల్స్బరి
కసిచే బల్కంగనింద ఘనమైనయశం
బసిధారజేసికొనెను
బసదనములు ఫిరస్సబెరిని బడసినకతనన్॥౫॥

శా॥ జంబూద్వీపనివాసులెల్లను మహాసంతోషముం జెందగా
నంభోరాశిని దాటి లోకతిలకంబై యొప్పు నింగ్లాండునన్
సంబంధంబులు గూర్చుకొంచు నచటన్సత్కీర్తి సంపన్నుఁడా
నంబై నాగజకన్న దేశమునకుం నాణెంబు తాఁ దెచ్చెఁగా॥౬॥

గీ॥ ఎంతగౌరవ మింగ్లాండునందునున్న
నెంతగా నటనుంట పైస్వాంతమున్న
వంతుసీదనియన్న నావంతయైన
జింతసేయక కాంగ్రెసు జేరనొప్పె॥ ౭॥

శా॥ ధీరస్వాంతుడు సత్యసంధుడు జనాధీనుండునైయుంట దన్
జేరి కేపింప సభాధిపత్యమునకుం జేరి మంబుతో నొప్పె, బల్
దూరంబంచు బ్రయాగపట్టణముకుం దోతెంచకుండంగ నె
వ్వారైనం బలుకం బ్రహాసములకుం బాలౌట యాశ్చర్యమే॥౮॥

గీ॥ మిమ్ము బ్రతినిధులుగను మీయన్నలెల్ల
నెన్నికేని స్వకార్యము లెన్నికొనుచు
"చిన్నపనియున్న దీసారి యన్నలార
నన్ను మన్నింపుడ"నుకుడీ కన్నువారి॥ ౯॥

గీ॥ లోక మొక నాటకం బందులోన నీకు
దగిన వేషము నిడి పంప దైవమిటకు
నీవు మానుక కూర్చున్న నీమకథను
విన్కి సేయగజాలరు పేరునరులు॥ ౧౦॥

క॥ లెక్కకు మిక్కిలిగాగను
జెక్కునరు ల్భూమిమీద చిక్కటిలంగా
దక్కువయగు నాయిల కే
నాక్కడ నిద్రింపననుచు నూహింపకుమీ॥ ౧౧॥

గీ॥ కలిమి పేదరికంబులు కష్టసుఖము
లెప్పుడును మనయిచ్ఛపై నెసగియుండ
వట్లుగావున నెద్దాని ననుభవింప
వలసియున్నను విధులను వదలదగదు॥ ౧౨॥

సోమంచి-భీమశంకరము.

మృచ్ఛకటికము. (౧౮౪-పుట శేషము.)

విదూ—అరే! ఎవఁడురా యిది చుట్టుకోట కట్టుకొన్న వెలగపండువలెఁగూర్చున్న నన్ను మంటియుండలతోఁ జావరువ్వుచున్నాఁడు!

చారు—తోఁటలోని మేడమీఁది యరుగుపైఁ గ్రీడించెడు పావురములు పడవైచిన వేమో లే!

విదూ—ఓరీ! పావురపుముండకొడుకా! నిలు! నిలు! ఈదుడ్డుకఱ్ఱతోఁ బాగుగఁ బండిన మామిడిపండునువలెఁ జితకఁబొడిచి యీమిద్దెమీఁదినుండి నేలఁగూల్చెదం జూడుము రా! (అని దుడ్డుకఱ్ఱగొని పరుగెత్తుచున్నాఁడు)

చారు—(జందెము పట్టిలాగి) మిత్రమా! కూర్చుండుము! దానితో నేమి? ఆపావురమును గూరిమి పెంటితోఁ దనియఁగూడి యాడుకొనీవోయి!

చేటు—ఏమియిది పావురముకై చూచుచున్నాఁడు! నావంకఁ జూడఁడు! కానీ! ఇంకొక గుండ్రాయితోఁ దిరిగి చఱచి చూచెదను! (అట్లు చేయుచున్నాఁడు.)

విదూ—(దిక్కులుచూచి) ఏమిటీ! కుంభీలకుఁడా, అల్లంత జేరఁబోయెదను!

ఓరీ కుంభీలకా! లోనఁ జొరుము! నీకు స్వాగతముగదా!

చేటు—(ప్రవేశించి) అయ్యా! వందనము చేసెదనిదె!

విదూ—ఓరీ? కన్నులకుఁ గటికిచీకట్లు గ్రమ్మిన యీదుర్దినపువేళవచ్చితి వెక్కడినుండిరా?

చేటు—ఓయీ! ఇదె యామె!

విదూ—ఎవరు? ఈమె అనఁగా ఎవ్వత?

చేటు—ఇదిగో ఆమె!

విదూ—ఏమిరా యిప్పుడు దాసీపుత్రా! దుర్భిక్షకాలమందు బడుగుతొడుసువిధాన మిన్నుచూచి "ఈమె—ఆమె" అనుచు నెగయూర్చెదేలరా!

చేటు—ఓరీ! నీవో! ఇంద్రముఖకాముకునిలాగున "ఎవ్వరు—ఎవ్వత" అని గుప్పవశెఁ గూసెదేలరా?

విదూ—అదేమో చెప్పు!

చేటు—(తనలో) కాని! ఇట్లుచెప్పెదను! (పైకి) నిన్నొకప్రశ్న యడుగనెంచెదను!

విదూ—నేను నీనెత్తి నడుగునుంచెదను!

చేటు—ఓరీ! దానివలనఁ దెలిసికొందువుగాని! ఏ ఋతువునందుఁ జూతములు ముకుళితములగును?

విదూ—ఓరీ దాసినాడుకా! గ్రీష్మమందు!

చేటు—(సహాసముగా) కాదు! కాదు!

విదూ—(తనలో) ఇపుడేమిచెప్పెదను? (ఆలోచించి) కానీ! చారుదత్తునిం గా, యడిగిచూచెదను (పైకి) ఓరీ! మహాభాగ్యపుసేపు నిలురా (చారుదత్తునిఁ గం

జని) ఓయీ! మిత్రుఁడా! ఒక్కటి అడుగవచ్చితిని! ఏ ఋతువునందుఁ జాతములు ముకుళితములగును?

చారు—ఓయీ మూర్ఖ! వసంతమందు!

విదూ—(చేటుం జేరి) ఓరీ మూర్ఖా! వసంతమందు!

చేటు—నిన్ను రెండవప్రశ్నమడిగెదను సుసమృద్ధములగు గ్రామములకు ఏది రక్ష?

విదూ—ఓరీ! అచ్చు!

చేటు—అరే! కాదు! కాదు!

విదూ—అయ్యో! సంశయములోఁ బడ్డానే! (ఆలోచించి) కానీ! చారుదత్తునే తిరిగి యడిగివచ్చెదను! (తిరిగి చారుదత్తునిఁ జేరి యట్లాయడిగెను)

చారు—ఓయీ! వయస్య!—సేన!

విదూ—(చేటుం జేరి)—ఓరీ ముండకొడుకా!—సేన!

చేటు—ఓరీ! రెంటిని గలియఁబలికి వడిగాఁ జెప్పు!

విదూ—సేనవసంత (మందు)!

చేటు—అటుగాదు! త్రిప్పి చెప్పు!

విదూ—(శరీరము వెనుకకుఁ ద్రిప్పి) సేనవసంత (మందు)!

చేటు—ఓరీ! మూర్ఖబ్రహ్మచారీ! పదములు త్రిప్పిచెప్పు!

విదూ—(తనపాదములు ద్రిప్పి) సేనవసంత (మందు)!

చేటు—(ఓరీమూర్ఖా! అక్షరపదములు ద్రిప్పిచెప్పుకో!

విదూ—(ఆలోచించి) వసంతసేన!

చేటు—ఇదిగో ఆమెవచ్చినది!

విదూ—అయినచో వెంటనే చారుదత్తునికి నివేదించెదను. (చేరఁబోయి) ఓయీ చారుదత్తా! మీధనికుఁడు వచ్చినాఁడు!

చారు—మాకులమందు ధనికుఁడెక్కడ?

విదూ—కులమందులేకున్న ద్వారమందున్నాఁడు! ఇదిగో వసంతసేనవచ్చినది!

చారు—వయస్యా! ఏమి నాతో బొంకులాడుచున్నావా?

విదూ—నాపలుకు నమ్మవేని యిఁడుగో కుంభీలకు నడుగుము!—ఓరీ ముండకొడుకా! కుంభీలక! ఇటురా!

చేటు—(చేరఁజని) అయ్యా! వందనములు!

చారు—భద్రా! స్వాగతముగదా నీకు? వసంతసేన సత్యముగావచ్చినదా చెప్పుము!

చేటు—ఇదిగోవచ్చినదె వసంతసేన!

చారు—(హర్షముతో) మంచివాఁడవు! ప్రియవచనము నెప్పుడును నిష్ఫలము చేసి యెఱుంగను! కనుకనిదె పారితోషికము గైకొనుము (అని యుత్తరీయమిచ్చెను)

చేటు—(కైకొని సంతోషముతో మ్రొక్కి) మా అమ్మగారితోఁ జెప్పెదను.

(అని నిష్క్రమించెను.)

విదూ—ఓయీ! ఇట్టి దుర్దినమున రానిమిత్తమేదో తెలిసికొంటే?

చారు—చెలీ! బాగుగాఁ దెలియదయ్యెఁగదా!

విదూ— నాకుఁ దెలిసినది! అల్పమూల్యము రత్నావళి, బహుమూల్యము సువర్ణ భాండమని గునియుచు మరేదో యాచింపఁగా వచ్చినదయ్యా!

చారు—(స్వగతముగా) పోనీ! పరితుష్టయయి యేగును లే!

[ఇంతట ఉజ్జ్వలాభిసారికావేషముతో వసంతసేనయు, సోత్కంఠయై ఛత్రధారిణియు, విటుఁడును బ్రవేశించిరి.]

విట—(వసంతసేన నుద్దేశించి)

చ॥ ఆకమలస్థయైన శ్రీ యిదె యనంగుని మేలిమితూఁపు సాధురాం।
ద్రకేపుడు శోకకారణము దర్పకవృక్ష సుమమ్ము క్రీడవే।
శకుఁ బ్రణయించు నాన రతిలంపట రంగమునం బ్రియాళిఁ దో।
డ కొనుచుఁ బోవుచున్నది కదుంగడు నిర్భరవృత్తి నద్దిరా!

ఓవసంతసేనా! చూడు! చూడు!

గీ॥ అచల శిఖర విలంబి బింబాధ్యమేఘ।
ము లోనరించెడు గర్జలు బొబ్బపెట్టి।
యచె వియుక్తా బలా హృదయానుకృతిని!।
నెమ్మలది వించునే పైకినెగసి మిన్ను।
మణిమయపు వీవనలవీచు మాడ్కి వ్రాలె॥

మఱియును,

ఉ॥ వాచినయట్లు రొంపిగల వాతులకప్పలు గ్రోలువాననీ।
రేచెను నెమ్మిగొంతువలపెక్కి ప్రదీపములయ్యె నీపముల్।
శౌచము డిందు యోగిగతిఁ జంద్రుఁడుదూఱెను మబ్బుచాటునన్।
నీచకులాంగనల్ వలెనె నిక్కెడు మెర్పులు పెక్కుచెంకులన్॥

వసం—బావా! బాగుగావర్ణించితివి! ఇదిచూచితే?

తే॥గీ॥ ''ఓసి! నావలె నిబిడపయోధరవయి।
''క్రాలుదువుగదే కాంతాభిరామ''యనుచు।
ననుఁదోలంచుచు సారె గర్జనలఁ ద్రోవఁ।
బ్రకుపితయగుచు నరికట్టె రాత్రిసవతి!॥

విట—సరే బాగుగానున్నది! ఈమె నుపాలంభింపవలసినదే!

వసం—బావా! దుర్విదగ్ధ స్త్రీస్వభావనగు నా యుపాలంభనమెందులకు? చూడు! బావా!

క॥ పొరిఁబొరి మేఘుఁ డుఱుముసీ।
బిరబిరఁ జెనువానగురిసి పిడుగులుపడనీ।
స్వరమణుల గుఱిచి పఱచెదు।
తరుణులు శీతోష్ణములకుఁ దలఁకి గణింత్రే?॥

విట—వసంతసేనా! చూడు! చూడు! ఇదె యింకొకఁడు!

తే॥ గీ॥ గాలియురువడి, ధారలకలిమియు, శర।
సంచయమును, బటహగర్జ, మించుడాలుఁ,।
బరఁగ మింటమేఘుఁడు శశికరములలమె।
రిక్తబల శత్రుపురమధ్య నృపుఁడువలెను॥

ఓయీ! ఇది మరియొండెట్లు? ఎట్లున్నదో చూడు!

శా॥ లావాసేనుఁగులాగున న్మలినమై లంబోదరంబుబ్బ శ।
ల్యావిద్ధం బొనరింప మేఘుఁడు తటిద్ధ్వజప్లుతిస్నామతిన్।
జావం బ్రోషితభర్తృకల్ వలపునం జాటించుభేరీగతిం।
బ్రావృట్టుం జెఁగరాయు పాడుబకముల్ రాచుక్కజున్వింబుంటిలో॥

విట—వసంతసేనా! ఇది యిట్లున్నదిగదా! ఇదో వేఱొకఁడు! చూడు!

క॥ అంచలబారను తెల్లని।
మించుల పాగానుజుట్టి మిన్నందంబై।
మించులు వింజామరలిడఁ।
గొంచక మదకారణాఖ్యుఁ గులికెడును, బళే!॥

వసం—బావా! చూడు! చూడు!

మ॥ అవిగో! ఆర్ద్ర తమాలపత్రమలినంబై మిన్ను లెంతం దిశల్।
సవురుం బుట్టలువానె నాఁటిశరముల్ స్తంభేరమప్రక్రియం।
దివిరెన్మేడలపైఁ గడానిమెఱుఁగుం దివ్వెల్వెలిఁగించుచుఁ।
దవిలెన్మేఘులబారి వెన్నెలనిజేడ్దౌర్బల్యయై పోఁటినన్॥

విట—వసంతసేనా! చూడు! చూడు!

ఆ॥ వె॥ మెఱుపు సదుముకట్లు మెఱయ నొండొండుగం।
జెనఁగఁ బఱచు హంసమెకములట్లు।
వాసవాజ్ఞ వాసివాహులు ఉనుకులన్।
వెండిత్రాళ్ళనువలె పృథివిరొత్తె॥

ఇంకను జూడు!

[సశేషము]

వా. వాసుదేవశాస్త్రి.